

సూర్య

నేటి దినపత్రిక



www.suryaa.com | సంపుటి 1 | సంచిక 142

మంగళవారం | 20 మార్చి 2018 | విజయవాడ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత రుతువు, చైత్ర మాసం, శుక్ల పక్ష తిథి : విదియ సా.6.02, రేవతి రా.8.23, వర్జ్యం ఉ.8.19 నుంచి 9.55 వరకు
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.24 గం; సూర్యాస్తమయం: సా. 6.23 గం.

ప్రజా ఎజెండా

తృతీయ కూటమికి శుభముహూర్తం కుదిరిందన్న కేసిఆర్, మమత



- దేశాభివృద్ధి కోసమే థర్డ్‌ఫ్రంట్
- మూడో కూటమిపై కేసీఆర్, మమతా బెనర్జీ మధ్య రెండు గంటలకు పైగా చర్చలు
- ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి కోల్‌కతా వెళ్లిన కేసీఆర్
- సెక్రటేరియేట్‌లో కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన మమత
- భేటీ అనంతరం సంయుక్త మీడియా సమావేశం
- రాజకీయాలు నిరంతర ప్రక్రియన్న మమతా బెనర్జీ
- కలసివచ్చే పార్టీలతో చర్చిస్తామన్న కేసీఆర్
- ఆపై కలకత్తా కాళికను దర్శించుకున్న కేసీఆర్
- తిరిగి హైదరాబాద్‌కు చేరిక

జాతీయస్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుదిశగా ముందడుగు పడింది. జాతీయస్థాయిలో థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుచేస్తానని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ దిశగా కసరత్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సోమవారం కోల్‌కతా వెళ్లి.. పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీతో భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు.

కోల్‌కతా నుంచి సూర్యప్రధానప్రతినిధిః జాతీయస్థాయిలో మూడో ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటు సాధ్యాసాధ్యాలు, జాతీయ రాజకీయాలపై దాదాపు రెండు గంటలపాటు చర్చించారు. సీఎం కేసీఆర్ వెంట టీఆర్ఎస్ ఎంపీలు కేకే, కవితతో పాటు ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎంఓ ఉన్నతాధికారులు స్మితాసబర్వాల్ తదితరులున్నారు. ఈ భేటీ అనంతరం మమత, కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ సానుకూల ప్రకటనలు చేశారు. థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటు దిశగా శుభారంభం మొదలైందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి నాయకత్వంలో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు కానుందని సీఎం కేసీఆర్ అన్నారు. ఇది శుభారంభం. రాజకీయాలు ఒక నిరంతర ప్రక్రియ. దేశాభివృద్ధి లక్ష్యంగా మేం చర్చలు జరిపాం అని మమత తెలిపారు. రాజకీయాలు భిన్నమైన వ్యక్తులతో కలిసి పనిచేసే పరిస్థితులు కల్పిస్తాయని, రాజకీయాలను

మిగతా 6లో



రష్యా అధ్యక్షుడిగా
పుతిన్ విజయం



- గడచిన 20 ఏళ్లుగా అధ్యక్ష పీఠంపైనే వ్లాదిమిర్ పుతిన్
- ఆదివారం నాటి ఎన్నికల్లోనూ ఘనవిజయం పుతిన్‌కు 73 శాతం ఓట్లు వచ్చాయి
- అంచనా వేసిన ఎగ్జిట్ పోల్స్
- యువతంతా ఆయన వెనుకే

వివరాలు 11లో

నాలుగో కేసులోనూ
లాలూ దోషే



- 1995 నుంచి 1996 మధ్య రూ. 3.13 కోట్ల విడుదల
- ట్రెజరీ నుంచి అక్రమంగా విత్‌డ్రా చేశారు
- లాలూతో పాటు మరో 30 మంది కూడా దోషులే
- మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రాకు మాత్రం ఊరట
- తీర్పు వాయిదా

వివరాలు 11లో

దోస్తీ బట్టబయలు

- అన్యాయం చేసిన ద్రోహులకు ఎన్నికల్లో డిపాజిట్లు రావు
- కుట్ర రాజకీయాలను ఎంపీలు ఎండగట్టాలి
- బీజేపీ, వైసీపీ మధ్య స్నేహం కొనసాగుతోంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతీయ జనతాపార్టీతో వైసీపీ కుమ్మక్కైందని ప్రజలకు స్పష్టంగా తెలిసిపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. వైపీసీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వంగివంగి నమస్కారాలు చేసినప్పుడే వారి లాలూచీ అర్థమైందన్నారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో చంద్రబాబు సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీకి జరిగిన అన్యాయంపై, టీడీపీ అవిశ్వాస తీర్మానంపై జాతీయ స్థాయిలో విపరీతంగా చర్చ జరుగుతోంది. వివిధ పార్టీలు మనకు మద్దతు ప్రకటించాయి. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టకుండా సభ వాయిదా వేస్తే ఎంపీలు యథావిధిగా ఆందోళన కొనసాగించాలి. రాష్ట్రానికి న్యాయం చేయాలని మాత్రమే మనం అడుగుతున్నాం. న్యాయం కోరిన వారిపై బీజేపీ యుద్ధం చేయాలని చూస్తోంది. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో చెప్పింది. అలాంటప్పుడు కేంద్రానికి ఉన్న అభ్యంతరం ఏమిటి? కేసుల మాఫీ కోసమే వైసీపీ అధినేత జగన్ అప్పుడు కాంగ్రెస్‌తో, ఇప్పుడు బీజేపీతో లాలూచీ పడ్డాడు. వీళ్ల కేసుల కోసం రాష్ట్ర భవిష్యత్‌ను తాకట్టు పెట్టడం ఎంతవరకు సమంజసం? బీజేపీ ఒక పార్టీతో అవిశ్వాస తీర్మానం పెట్టించి మరోపార్టీతో ఆందోళన చేయించాలని చూస్తోంది. సభ వాయిదా వేసుకుపోవాలని చూడటం లాలూచీ రాజకీయాలకు పరాకాష్ఠ కాదా? జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడే ఎందుకు యూ టర్న్ తీసుకున్నారో అందరికీ తెలుసు. నాలుగేళ్లుగా విమర్శించని వ్యక్తి ఇప్పుడే ఎందుకు విమర్శలు చేస్తున్నారు. తప్పుడు పనులు చేసేవారు దొంగాట ఆడుతున్నారు. లాలూచీ రాజకీయాలను బయటపెట్టాలి. కుట్ర రాజకీయాలను ఎండగట్టాలి. ఏపీ ప్రజల హక్కులపై రాజీపడే ప్రస్తకే లేదు. విభజన చట్టంలోని 19 అంశాలు, పార్లమెంటు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. ఆంధ్రప్రదేశ్ పొరుగు రాష్ట్రాలతో సమాన స్థాయికి వచ్చేదాకా కేంద్రం చేయూతనివ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

యూ టర్న్ తీసుకున్నాడో అందరికీ తెలుసు...

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఎందుకు యూ టర్న్ తీసుకున్నాడో అందరికీ తెలుసని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నాలుగేళ్లుగా విమర్శలు చేయని పవన్ ఇప్పుడెందుకు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని చంద్రబాబు ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యాయం చేసే ద్రోహులెవరికీ ఈసారి ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావన్నారు. తప్పుడు పనులు చేసే

మిగతా 6లో

చంద్రబాబు అవినీతిపై
విచారించాలి

- అవినీతిపై కేంద్రం విచారణ జరపాలి
- 40 మంది ఎమ్మెల్యేలు అవినీతి జరుగుతోందన్నారు
- పోలవరం ప్రాజెక్టు వెనుక మతలబేంటి
- మళ్లీ విరుచుకుపడ్డ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్
- డిమాండ్లు నెరవేరే వరకు బీజేపీతో కలిసేదే లేదు
- చంద్రబాబుకు 2.5 మార్కులు, కేసీఆర్‌కు 6 మార్కులు



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : తెలుగుదేశం ప్రభుత్వంపై తాను చేసిన అవినీతి ఆరోపణలపై పవన్‌కళ్యాణ్ మళ్లీ స్పందించారు. తాను అకస్మాత్తుగా ఇప్పుడు ఆరోపణలు చేయడం లేదని, గత నాలుగేళ్లుగా తాను ఈ అంశాన్ని లేవనెత్తుతున్నానని చెప్పారు. కానీ సీఎం చంద్రబాబు ఈ సమస్యను ఏనాడూ తీవ్రంగా తీసుకోలేదని ప్రభుత్వంలో జరుగుతోన్న అవినీతి ఆయనకు తెలుసునని చెప్పారు. దాదాపు 40 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వంలో అవినీతి జరుగుతున్నట్లు తనకు చెప్పారని స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రికి సమస్యను వివరించాలని వారు భావించారని.. తాను అదే చేశానన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలంటూ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టును ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించడం వెనక కూడా ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలనలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, కేసీఆర్‌కు 10కి

మిగతా 6లో

ప్రతి పేదకు సొంతిల్లు

- మన సొమ్ముతోనే బాబు ఓట్లుకొనే ప్రయత్నం చేస్తున్నాడు
- ప్రజా సంకల్ప యాత్ర బహిరంగ సభలో వై.ఎస్.జగన్ ధ్వజం
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపు
- 48 లక్షల ఇళ్లు కట్టించిన ఘనత వైఎస్ఆర్ సొంతం
- ఆయన తనయుడిగా పేదలకు అంతకంటే ఎక్కువ ఇళ్లు కట్టిస్తా
- ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి, మహిళల పేరిట రిజిస్ట్రేషన్లు



(ప్రతిపాడు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : మన జేబుల్లోంచి పోగేసిన సొమ్మును ఓట్ల రూపంలో కొనేందుకు చంద్రబాబు యత్నిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. ప్రతి ఇంటికి కేజీ బంగారంతో పాటు బెంజ్ కారు ఇస్తానని వచ్చే ఎన్నికల్లో సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన ఆశ్చర్య పోనక్కర్లేదంటూ ఆయన పేర్కొన్నారు. అబద్ధాలు చెప్పే వాళ్లను, మోసాలు చేసే వాళ్లను ఎన్నికల్లో ఓడిస్తే రాజకీయాల్లో మార్పు వస్తుందని నాలుగేళ్ల అధికా రంలో ఉన్న చంద్రబాబు ఏ ఒక్క హామీనైనా నెరవే ర్చారా అని ప్రశ్నించారు. ప్రజాసంకల్పయాత్ర 115వ రోజులో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనం దిపాడులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో వైఎస్ జగన్ మాట్లాడుతూ చంద్రబాబు నాలుగేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు.

అప్పుడు సన్మానాలు ఇప్పుడు రాజీనామాలా బాబు

"ఏపీకి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చే కీలకమైన ప్రత్యేక హోదా ఇవ్వలేమని కేవలం ప్యాకేజీ ఇస్తామంటూ 2016 సెప్టెంబర్ 8న కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటన చేయగానే సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతించారు. పొగుడుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. ఆపై ఢిల్లీకి వెళ్లి జైట్లీకి సన్మానం చేశారు. జైట్లీ ఇటీవల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటన మరోసారి చేయగా తన మంత్రులతో చంద్రబాబు రాజీనామా చేయిం చారు. అప్పుడే ఎందుకు చంద్రబాబు రాజీనామాలు చేయించలేదంటూ" వైఎస్ జగన్ ప్రశ్నించారు. ప్రత్యేక హోదాను కేంద్రం వద్ద చంద్రబాబు

మిగతా 6లో

కోమటిరెడ్డి, సంపత్‌లకు
హైకోర్టులో ఊరట

- ఆరు వారాలపాటు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వొద్దు
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశం
- సంఘటన దృశ్యాల సీడీని సీల్డ్ కవర్‌లో అందజేయండి
- అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశం
- తదుపరి విచారణకు ఈ నెల 26 కు వాయిదా

వివరాలు 6లో

అవిశ్వాసంపై లోక్‌సభలో
చర్చ హుళక్కే

- వెల్‌లో టీఆర్ఎస్, అన్నాడీఎంకే సభ్యుల నినాదాలు
- రిజర్వేషన్లపై టీఆర్ఎస్ ఎంపీల నిరసన
- కావేరీ నదీ జలాల బోర్డు ఏర్పాటుకు అన్నాడీఎంకే డిమాండ్
- సభ జరిగే పరిస్థితి లేదంటూ లోక్‌సభను వాయిదా వేసిన సుమిత్రా మహాజన్

వివరాలు లోపలి పేజీల్లో

అంతా ఇంతే!



మోడీ ప్రజలా, ఆయన ఫ్యాన్సా అర్థం కావేట్లేదు

త్వరలోనే డీఎస్సీ ప్రకటన

- టెట్ ఫలితాలు విడుదల చేసిన మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు
- గతంతో పోలిస్తే ఎనిమిది శాతం పెరిగిన ఉత్తీర్ణత
- అభ్యంతరాలన్నీ పరిశీలించాం
- త్వరలోనే టీచర్ పోస్టుల భర్తీ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష డీఎస్సీ నిర్వహణకు త్వరలోనే ప్రకటన జారీ చేస్తామని ఏపీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. సుమారు పది వేలకుపైగా ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి ఆర్థికశాఖకు నివేదిక పంపించామని, అనుమతి రాగానే నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ వారంలోనే ప్రకటన వచ్చే వీలుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్-2017) ఫలితాలను ఆయన విజయవాడలోని గేట్‌వే హోటల్‌లో పాఠశాల విద్యా కమిషనర్ సంధ్యారాణి, కన్వీనరు సుబ్బారెడ్డితో కలిసి విడుదల చేశారు. 2013లో నిర్వహించిన టెట్‌తో పోలిస్తే ఈ సారి ఆన్‌లైన్‌లో మెట్టమొదట పరీక్ష నిర్వహించినా అర్హత సాధించిన అభ్యర్థుల సంఖ్య ఎనిమిది శాతం పెరిగిందని మంత్రి గంటా చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుంచి ఈ నెల రెండో తేదీ వరకు పది రోజులపాటు ఆన్‌లైన్‌లో 190 కేంద్రాల్లో టెట్ పరీక్ష నిర్వహించామన్నారు. నాలుగో తేదీన మొదట కీ ప్రకటించి అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తే

మిగతా 6లో

అవిశ్వాస తీర్మానం రాకుండా బీజేపీ కుట్ర

ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రత్యేక హోదా గురించి సీఎం చంద్రబాబు కేంద్రాన్ని అడిగితే ప్రత్యేక హోదా ఏ రాష్ట్రాలకు ఇవ్వడం లేదని, ఇచ్చిన రాష్ట్రాలకు కాలపరిమతి అయిపోతే ఇంకా పొడిగించేది లేదని కేంద్రం స్పష్టం చేసిందని మంత్రి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీకి హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని అనాడు కేంద్రం స్పష్టం చేసిందని, అందుకు చంద్రబాబు కూడా అంగీకరించారని అన్నారు. అయితే హోదా ఉన్నరాష్ట్రాల కాలపరిమితి అయిపోయినా పొడిగించడంతో ఏపీకి కూడా హోదా ఇవ్వాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఇదే విషయమై జనసేన అధినేత పవన్ చాలా సార్లు మాట్లాడారని, ప్రత్యేక ప్యాకేజీ పాచిపోయిన లడ్డూలని విమర్శించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. సోమవారం పవన్ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మళ్లీ పాచిపోయిన లడ్డూలే కావాలని మాట్లాడుతున్నారంటే ఆయనతో ఎవరైనా అలా మాట్లాడిస్తున్నారా? లేక పవన్ అభిప్రాయమా? అన్నది ప్రజలు అర్థం చేసుకోవాలని అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. పవన్ వెనుక బీజేపీయే అలా మాట్లాడిస్తోందని స్పష్టంగా అర్థమవుతోందని, మంత్రి అన్నారు. తమిళనాడులో బీజేపీ ఏ రాజకీయం చేస్తోందో అలానే ఏపీలో కూడా చేయాలనే ఉద్దేశం స్పష్టంగా కనబడుతోందని ఆయన అన్నారు. హోదా విషయంలో పవన్ ఎందుకు యూ టర్న్ తీసుకున్నారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం రాకుండా బీజేపీ కుట్ర చేస్తోందని, వాళ్లకు అనుకూల పార్టీలతో కావేరి అంశాల్లాంటివి తీసుకువచ్చి సభను వాయిదా వేయిస్తోందని మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ఆరోపించారు. అసలు నేతలకు మార్కులు వేసే స్థాయి పవన్‌కు ఉందా? అని ప్రశ్నించారు. పవన్ వెనక బీజేపీ ఉందని, టీడీపీ చేస్తున్న పదే పదే ఆరోపణలకు ఇవాళ పవన్ ఒకరకమైన బలాన్ని ఇచ్చారని, వాస్తవం వెల్లడయిందని, పాచిపోయిన లడ్డూ అని చెప్పిన పవన్ ఇప్పుడు హోదా కంటే ప్యాకేజీ ఇస్తేనే బాగుంటుందని చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసిందని, ఇదంతా బీజేపీ ఆడిస్తున్న నాటకమని మంత్రి అమర్ నాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు.



కోల్‌కతాలో మమతా బెనర్జీతో చర్చలు.



కాళికాదేవి గుడిలో కెసిఆర్



మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి

- కేసీఆర్ థర్డ్ ఫ్రంట్.. ఓ డ్రామా
- విపక్షం ఓట్లు చీల్చేందుకే నాటకం
- టీఆర్ఎస్ పాలనలో కమీషన్లు సర్వసాధారణం
- పార్టీ మున్సిఫల్ చైర్‌పర్సనే స్పష్టం చేసింది
- కేసీఆర్ బాటలోనే టీఆర్ఎస్ నేతలు : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి విభాగంలోనూ కమీషన్లు సాధరణమయ్యాయని, స్వయంగా టీఆర్ఎస్ నేతలే ఈ మాట చెబుతున్నారని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఏఐసీసీ కార్యాలయంలోని మినీ హాల్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో లంచాలు అడిగితే చెప్పుతో కొట్టాలని చెప్పిన కేసీఆర్.. ఇప్పుడెందుకు కమీషన్లు, అవినీతిపై మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. టీఆర్ఎస్ పాలనలో కమీషన్లు సర్వసాధారణమయ్యామని చెప్పారు. ఈ విషయాన్ని స్వయంగా ఆ పార్టీకి చెందిన సిరిసిల్ల మున్సిపల్ ఛైర్మనే చెప్పారని ఉత్తమ్ గుర్తుచేశారు.

సీఎం కేసీఆర్ కుటుంబం బాటలోనే టీఆర్ఎస్ నేతలు నడుస్తున్నారని మండిపడ్డారు. ప్రతి పనిలో కమీషన్లు దండుకుంటున్నారని పేర్కొన్న ఉత్తమ్.. సిరిసిల్లలో జరుగుతున్న అవినీతికి నైతిక బాధ్యత వహించి మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ నుంచి ఎంపీగా ఒక్కరూ కూడా గెలవరని ఉత్తమ్ జోస్యం చెప్పారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ థర్డ్ ఫ్రంట్‌ను తెరపైకి తీసుకొచ్చి డ్రామాలాడుతున్నారని విమర్శించారు. విపక్షంలో చీలిక తెచ్చేందుకే తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి ఆర్.సి. కుంతియా ఆరోపించారు. అసలు కేసీఆర్.. అధికార పక్షమా, లేక ప్రతిపక్షాల పక్షామా స్పష్టం చేయాలని కుంతియా డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పుతో న్యాయం గెలుస్తుందనే నమ్మకం పెరిగిందని, మమ్మల్ని సస్పెండ్ చేసినంత మాత్రాన మా గళం ఆపలేరని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీ ఆర్.,సి.కుంతియా, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఎమ్మార్పీస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీ క్యాలండర్ ఆవిష్కరణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా తెలంగాణాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ అర్థం అయ్యేలా క్యాలెండర్ రూపొందించడం అబినందనీయమని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృాఎద్ధి శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు. గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన విలంభి నామ ఉగాది క్యాలెండర్‌తో పాటు డైరీని కమిషనర్ కార్యాలయంలో సోమవారం మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉగాది సందర్భంగా క్యాలెండర్ రూపొందించడం అబినందనీయమన్నారు. ప్రతి ఒక్క కార్యక్రమంపై ప్రజలకు అర్థమయ్యేలా క్యాలెండర్లో పలు అంశాలపై పూర్తి సమాచారం అందించడాన్ని ప్రశంసించారు. తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని... ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేసేందుకు ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో కమిషనర్ నీతూ ప్రసాద్, అధికారులు వెస్లీ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు దిగజారుడుతనానికి పరాకాష్ట

వైసీపీ నేత పార్థసారథి



విజయవాడ, మేజర్‌న్యూస్: అవిశ్వాసం విషయంలో చంద్రబాబు నాయుడు అసత్యాలు చెబుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పార్థసారథి మండిపడ్డారు. పార్లమెంట్ నిబంధనలు తెలిసినవారికి ఎవరికైనా చంద్రబాబు విన్యాసాలు అర్థమవుతాయని అన్నారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పార్థసారథి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ "ఇతర రాష్ట్రాల్లోని పార్టీలు వారివారి కారణాల వల్ల అవిశ్వాసంకు మద్దతు ఇస్తున్నాయి. దీనికి తన ఘనతగా చెప్పుకోవడం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనం. మీరే స్వచ్ఛమైన పాలన ఇచ్చేవారయితే, ఎందుకు నిత్యం వామపక్షాలు రాష్ట్రంలో మీకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. కేంద్రంపై వ్యతిరేకత కారణంగా వామపక్షాలు అవిశ్వాసంకు మద్దతు ఇస్తున్నాయి. గతంలో కేంద్రంపై బీజేపీ, కమ్యూనిస్టులు కలిపి అవిశ్వాసం పెట్టాయి. నాలుగేళ్లు కలిసి వున్న మీ భాగస్వామి పవన్ కల్యాణ్ మీ అవినీతిని బయటపెట్టారు. పవన్‌కు మీరు ఏం సమాధానం చెబుతారు. రాష్ట్రానికి చేసిన అన్యాయంపై పశ్చాత్తాపం వుంటే ఇప్పటివరకూ ఎందుకు అఖిలపక్ష సమావేశం పెట్టలేదు. ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయి వైఎస్ జగన్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉంది. ప్రజల దృష్టిని మరల్చడానికి వైఎస్ జగన్‌పై వున్న కేసులను ప్రస్తావిస్తున్నారు. న్యాయవ్యవస్థపై చంద్రబాబుకు నమ్మదకం, గౌరవం లేన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి.

ముస్లిం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో పోరాడతాం

- బీజేపీ నన్ను అణగదొక్కాలని చూస్తోంది
- నిధులివ్వమని అడిగితే నన్ను నిందిస్తారా
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- మద్దతు ప్రకటించిన మైనారిటీ సోదరులు



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ తనను అణగదొక్కడానికి చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ముఖ్యమంత్రి నివాసంలోని ప్రజా దర్బార్ హాల్‌లో ముస్లిం మైనార్టీలు చంద్రబాబు కలిసి బీజేపీకి స్వస్తి పలికినందుకు తమ సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే గత ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం విభజన హామీలను అమలు చేసి న్యాయం చేస్తుందని అనుకుంటే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని వ్యాఖ్యానించారు. వైకాపా వాళ్ళు కుట్రలు, నాటకాలు అడుతున్నారని, పవన్‌కల్యాణ్ ఇన్ని రోజులు తమతో మంచిగా ఉండి నేడు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి నిరసనగానే తెలుగుదేశం పార్టీ ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చేసిందని స్పష్టం చేశారు. ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్ కోసం ఢిల్లీలో పోరాడతామని చంద్రబాబు అన్నారు. వైసీపీ నేతలు పీఎంవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, కేంద్రం కూడా అవినీతిపరులకే అండగా నిలుస్తోందన్నారు. తనపై యుద్ధం చేస్తామని బీజేపీ నేతలు అంటున్నారని ప్రశ్నిస్తే యుద్ధం చేస్తారా? అని ప్రశ్నించారు. నిధులివ్వమని అడిగితే నన్ను నిందిస్తారా అని దుయ్యబట్టారు. విభజన సమయంలో సోనియా గాంధీని చూసి వైసీపీ నాయకులు భయపడ్డారని, విభజన బిల్లును మొదట వ్యతిరేకించింది తెలుగుదేశం పార్టీయే అని గుర్తుచేశారు. త్రిపు తలాక్ మీదా మొదట స్పందించింది తెలుగుదేశం పార్టీనే అని చంద్రబాబు తెలిపారు.

విజయవంతంగా కేసీఆర్ కిట్ల పంపిణి జరుగుతోంది : మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గొప్ప విజనరీ అయిన కేసీఆర్ ఆలోచనల నుంచి ప్రారంభమైన కేసీఆర్ కిట్ల పథకం అత్యంత విజయవంతంగా అమలు అవుతున్నదని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసన సభలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు బొడిగే శోభ, గొంగిడి సునీత, జలగం వెంకటరావు, వీరయ్య, కిషన్ రెడ్డి, సున్నం రాజయ్య తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లక్ష్మారెడ్డి సమాధానం ఇచ్చారు. గర్భిణీ స్త్రీకి సమాజంలో గౌరవం పెంచే విధంగా, అన్ని దశలలో వారికి ప్రభుత్వం అండగా నిలిచి, ఒక ఆరోగ్యమైన సమాజం కొరుకు ఒక బలమైన పునాది ఏర్పరచేలా సీఎం కేసీఆర్ మానవతా దృక్పధంతో ఆలోచించి ఈ పథకం ప్రారంభించారని చెప్పారు.

పథకం ద్వారా ఇప్పటికే – ప్రభుత్వ ఆసుపత్రులలో ఇప్పటివరకు – 1,96, 702 ప్రసవాలు జరిగాయని, అందులో 1,83,382 మందికి కేసీఆర్ కిట్లు పంపిణీ చేసినట్లు మంత్రి వివరించారు. అలాగే 6,34,789 గర్భిణి స్త్రీలకు వివిద దశలలో రూ. 201.37కోట్ల ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశామని చెప్పారు.

భూ రికార్డులను కలెక్టర్లు తనిఖీ చేయాలి

- 28లోగా వివరాలన్నీ వ్యవసాయశాఖకు అందజేయాలి
- సీఎస్ శైలేంద్రకుమార్ జోషి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కొత్త భూరికార్డులను కలెక్టర్లు తనిఖీ చేయాలని సీఎస్ ఎస్కే జోషి ఆదేశించారు. సాగుకు పెట్టుబడి మద్దతు పథకంపై సచివాలయంలో సీఎస్ సోమవారంనాడు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రెవెన్యూ, ఆర్థిక, వ్యవసాయ, ఎన్ఐసీ అధికారులు పాల్గొన్నారు. ఆధునీకరించిన భూముల వివరాలు, రైతుల బ్యాంకు ఖాతా వివరాలు ప్రభుత్వానికి ఇవ్వాలని అధికారులను సీఎస్ ఎస్కే జోషి ఆదేశించారు. రెవెన్యూ శాఖ ఈ నెల 28లోపు రైతుల వివరాలను వ్యవసాయ శాఖకు ఇవ్వాలని ఆదేశించారు. భూములు, సర్వే నంబర్లు, రైతులు, ఖాతాల వివరాలు తహసీల్దార్లతో ధృాఎవీకరించి ఇవ్వాలని సీఎస్ సూచించారు. కొత్త భూరికార్డులను కలెక్టర్లు తనిఖీ చేయాలని, వివరాలు అందగానే వ్యవసాయ శాఖ చెక్కుల ముద్రణకు ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులకు నిర్దేశించారు. బ్యాంకుల ద్వారా గ్రామాల వారీగా చెక్కుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 15 నాటికి చెక్కులు మండలాలు, గ్రామాల వారీగా సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఏప్రిల్ 19న సీఎం కేసీఆర్ వ్యవసాయ పెట్టుబడి చెక్కుల పంపిణీని ప్రారంభిస్తారని, చెక్కుల పంపిణీ ప్రారంభానికి యంత్రాంగం సిద్ధం కావాలని నిర్దేశించారు. చెక్కుల పంపిణీ సందర్భంగా అందే ఫిర్యాదుల పరిష్కారానికి ఏర్పాట్లు చేయాలన్నారు.

సీఎం కేసీఆర్‌కు మహిళా ఎమ్మెల్యేల కృతజ్ఞతలు

- కల్యాణలక్ష్మిని ఇతర రాషాట్రలు ప్రశంసిస్తున్నాయి: ఎమ్మెల్సీ
- కళ్యాణలక్ష్మీ పథకం ఆడపిల్లలకు వరంః మంత్రి చందూలాల్
- మేనమామలాగ సీఎం కేసీఆర్ : జగదీశ్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రశంసల జల్లు కురుస్తుంది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు ఆర్థిక సాయం రూ. 75 వేల నుంచి రూ. 1,00116లకు పెంచడంతో మహిళా ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్యేలు బొడిగే శోభ, రేఖా నాయక్, కోవ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకాన్ని ఇతర రాష్ట్రాలు ప్రశంసిస్తున్నాయని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాతూరి సుధాకరరెడ్డి అన్నారు. కల్యాణలక్ష్మిపై అందించే ఆర్థిక సాయాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై శాసనమండలిలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ఆడబిడ్డలకు సరైన విద్య అందేలా.. సరైన వయసులో పెళ్లిళ్లు జరిగేలా.. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకమే కల్యాణలక్ష్మి అని ఆయన తెలిపారు. పెళ్లి వయసు వచ్చేవరకు ఆడ బిడ్డల్ని చదివించాలన్నారు. కల్యాణలక్ష్మి పథకానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 75116 నుంచి రూ. 1,00116 పెంచడం గొప్ప నిర్ణయమన్నారు. పథకం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతిధులపైనా ఉందని సుధాకరరెడ్డి పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మానవీయ పాలన కొనసాగుతుందని రాష్ట్ర గిరిజనాభివృద్ధి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ అన్నారు. నిరుపేద ఆడపిల్లలకు వరంగా మారిన కళ్యాణలక్ష్మి పథకానికి అందించే ఆర్థిక సాయాన్ని రూ. 75,116ల నుంచి రూ. 1,00,116లకు పెంచుతూ ఈ మేరకు నిర్ణయాన్ని సోమవారం శాసన సభలో సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా పేద గిరిజన ఆడబిడ్డలకు వరంగా మారిన కల్యాణలక్ష్మి పథకానికి ఆర్థిక సాయం లక్షా నూటపదహార్లకు పెంచడం పట్ల మంత్రి చందూలాల్ హర్షం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పాటుపడుతోందని ఆయన అన్నారు. కల్యాణలక్ష్మి పథకం ఇప్పటికే గిరిజన ఆడపిల్లల పెండ్లికి ఉపయుక్తంగా మారిందని, ఇప్పుడు సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఆర్థిక సాయాన్ని లక్ష రూపాయలకు పెంచిన సందర్భంగా ఈ పథకాన్ని ఎటువంటి అవకతవకలకు, అవినీతికి తావు లేకుండా మరింతగా ఉపయోగించుకోవాలని మంత్రి చందూలాల్ గిరిజనులకు సూచించారు. కల్యాణలక్ష్మి పథకానికి ఆర్థిక సాయం పెంచడం ద్వారా సీఎం కేసీఆర్ సంక్షేమ సారథిగా, దేశంలోనే సాటిలేని ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని మంత్రి చందూలాల్ ప్రశంసించారు.

ప్రతి ఇంట్లో జరిగే ఆడబిడ్డ పెళ్లికి ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామలాగ చేయూతనందిస్తున్నారని మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండలో పోస్టుఆఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ఆర్థిక సాయం రూ. 1,00,116లకు పెంచిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం కేసీఆర్ అండగా నిలబడుతున్నారని చెప్పారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు చేయలేక సతమతం అవుతున్న వారందరికి ఆర్థిక సాయం పెంపు గొప్ప ఊరట కలిగించిందని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు.

బీజేపీ అందుకే భయపడుతోందా

ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



అమరావతి, సూర్య ప్రతినిధి : అవిశ్వాసం అంటే బీజేపీ ఎందుకు భయపడుతోందని ఏపీ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. వాళ్ల పార్టీ సభ్యులపై నమ్మకం లేకనే భయపడుతున్నారా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీపై అసంతృప్తితో ఉన్న బీజేపీ ఎంపీలు అవిశ్వాసంపై చర్చ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని బీజేపీ భయపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అవిశ్వాస తీర్మానంపై చర్చకు అవసరమైన సభ్యులు సంతకాలు పెట్టి సభ్యులు లేచి నిలబడితే ఎటువంటి సంకోచం లేకుండా నోటీసును అమోదించాలని, చర్చకు తేదీని నిర్ణయించాలని అన్నారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించడం అప్రజాస్వామికమే కాకుండా పార్లమెంటరీ సంప్రదాయానికి విరుద్ధమన్నారు.

ఆ వ్యాఖ్యలు పవన్ ప్రతిష్టకే నష్టం

ఏపీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి



వెలగపూడి, సూర్య ప్రతినిధి : టీడీపీపై చేసిన వ్యాఖ్యలతో జనసేన అధినేత పవన్ ప్రతిష్టకే నష్టమని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి వ్యాఖ్యానించారు. హోదాపై పవన్ మాట మారుస్తున్నారని, ప్రత్యేకహోదా కోసం ఢిల్లీలో రచ్చ జరుగుతుంటే రాష్ట్రంలో రచ్చ చేయాలని పవన్ చూస్తున్నారని ఆరోపించారు. పోలవరంలో అవినీతిని ఆధారాలతో నిరూపిస్తే.. చర్యలు తీసుకునే ధైర్యమున్న ప్రభుత్వం తమదన్నారు. తమిళనాడు తరహాలో సినీ రాజకీయాలు చేద్దామని రాజకీయాల్లోకి వచ్చిన కాంగ్రెస్ నేత చిరంజీవి బొక్క బోర్లా పడ్డారని కేఈ ఎద్దేవాచేశారు.

ఆ మార్కులు మాకొద్దు

ఏపీ టీడీపీ అధ్యక్షుడు కళావెంకట్రావ్



శ్రీకాకుళం, సూర్య ప్రతినిధి : టీడీపీ ప్రభుత్వానికి ఎవరి మార్కులు అవసరం లేదని, టీడీపీని విమర్శిచే స్థాయి జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు లేదని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలనే అమలు చేయాలంటున్నామని, అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చేవరకు తమ ఎంపీలు పోరాడుతారని కళా వెంకట్రావ్ చెప్పారు.

టీఆర్ఎస్ ఇలా ఎందుకు చేస్తుందో అర్థం కావడం లేదు

టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : లోక్‌సభలో టీఆర్ఎస్ వ్యూహం ఏంటో అర్థం కావడంలేదని టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటుతో కేసీఆర్ ఏం చెప్పదలుచుకున్నారని, కేసీఆర్ కోల్‌కతా ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రాష్ట్ర సమస్య, దాన్ని పార్లమెంట్‌కు ముడిపెట్టి టీఆర్ఎస్ ఎంపీలు ఆందోళన చేయడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. సమస్యను పక్కదారి పట్టించడం అన్యాయమని డొక్కా అన్నారు.

చంద్రబాబుపై పవన్ విమర్శలు విడ్డూరం

ఏపీ గనుల శాఖ మంత్రి సుజయ కృష్ణ రంగారావు



విజయనగరం, సూర్య ప్రతినిధి : సీఎం చంద్రబాబుపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి సుజయకృష్ణ రంగారావు మండిపడ్డారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రంపై పోరాడవాల్సిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్, సీఎం చంద్రబాబుపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి సుజయకృష్ణ ఎద్దేవాచేశారు. వైసీపీ ఓ వైపు అవిశ్వాసం అంటూ మరోవైపు ప్రధాని మోడీకి మద్దతు పలుకుతోందని ఆరోపించారు. బీజేపీ స్క్రిప్టునే పవన్ కల్యాణ్ చదువుతున్నారని, పవన్ కల్యాణ్ క్లారిటీతో మాట్లాడటం నేర్చుకోవాలని సుజయకృష్ణ హెచ్చరించారు.

అల్లరి చేయించి సమావేశాలు వాయిదా


ఏపీ హోం మంత్రి చినరాజప్ప



అమరావతి, సూర్య ప్రతినిధి : ఎన్డీయే ప్రభుత్వం అన్నాడీఎంకేతో అల్లరి చేయించి పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడేలా చేస్తోందని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప దుయ్యబట్టారు. ప్రతిపక్ష నేత జగన్ నాటకాలను ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదని, చంద్రబాబు అవిశ్వాస తీర్మానం పెట్టించగానే దేశంలో ఉన్న అన్ని ప్రతిపక్ష పార్టీలు మద్దతిచ్చాయని చినరాజప్ప తెలిపారు.

చర్చకు సిద్ధమని రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటన చేశారు

టీడీపీ ఎంపీ తోట నరసింహం



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : లోక్‌సభలో చర్చ జరిగే పరిస్థితి లేదని తెలిసే చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటన చేశారని టీడీపీ ఎంపీ తోట నరసింహం వ్యాఖ్యానించారు. కేంద్రం తీరు చూస్తుంటే పెద్ద మ్యాచ్ ఫిక్సింగ్‌లా కనిపిస్తోందని, ఏపీకి జరిగిన అన్యాయం, ప్రజల ఆవేదనను తెలియజేయడానికే స్పీకర్ విందును బహిష్కరించామని తోట నరసింహం చెప్పారు. మరాఠీల నూతన సంవత్సరం సందర్భంగా లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఎంపీలకు లంచ్ ఏర్పాటు చేశారు. స్పీకర్ లంచ్‌ను టీడీపీ, వైసీపీ ఎంపీలు బహిష్కరించి, తమ నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేస్తూ టీడీపీ, వైసీపీ ఎంపీలు చేపట్టిన ఆందోళనతో ఇవాళ లోక్‌సభ దద్దరిల్లింది. కేకలు, నినాదాలతో సభ అట్టుడికిపోవడంతో పట్టుమని పదినిముషాలు కూడా సమావేశాలు సాగలేదు.

మధ్యంతర ఉత్తర్వులు ఆశలు పెంచాయి : సంపత్

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: టీఆర్ఎస్ పాలనలో దళితులను అణచివేస్తున్నారని, అకారణంగా తన శాసన సభ్యత్వాన్ని రద్దు చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆరోపించారు. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరి కోరిక అడుగుతారని, తమకు వివరణ ఇచ్చుకునే అవకాశం లేకుండా చేశారని ఆయన దుయ్యబట్టారు. న్యాయం బతికే ఉందన్న నమ్మకంతో హైకోర్టుకు వెళ్లామని, మధ్యంతర ఉత్తర్వులు ఆశను పెంచాయని, న్యాయమూర్తే ఘటన వీడియోలు అడిగారని సంపత్ గుర్తుచేశారు.

కాంగ్రెస్ నేతలు కోమిటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్‌లకు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆ ఇద్దరి సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన ఫిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
20 మార్చి 2018



లోకేశ్‌నూ చంద్రబాబు నమ్మడం లేదు

విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ప్రత్యేక హోదాపై సీఎం చంద్రబాబు రంగులు మారుస్తున్నారని వైసీపీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడారు. అవసరాన్ని బట్టి పూటకో మాట మార్చడం చంద్రబాబు నైజమని ఆరోపించారు. చంద్రబాబు రాజకీయ విన్యాసాలను ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. రాత్రికి రాత్రి ప్రెస్‌మీట్ పెట్టి అరుణ్ జైట్లీ ప్రకటనను స్వాగతించిన విషయాన్ని గుర్తుచేశారు. నాలుగేళ్లుగా ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్నది తామేనని తెలిపారు. అవిశ్వాసంపై చంద్రబాబు ఎలా మాట మార్చారో అందరికీ తెలుసునని అన్నారు. తన నీడను తానే నమ్మలేరని, లోకేశ్ కూడా ఆయన నమ్మడం లేదని, అటువంటి వ్యక్తి ఏపీ ముఖ్యమంత్రి కావడం ప్రజల దురదృష్టమని వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తమతో కలిసి రావాలన్నారు. వైసీపీ ఎంపీలతో పాటు టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు.



వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర దృశ్యమాలిక

హోదాపై పట్టుకు వైసీపీ వ్యూహం

- పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్న వై.ఎస్.జగన్
- అవిశ్వాసం ప్రాధాన్యతను జనంలోకి తీసుకెళ్లేలా వైసీపీ ప్రణాళిక
- పార్టీ నేతల ప్రజా సంకల్ప మానవహారం
- రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా సాగిన మానవహారం

(ఏపీ-పొలిటికల్‌బ్యూరో): ఉద్యమాలు చేయడమే కాదు ఆ క్రెడిట్ తన ఖాతాలో వేసుకోవడంలోనూ వ్యూహం పదునుపెట్టాలి అంటారు రాజకీయ వర్గాలు. సరిగ్గా ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా అదే పంథాను అనుసరిస్తోంది. ఏపీకి ప్రత్యేక హోదాపై పోరు ఉధృతం చేస్తున్న ఆ పార్టీ నాయకత్వం హోదా సెంటిమెంటు రోజు రోజుకు బలపడేలా తన కార్యచరణను రూపొందించుకొని ముందుకుపోతోంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం సోమవారం చర్చకు రానున్న సందర్భంగా రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజా సంకల్ప మానవహారం కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ సీనియర్ నేతలతో చర్చించి నిర్దేశించిన ఈ కార్యక్రమంలో పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు భాగస్వాములయ్యారు. రాష్ట్ర ప్రజల ప్రత్యేక హోదా ఆకాంక్ష ఢిల్లీకి తెలిసివచ్చేలా ప్రజాసంకల్ప మానవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

గుంటూరులో: అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో మానవహారాలు చేపట్టారు. వేమూరులో పార్టీ నేత మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో, వినుకొండ స్తూపం సెంటర్‌లో బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు నినాదాలు చేశారు జిల్లాలో కాకుమాను మండలం కొమ్మూరు వద్ద పార్టీ శ్రేణులు చేపట్టిన ప్రజాసంకల్ప మానవహారంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

విజయవాడలో: విజయవాడలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజాసంకల్ప మానవహారాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని అవిశ్వాస తీర్మానానికి సంఘీభావం ప్రకటించారు.

కర్నూలులో: జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో వైసీపీ ఆధ్వర్యంలో మానవహారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నంద్యాల, కర్నూలు పార్లమెంటరీ జిల్లాల అధ్యక్షులు శిల్పా చక్రపాణిరెడ్డి, బీవై రామయ్యలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



అనంతపురంలో: అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా అనంతపురం క్లాక్ టవర్ వద్ద ప్రజాసంకల్ప మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి, అనంత వెంట్రామి రెడ్డి, రాగే పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో: జిల్లాలోని ఇసుకతోటలో ప్రజాసంకల్ప మానవహారం చేపట్టారు. తూర్పు నియోజక వర్గ సమన్వయ కర్త వంశీకృష్ణ ఆధ్వర్యంలో చేసిన మానవహారంలో జిల్లా అధ్యక్షుడు తైనాల విజయ్ కుమార్ పాల్గొన్నారు. అయితే మానవహారాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ తోపులాట చోటు చేసుకోవడంతో విజయ్ కుమార్‌కు గాయాలయ్యాయి. పోలీసులు నేతలను అరెస్టు చేసి ఎంవీపీ పీఎస్‌కు తరలించారు.

విజయనగరంలో: కేంద్ర ప్రభుత్వం పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా పట్టణంలోని గంటస్తంభం వద్ద వైస్సార్ సీపీ, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షుడు అశపు వేణు, సీపీఐ నాయకులు కామేశ్వరరావుతో పాటు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కురుపాంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పుష్పవాణి ఆధ్వర్యంలో ప్రజాసంకల్ప మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేత పరీక్షిత్ రాజు కూడా పాల్గొన్నారు.

చిత్తూరులో: కేంద్ర ప్రభుత్వం పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా జిల్లాలోని గంగాధర నెల్లురులో ఎమ్మెల్యే నారాయణ స్వామి ఆధ్వర్యంలో ప్రజాసంకల్ప మానవహారం చేపట్టారు. అలాగే పీలేరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాసంకల్ప మానవహారం నిర్వహించారు.

తూర్పు గోదావరిలో: కేంద్ర ప్రభుత్వం పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా జిల్లాలోని రాజానగరంలో వైఎస్ఆర్‌సీపీ కో-ఆర్డినేటర్ జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో, రావులపాలెంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో, రాజోలులో వైసీపీ కో-ఆర్డినేటర్ బొంతు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాసంకల్ప మానవహారం నిర్వహించారు. రాజోలులో నిర్వహించిన మానవహారంలో నేతలు జిల్లెల బెన్నీ, బ్రహ్మజీ, సింహాద్రి, భగవాన్, కాశి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో: జిల్లాలోని వెంకటగిరి పాతబస్టాండ్ వద్ద ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంకల్ప మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఢిల్లీ బాబు, చిట్టేటి హరికృష్ణా, నక్క వెంకటేశ్వర్లు, నెమల్లాపూడి సురేష్ రెడ్డి, గిరి రెడ్డితో ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని గూడూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మేరిగ మురళీధర్, సీజీసీ సభ్యులు ఎల్లసిరీ గోపాల్ రెడ్డి, నేదురుమల్లి పద్మనాభ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాస్, మల్లు విజయ కుమార్ రెడ్డి, నేదురుమల్లి ఉదయ్ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఫీజుల నియంత్రణ చట్టం ప్రవేశపెట్టాలి : ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు అసెంబ్లీలో ఫీజుల నియంత్రణ చట్టం ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో జరిగిన బీసీ సంఘాల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కార్పొరేటు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు రాష్ట్ర ప్రజలను పట్టపగలు పీజులు, డొనేషన్లపేరుమీద లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఏడాది గడిచినా.. ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వం అధికారులతో ఏర్పాటు కమిటీ నివేదిక అందలేదన్నారు. వీటిపై విప్లవాత్మకమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. కొన్ని విద్యా సంస్థలు ఒకటవ తరగతి విద్యార్థులకు రూ.1లక్షా నుంచి రూ.5లక్షల వరకు వసూలు చేస్తూ...బహిరంగంగా దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఢిల్లీ లాంటి మహానగరంలో కూడా గరిష్ట ఫీజు రూ.70వేల కంటే ఎక్కువ లేదని, మన హైదరాబాద్‌లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు వెంటనే చట్టం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోని ఫీజుల దోపిడీపై చర్చించి నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలని కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నీలం వెంకటేశ్, భూపేష్ సాగర్, గుజ్జ రమేష్, జి.కృష్ణ, మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానానికి టీఆర్ఎస్ మద్ధతు తెలుపాలి : రావుల



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేందుకు టీఆర్ఎస్ పార్టీ అవిశ్వాస తీర్మానానికి సహకరించాలని టీటీడీపి పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక లేఖ విడుదల చేశారు. జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తామంటున్నారని, విభజన హామీలు అమలు చేయాలని పార్లమెంటులో బిజేపి ప్రభుత్వంపై అనివార్యంగా టీడీపీ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్ధతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఓ వైపు బీజేపీ అన్నా డీఎంకే పార్టీని పావుగా వాడుకుంటూ అవిశ్వాస తీర్మానం లోక్‌సభలో చర్చకు రాకుండా కుట్రలు చేస్తోందన్నారు. అవిశ్వాసంతో అన్ని అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని, ఇప్పటికైనా అవిశ్వాస తీర్మానికి మద్ధతు ఇవ్వాలని కోరారు. విభజన చట్టంలో తెలంగాణకు రావాల్సిన బయ్యారం స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ట్రైబల్ యూనివర్శిటీ, హర్టీ కల్చర్ యూనవర్శిటీ, ఎయిమ్స్ వంటి హామీల అమలుపై కూడా చర్చకు దారితీసేందుకు ఈ అవిశ్వాస తీర్మానం దోహదం చేస్తుందన్నారు. అందుకోసం అవిశ్వాస తీర్మానికి మద్ధతు తెలుపాలని రావుల చంద్రశేఖర్‌రెడ్డి కోరారు.

వైసీపీలోకి జ్యోతుల చంటిబాబు



కాకినాడ, మేజర్‌న్యూస్: తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేటకు చెందిన జ్యోతుల చంటిబాబు సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా జ్యోతుల చంటిబాబుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ జగ్గంపేట నియోజకవర్గ నాయకుడు ఉన్న జ్యోతుల చంటిబాబు కొంతకాలం క్రితం టీడీపీకి గుడ్‌బై చెప్పిన విషయం విదితమే. అంతేకాకుండా టీడీపీ సభ్యత్వానికి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవికి ఆయన రాజీనామా చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై గెలిచి అనంతరం జ్యోతుల నెహ్రూ పార్టీ ఫిరాయించిన విషయం తెలిసిందే. అయితే జ్యోతుల నెహ్రూ పునరాగమనంపై అసంతృప్తిగా ఉండటమే కాకుండా, చంద్రబాబు అవలంబించిన వైఖరి, టీడీపీలో తనకు తనకు ప్రాధాన్యత లేదన్న భావంతో ఆ పార్టీకి చంటిబాబు రాజీనామా చేశారు. మరోవైపు తన మద్దతుదారుల నిర్ణయం మేరకే వైసీపీలో చేరినట్లు జ్యోతుల చంటిబాబు తెలిపారు.

టీడీపీ పనైపోయింది

వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభలో తాము ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు పెరగడాన్ని సీఎం చంద్రబాబు సహించలేకపోతున్నారని వైసీపీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మతో కలిసి ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. విపక్షాలన్నీ తమకు మద్దతు తెలిపితే టీడీపీకి మద్దతు ప్రకటించినట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై తాము అవిశ్వాసం పెట్టాకే చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారని చెప్పారు. నాలుగేళ్లు బీజేపీతో అంటకాగి ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్నది చంద్రబాబు కాదా, యువభేరిలకు విద్యార్థులకు పంపొద్దని కాలేజీలను ఆదేశించలేదా అని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు శకం ముగిసిందని, టీడీపీ పనైపోయిందని వ్యాఖ్యానించారు.

చీకటి రాజకీయాల్లో నేర్పరి

చంద్రబాబు జీవితమంతా అబద్ధాలు, కుమ్మక్కులేనని శ్రీకాంత్‌రెడ్డి దుయ్యబట్టారు. చీకటి రాజకీయాల్లో చంద్రబాబు నేర్పరి అని అప్పటి కేంద్ర మంత్రులు చిదంబరం, భరద్వాజ కాళ్లు పట్టుకుని వైఎస్ జగన్‌పై కేసులు పెట్టించారని ఆరోపించారు. జగన్‌పై నమోదైన దొంగ కేసులను కొట్టేస్తారేమోనని చంద్రబాబు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.

హోదాపై బాబు బండారం బయటపడింది-వాసిరెడ్డి పద్మ

ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు బండారం మరోసారి బయటపడిందని వాసిరెడ్డి పద్మ విమర్శించారు. అవిశ్వాసం పెడుతున్నామని చెప్పి, లోక్‌సభ వెల్‌లోకి వెళ్లి టీడీపీ ఎంపీలు ఆందోళన చేశారని వెల్లడించారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగకుండా టీడీపీ ఎంపీలు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.

ప్రధాని తలచుకుంటే ఐదు నిమిషాల్లో ఇవ్వొచ్చు

లోక్‌సభ ప్రధాన గేటు వద్ద వైసీపీ ఎంపీల నిరసన

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ప్రత్యేక హోదా సెంటిమెంట్ కాదని, ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు అని ఎంపీ వరప్రసాద్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం మీద పెట్టిన అవిశ్వాసం తీర్మానం సోమవారం చర్చకు రానున్ననేపథ్యంలో వైసీపీ ఎంపీలు లోక్‌సభ ప్రధాన గేటు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ తలచుకుంటే ఐదు నిమిషల్లో హోదా ఇవ్వగలరన్నారు. ఏపీ అభివృద్ధిపై టీడీపీ, బీజేపీలకు ఆలోచనే లేదని మండిపడ్డారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని టీడీపీ ప్రచారం చేసిందని, ఇప్పుడు ప్రజా ఉద్యమానికి తలొగ్గి చంద్రబాబు దిగొచ్చారన్నారు. బీజేపీ మాటలే చెబుతుందని, కార్యాచరణ లేదని పేర్కొన్నారు. తమ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా టీడీపీ మరో నోటీసు ఇవ్వడం చాలా పెద్ద తప్పుని జాతీయ, ప్రాంతీయ పార్టీలు తమకు మద్దతిచ్చాయని తెలిపారు. అవిశ్వాస తీర్మానం చర్చకు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



చంద్రబాబుది పూటకో మాట-వైసీపీ ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి

టీడీపీ స్టాండ్ ఏంటో వారికి తెలియదని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పూటకో మాట మాట్లాడుతున్నారన్నారు. అవిశ్వాసం తెలివి తక్కువ ఆలోచన అన్న చంద్రబాబుతో అవిశ్వాసం నోటీసు ఇచ్చేలా చేశామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే ముఖ్యమని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు.

అన్ని పార్టీలను కోరుతున్నాం-వైవీ సుబ్బారెడ్డి

ఆంధ్రుల గొంతునొక్కి రాష్టారన్ని విభజించారని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ఇప్పుడు కూడా ఏపీకి అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సభ సజావుగా జరిగేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అన్నీ పార్టీలను సహకరించమని కోరుతున్నామని ఆయన తెలిపారు.

పార్లమెంట్‌ను వణికించామా... లేదా

వైసీపీ ఎమ్మెల్యే రోజా



చిత్తూరు, మేజర్‌న్యూస్: తమ పార్టీకున్న ఐదుగురు ఎంపీలతో పార్లమెంట్‌ను వణికిస్తున్నామని వైసీపీ ఎమ్మెల్యే రోజా వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో తీవ్రంగా పోరాడుతున్నారని చెప్పారు. సోమవారం మీడియాతో మాట్లాడిన రోజా తమ అధినేత జగన్ ఆదేశాలతో ఐదుకోట్ల ఆంధ్రుల కోసం ఆంధ్రుల హక్కు అయిన ప్రత్యేక హోదా కోసం తమకున్న ఐదుగురు ఎంపీలు కేంద్రంపై పోరాటం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎంత మంది ఉన్నారనేది పాయింట్ కాదని, పార్లమెంట్‌ను వణికించామా, లేదా అనేదే పాయింట్ అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా రోజా విరుచుకుపడ్డారు. ప్రత్యేక హోదాపై చంద్రబాబు డ్రామాలాడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేక హోదా కోసం కేంద్ర ప్రభుత్వంపై వైసీపీ అవిశ్వాసం పెట్టిన తరువాత టీడీపీ వచ్చి ఆ క్రెడిట్‌ను కొట్టేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. చంద్రబాబువి లాలూచీ రాజకీయాలను విమర్శించారు.

అడ్డుకుంటారో... మద్దుతు ఇస్తారో తేల్చుకోండి


సీపీఐ నేత కె.రామకృష్ణ



విజయవాడ, మేజర్‌న్యూస్: ఏపీకి ప్రత్యేక హోదా కోసం రైళ్లు, జాతీయ రహదారులను దిగ్బంధిస్తేనే కేంద్ర ప్రభుత్వంలో చలనం వస్తుందని సీపీఐ నేత రామకృష్ణ అన్నారు. దీన్ని అడ్డుకుంటారో మద్దతు ఇస్తారో చంద్రబాబు తెల్చుకోవాలన్నారు. హోదా పోరాటం ఢిల్లీకి షాక్ కొట్టేలా ఉండాలని ఆయన తెలిపారు. హోదా ఉద్యమం పెద్దగా మారితే తప్ప కేంద్రంలో కదలిక రాదని, అవిశ్వాసాన్ని తిరస్కరిస్తే కేంద్రం వైఖరిని ప్రతిఘటించాలని సీపీఎం నేత పి.మధు స్పష్టం చేశారు.

టీఆర్ఎస్ నేతలు వెన్నుపోటు పొడవొద్దు

వైసీపీ ఎంపీ వరప్రసాద్



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: టీ ఆర్ ఎస్ ఎంపీ లపై వైసీపీ ఎంపీ వరప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రత్యేక హోదా కోసం తాము పోరాటం చేస్తుంటే సభలో టీఆర్ఎస్ ఎంపీలు ఆందోళన చేయడం సరికాదని, టీఆర్ఎస్ నేతలు వెన్నుపోటు పొడవొద్దని వ్యాఖ్యానించారు. అవకాశం ఉన్నంత వరకు అవిశ్వాసం పెడుతూనే ఉంటామని ఎంపీ స్పష్టం చేశారు. ఏదో ఒక నెపం చూపి సభను వాయిదా వేయడం సరికాదని మండిపడ్డారు. ఇప్పుడే ఎంపీలంతా రాజీనామాలు చేస్తే అవిశ్వాసంపై పోరాడలేమన్నారు. కేంద్రంపై పోరాడే విషయంలో సీఎం చంద్రబాబు మూడేళ్లు ఆలస్యం చేశారని ఎంపీ వరప్రసాద్ విమర్శించారు.

అవిశ్వాసం కోసం మళ్లీ నోటీసులిచ్చిన వైసీపీ

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన పోరాటంలో భాగంగా కేంద్ర సర్కారుపై వైసీపీ మరోమారు అవిశ్వాసతీర్మానం పెట్టనుంది. సోమవారం లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఎంపీ వైవీ సుబ్బారెడ్డి లోక్‌సభ సెక్రెటరీ జనరల్ స్నేహలతా శ్రీవాత్సవకు నోటీసులు అందజేశారు. ఇంతకు ముందు రెండు సార్లు ఇచ్చిన నోటీసులపై సభలో చర్చ జరగని కారణంగా మూడోసారి నోటీసులు ఇవ్వడం అనివార్యమైందని ఆ పార్టీ ఎంపీలు చెప్పారు.

150 మంది లేచి నిలబడ్డారు-వైవీ




కేంద్ర ప్రభుత్వంపై వైసీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి లోక్‌సభలో అనూహ్య మద్దతు లభించిందని ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. సభ వాయిదా అనంతరం వైసీపీ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. స్పీకర్‌గారు అవిశ్వాస తీర్మానం నోటీసులను చదివినతర్వాత 150 మందిదాకా ఎంపీలు లేచి నిలబడ్డారు. అయితే అప్పటికే పోడియం దగ్గర కొన్ని పార్టీలు ఆందోళన చేస్తున్నాయి. సభ ఆర్డర్‌లో లేనికారణంగా చర్చను చేపట్టలేకపోతున్నట్లు స్పీకర్ చెప్పారు. గందరగోళ పరిస్థితుల్లోనే ఆర్థిక బిల్లులు ఆమోదించుకున్నారే, మరి అవిశ్వాసంపై చర్చను మాత్రం వాయిదా వేయడం ఎంతవరకు సబబు, స్పీకర్, కేంద్రం తీరును మేం నిరసిస్తున్నాం. నేడు స్పీకర్ ఇచ్చే విందును కూడా వైఎస్సార్‌సీపీ బహిష్కరిస్తున్నది. చర్చ జరిగే వరకూ నోటీసులు ఇస్తూనేఉంటాం. అని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు.

అందుకే బాబును నమ్మొద్దు-మేకపాటి



హోదా కోసం నిజాయితీగా పోరాడుతున్నది ఒక్క వైసీపీనే. ఈ క్రమంలో వైఎస్ జగన్‌కు వస్తున్న ఆదరణను చూసి చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారు. వాస్తవానికి అవసరాలమేరకు రంగులు మార్చడంలో చంద్రబాబును మించినవాళ్లు లేనేలేరు. మొన్నటి దాకా ప్యాకేజీ చాలన్నీ సీఎం దేశంలో బీజేపీ గ్రాఫ్ పడిపోతోందని గమనించి మళ్లీ హోదా కావాలంటూ యూటర్న్ తీసుకున్నారు. ఏ ఎండకు ఆ గొడుగుపట్టే వ్యక్తిగనుకే బాబును ఎవరూ నమ్మొద్దు." అని ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు.

ఎంపీల రాజీనామాలపై స్పందించాలి-విజయసాయిరెడ్డి



"రాజకీయ, సామాజిక, ఆర్థిక నేరగాడైన చంద్రబాబు హోదా విషయంలో మొసలి కన్నారు పెడుతున్నాడు. ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎంపీల రాజీనామాలపై వెంటనే స్పందించాలి. రాష్ట్ర సమస్యలపై నేను ప్రధానిని కలిస్తే తప్పేముంది, తన సొంత కొడుకుని కూడా నమ్మని చంద్రబాబు తనలాగే అందరూ ఉంటారని అనుకుంటారు. అవినీతి సొమ్మును బాబు విదేశాలకు ఎలా తరలిస్తున్నాడో ప్రధానికి వివరించాను. మాపై నమోదైన కేసులు ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉన్నాయి కాబట్టి చంద్రబాబు న్యాయస్థానాలనే తప్పుపట్టేలా మాట్లాడటం సరికాదు." అని రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"దేశవ్యాప్తంగా ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) పథకంలో దాదాపు నాలుగు కోట్ల మంది ఖాతాదారులున్నారు. అందులో 3 కోట్ల మంది నెలవారీ వేతనం రూ.15 వేలుగా ఉంది. వీరు పన్ను పరిధిలోకి రారని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. అధికమొత్తంలో వేతనం అందుకుంటున్న 70 లక్షల మంది ప్రైవేట్ రంగ ఉద్యోగులపైన మాత్రమే ఈ పన్ను ప్రభావం ఉంటుందని ఆర్థిక మంత్రి వివరణ ఇస్తున్నారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్) సొమ్ము ఉపసంహరణపైన ఈ పన్ను వర్తించదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఆర్థిక శాఖ విడుదల చేసిన స్టేట్‌మెంట్‌లో మాత్రం వడ్డీపైనే పన్ను విధిస్తారని ఎక్కడా స్పష్టతనివ్వలేదు. ఈపీఎఫ్ సొమ్ము ఉపసంహరణపై పన్ను విధింపుపై పలు వర్గాల నుంచి వ్యతిరేకత వస్తున్నదని, కేవలం వడ్డీపైనే వర్తింపజేయాలన్న పరిశీలిస్తున్నామని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని ఆ ప్రకటన సారాంశం. కోట్లాది మంది కార్మికులకు సంబంధించిన ఈ అంశంలో ఇంత అస్పష్టత ఎందుకో అర్థం కావడం లేదు. ప్రైవేట్ రంగ ఉద్యోగులు కూడా రిటైర్మెంట్ తర్వాత సొమ్మును ఉపసంహరించుకున్న సమయంలో 60 శాతాన్ని యాన్యుటీ స్కీమ్‌లలో మదుపు చేసే విధంగా ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కూడా ఆర్థిక మంత్రి చెబుతున్నారు."

భవిష్యనిధికి చిల్లు!

సాధారణ బడ్జెట్ వ్యవసాయ రంగానికి అసాధారణ రీతిలో సాయపడుతున్నదని ఒకవైపు అందరూ సంతోషపడుతున్న సమయంలో కార్మికులు దాచుకునే భవిష్యనిధి (పిఎఫ్) వడ్డీపై విధించిన ఆదాయపు పన్నును తొలగించాలని కోరుతున్న కోరిక నెరవేరేలా కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఉద్యోగ సంఘాలకు ఎవరికీ మింగుడుపడటం లేదు. కార్మికులకు వ్యతిరేకమైన ఈ నిర్ణయంపై బిజెపికి అనుబంధంగా పని చేసే భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్)తో సహా అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయినా ఈ నిర్ణయంపై కేంద్రం వెనక్కు తగ్గకపోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. గత కొద్ది కాలంగా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్రపడిన ఎన్‌డిఏ ప్రభుత్వం కేవలం ఈ ఒక్క నిర్ణయంతో ఇప్పుడు కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా అపప్రదను నెత్తికెత్తుకున్నది. ఉద్యోగులు ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును ఉపసంహరించుకునే సమయంలో ఆ మొత్తంపై పన్ను విధించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రెండేళ్ల క్రితమే వెల్లడించారు. ఆ క్షణం నుంచే కార్మికులలో కలకలం ప్రారంభమైంది. పదవి విరమణ చేసిన తర్వాత కార్మికులకు, ఇతర ఉద్యోగులకు ఆసరాగా ఉండే పిఎఫ్‌పై ఆదాయపు పన్ను విధించడం అన్యాయమనే అభిప్రాయమే వ్యక్తం అవుతున్నది. ఈ అంశంపై ఆర్థిక మంత్రి సంగతి ఏమో కానీ మిగిలిన అందరిలో మాత్రం ఎన్నో అనుమానాలు దోబూచులాడుతున్నాయి. ఉపసంహరించుకున్న పిఎఫ్ మొత్తానికి ఆదాయపు పన్ను ఉండదని కేవలం వడ్డీ వరకూ మాత్రమే ఉంటుందని ఆర్థిక మంత్రి చెబుతున్నా దానిపై మార్గదర్శకాలు వెలువడలేదు. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ తర్వాత భవిష్యనిధిలో జమ అయ్యే ప్రావిడెంట్ ఫండ్‌పై వచ్చే వడ్డీకే ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుందని ఇప్పుడు అంటున్నారు.

దేశవ్యాప్తంగా ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) పథకంలో దాదాపు నాలుగు కోట్ల మంది ఖాతాదారులున్నారు. అందులో 3 కోట్ల మంది నెలవారీ వేతనం రూ.15 వేలుగా ఉంది. వీరు పన్ను పరిధిలోకి రారని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. అధికమొత్తంలో వేతనం అందుకుంటున్న 70 లక్షల మంది ప్రైవేట్ రంగ ఉద్యోగులపైన మాత్రమే ఈ పన్ను ప్రభావం ఉంటుందని ఆర్థిక మంత్రి వివరణ ఇస్తున్నారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్) సొమ్ము ఉపసంహరణపైన ఈ పన్ను వర్తించదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఆర్థిక శాఖ విడుదల చేసిన స్టేట్‌మెంట్‌లో మాత్రం వడ్డీపైనే పన్ను విధిస్తారని ఎక్కడా స్పష్టతనివ్వలేదు. ఈపీఎఫ్ సొమ్ము ఉపసంహరణపై పన్ను విధింపుపై పలు వర్గాల నుంచి వ్యతిరేకత వస్తున్నదని, కేవలం వడ్డీపైనే వర్తింపజేయాలన్న పరిశీలిస్తున్నామని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని ఆ ప్రకటన సారాంశం. కోట్లాది మంది కార్మికులకు సంబంధించిన ఈ అంశంలో ఇంత అస్పష్టత ఎందుకో అర్థం కావడం లేదు. ప్రైవేట్ రంగ ఉద్యోగులు కూడా రిటైర్మెంట్ తర్వాత సొమ్మును ఉపసంహరించుకున్న సమయంలో 60 శాతాన్ని యాన్యుటీ స్కీమ్‌లలో మదుపు చేసే విధంగా ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కూడా ఆర్థిక మంత్రి చెబుతున్నారు. ఎందుకంటే పీఎఫ్ ఉపసంహరణ సొమ్ము నుంచి 60 శాతాన్ని యాన్యుటీ పథకాల్లో పెట్టుబడులు పెట్టినవారికి ట్యాక్స్ వర్తించదని, అలాంటప్పుడు మొత్తం సొమ్ముకు పన్ను మినహాయింపు లభించినట్లవుతుందని ఆర్థిక శాఖ అంటున్నది. అసలు ఆదాయపు పన్ను అంటేనే అదో పద్మవ్యూహం. దానికి తోడు ఆర్థికశాఖకే ఈ విషయం మీద స్పష్టత లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈ సందేహాలన్నింటినీ తీర్చేందుకు ఇప్పుడు ప్రభుత్వమే ఆర్థిక బిల్లుకు ఓ సవరణ చేపట్టనున్నట్లు సమాచారం! సామాన్య ప్రజలు ఇప్పటికే ఆదాయపు పన్ను అంటే భయపడిపోతున్నారు. రిటైర్మెంట్ సమయంలో భవిష్యనిధి ద్వారా లభించే డబ్బులో 40 శాతం మీద ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనగానే మధ్యతరగతి ప్రజలంతా సంతోషించారు. కానీ భవిష్య నిధిలోని 60 శాతం మీద ఆదాయపు పన్నుని విధిస్తామన్న విషయాన్ని ఆర్థికమంత్రి చెప్పడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జీవిత కాలపు కష్టార్జితాన్ని తమకు దక్కకుండా చేస్తున్నారని కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు.

తన ప్రతిపాదనను సరిగా అర్థం చేసుకోలేదని, నిర్లక్ష్య పూర్వక ఖర్చులను తగ్గించడానికే పన్ను ప్రతిపాదన చేశామని ఆర్థిక మంత్రి చెబుతున్నారు. పిఎఫ్ నుంచి ఉపసంహరించే మొత్తం 60 శాతం కావచ్చు లేదా 80 శాతం కావచ్చు. దానిపై ఆదాయపు పన్ను వేసే అధికారం సర్కారుకు ఎలా ఉంటుందని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. 30 సంవత్సరాల పాటు ఉద్యోగులు, కార్మికులు నిరంతరాయంగా చేసిన శ్రమఫలం ఈ మొత్తం. దీనిలో ప్రభుత్వ ప్రమేయం ఉండదు. పదవి విరమణ చేసిన తర్వాత జీతభత్యాలు రావు కాబట్టి పిఎఫ్ నుంచి వచ్చే డబ్బు పైనే అందరూ ఆధారపడి జీవిస్తారు. వృద్ధాప్యంలో తమ పిల్లలు చూసినా చూడకపోయినా పిఎఫ్ డబ్బు ఆసరాగా ఉంటుందనే భావన ఉద్యోగులకు, కార్మికులకు మనసులో ఉంటుంది. అలాంటి కష్టార్జితంపై ఆదాయపు పన్ను చెల్లించాలంటే ఎంతో బాధ కలుగుతుంది.

తాము దాచి పెట్టుకున్న మొత్తం ఆదాయంగా పరిగణించి దానిపై పన్ను వేయడమే కార్మికులకు, ఉద్యోగులకు అర్థం కావడం లేదు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ విత్‌డ్రా చేసుకున్నప్పుడు ఆ మొత్తంపై వచ్చే వడ్డీకి పన్ను చెల్లించాలన్న నిర్ణయం దేశంలో బీమారంగాన్ని ప్రోత్సహించేందుకేనని ఆర్థికమంత్రి ఇప్పుడు అంటున్నారు. ఉద్యోగి తన ఈపిఎఫ్ మొత్తాన్ని వసూలు చేసుకున్నప్పుడు 60శాతం నిధులపై వచ్చే వడ్డీపై పన్ను విధిస్తామని, ఆ మొత్తాన్ని బీమా పథకాల్లో పెట్టుబడి పెడితే పన్ను ఉండదని ఆయన వివరించారు. విత్‌డ్రా చేసిన మొత్తాన్ని యాన్యుటీ పెన్షన్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్లయితే పూర్తి పన్ను మినహాయింపు ఉంటుందట. పిఎఫ్‌ను తీసుకునేదే అప్పటి వరకూ చేసిన అప్పులను తీర్చుకోవడానికో లేక సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోవడానికో ఖర్చు చేయడానికి లేదా పిల్లల పెళ్లికో ఉపయోగించాల్సిన డబ్బులను ఆ అవసరాలకు కాకుండా మళ్లీ బీమా పథకాల్లో పెట్టుబడులు ఎలా పెడతారో ఆర్థిక మంత్రికే తెలియాలి. కేంద్ర బడ్జెట్ వల్ల సామాన్య ప్రజలకు, వేతన జీవులకు పెద్దగా ఒరిగిందేమీ లేదని అనుకుంటున్న సమయంలో కార్మికులకు, ఉద్యోగుల అభీష్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అందరిని బాధిస్తున్నది.

అవిశ్వాసంపై ఒకే బాటలో టిడిపి, వైసీపీ

ఎం.రామ్ గోపాల్ – హైదరాబాద్

- ఇరు పార్టీల అవిశ్వాసాలకు పెరుగుతున్న మద్దతు
- మా బాటలోనే బాబును నడిచేలా చేసామన్న వైసీపి
- జగన్‌ను నమ్మలేకే సొంత అవిశ్వాసం పెట్టామన్న టిడిపి
- సభ సరిలేదంటూ తప్పించుకునే యత్నంలో బిజెపి
- ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు దిశగా విపక్షాల యత్నాలు



(నిన్నటి తరువాయి)

ఏది ఏమైనా కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం వేదికగా చంద్రబాబు, జగన్ ఒకే బాటలో నడుస్తున్నారు. ముందుగా ఇందులో జగన్ మోహన్ రెడ్డి.. నో కాన్ఫిడెన్స్ మోషన్ మీరు పెట్టినా నే మద్దతిస్తా..నేను పెట్టినా మీరు మద్దతు ఇవ్వండి అంటూ పిలుపు ఇవ్వడమే కీలకం.ఇక అక్కడ్నుంచి వైఎస్సార్సీపీ ఎంపిలు ఎక్కడా తగ్గకుండా స్పీకర్ కార్యాలయానికి నోటీసు అందించడంతో ఓ అంకం పూర్తంది. ఆ తర్వాత చంద్రబాబు కూడా అదే లైన్లో ముందుకు వెళ్లడంతో ఈ ఇద్దరూ చేతులు కలిపినట్లైంది.. ఈ రెండు పార్టీల నోటీసులలో ఎవరిది స్పీకర్ చర్చకు స్వీకరించినా ఇంకొకరు మద్దతు ఇవ్వడం ఖాయం. దీంతో మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి అధికారపక్షం, ప్రతిపక్షం కలిసి ఒక అంశంపై పోరాడినట్లవుతోంది. అది కూడా రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశంపైనే కావడంతో జనరల్ ఆడియెన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు పార్టీల కార్యకర్తలు ఎవరికి వారే క్రెడిట్ కోసం ఆరాటపడవచ్చు.. ఐతే టిడిపి, వైఎస్సార్సీపీ

ఇస్తోన్న ఈ సంకేతం కేంద్రంలోని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినట్లే..ఎందుకంటే ఇప్పటిదాకా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ప్రాంతీయపార్టీలు పోరాడిన దాఖలాలు ఈ మధ్యకాలంలో ఏపీలో లేవ్. టిడిపికి బిజెపి హైకమాండ్ కాకపోయినా..ఎన్డీఏలో భాగంగా ఉండటంతో అది కుదరలేదు. ఇప్పుడు ఎన్డీఏ నుంచి కూడా బైటికి రావడంతో టిడిపికి స్వేచ్ఛగా ప్రవర్తించే వీలు దక్కింది. మరోవైపు అసలు అవిశ్వాస తీర్మానంతో ఏమొస్తుంది ఎందుకు ఈ పనికిమాలిన ఆలోచన అన్న నోటితోనే చంద్రబాబునాయుడు స్వయంగా నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టించిన, పెట్టే పరిస్థితిలోకి నెట్టిన క్రెడిట్ మాత్రం వైఎస్సార్సీపీదే. ఇక ఇప్పుడు మోడీ ఏం చేయబోతున్నాడన్నదే కీలకంగా మారింది. ఎందుకంటే ఈ నోటీసులపై చర్చకు స్వీకరించినా..ఓటింగ్ జరిగినా బిజెపి ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏం లేదు. అనూహ్యంగా అవిశ్వాసానికి మద్దతు దొరికి ప్రభుత్వం పడిపోయినా...ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చే పరిస్థితి లేదు ఎందుకంటే కనీసం ఆర్నెల్లు అందుకు గడువు కావాలి. అంటే 2018 సెప్టెంబర్ అవుతుంది. దాదావుగా బిజెపి ఈ సమయంలోనే ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉందంటారు. కాబట్టి ఏతావాతా బిజెపికి నష్టం లేదు. బిజెపి ముందున్న మరో మార్గం. ఇక్కడ స్పీకర్ ఈ నోటీసులను అబయన్స్‌లో ఉంచేసి సభని వాయిదా వేయవచ్చు.

ఇక అప్పుడు అవిశ్వాసమనే అంశం మరో ఆర్నెల్లవరకూ మూలనపడినట్లే.. అప్పుడైనా చర్చకి స్వీకరించినా ముందు చెప్పుకున్న పరిస్థితే ఉత్పన్నమవుతుంది. అవిశ్వాస తీర్మానం వ్యవహారం తేలిన తర్వాత ఇక ఎంపిల రాజీనా మాలంటూ వైఎస్సార్సీపీ పొలిటికల్‌గా కూడా ప్రెజర్ పెంచే ప్రయత్నం చేస్తోంది.. సాంకేతికంగా ఎలాంటి నష్టం ఉండదు కానీ..పొలిటికల్‌గా మాత్రం లాభం పొందేందుకు జగన్ పార్టీ ముందు ఉంటుందని టాక్ నడుస్తోంది. ఇక తప్పని స్థితిలో టిడిపి ఎంపిలు కూడ రాజీనామా చేయాల్సి రావచ్చు. ఎందుకంటే పవన్ కల్యాణ్ దూకుడు పెంచాడు. మాటలతో బాబుని చీకాకు పెట్టించడంతో,. అసెంబ్లీలో కూడా చంద్రబాబు అసహనం వ్యక్తం చేయడం చూడొచ్చు..అందుకే ఇప్పుడు అవిశ్వాసతీర్మానంపై ఒక రకంగా దేశం అంతా చర్చ జరుగుతుందనడంలో సందేహం లేదు

నిజానికి వైసిపి ప్రతిపాదించిన అవిశ్వాసానికి మద్దతు పలుకుతుందని చంద్రబాబు చేసిన ప్రకటనతో కొంతమంది మంత్రులు కాసింత అసంతృప్తి వ్యక్తం చేయటంతో పాటు అవిశ్వాసం మాటున జగన్ ప్రయోజనాలు అందుకోవటంతో పాటు ఆక్రెడిట్ జగన్ వెళ్తుందనే అభిప్రాయం వ్యక్తం చేయటంతో ప్రకటించిన కొద్ది సేపటికే వెతుక్కుని వెనక్కి తగ్గారు. చంద్రబాబు ఆదేశాలతో సోమవారం అవిశ్వాసానికి సిద్ధమవుతోంది తెలుగుదేశం పార్టీ. అవిశ్వాస తీర్మానంపై ఇతర పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలని ప్రారంభించిన చంద్రబాబుతో ఇప్పటికే బిజెపియేతర పార్టీలకు చెందిన నేతలందరూ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లో బిజెపికి పెద్ద ఝులక్ ఇచ్చిన సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్ చంద్రబాబుకు ఫోన్ చేసి మాట్లాడగా ఎంఐఎం అధ్యక్షుడు, ఆ పార్టీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ టీడీపీ ఎంపీల అవిశ్వాస నోటీసుపై సంతకం చేయటం మరో విషేషం. టీడీపీ అవిశ్వాసం పై 57 మంది ఎంపీలు సంతకాలు పెట్టారని తప్పించుకునే అవకాశం కేంద్రానికి లేదని తెలుగుదేశం వర్గాలు చెపుతున్నాయి. గత రెండు నెలలుగా అవిశ్వాసం అంటూ తిరిగిన నేతలు పీఎంవో చుట్టూ తిరుగుతున్న విషయాన్ని గమనించే వైసిపి అవిశ్వాసానికి మద్దతు ఇవ్వదలుచుకోలేదని స్పష్టంగా కనిపిస్తోందన్నది తెలుగుదేశం వాదన.

మరోవైపు వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి వివిధ ప్రాంతీయ పార్టీలతో ఫెడరల్ ఫ్రంట్‌కు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వం వహించే అవకాశాలున్నాయంటూ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. కూటమి అంటూ ఏర్పడితే చంద్రబాబు తప్ప సారథ్యం వహించగల నాయకుడు మరొకరు లేరని, గతంలోనూ ఇలాంటి కూటమిని విజయవంతంగా నిర్వాహించారని గుర్తుచేస్తున్నారు. ఈ పరిణామాల క్రమంలో తెలుగుదేశం పార్టీ అవిశ్వాసం సభలో ఎంతవరకు చర్చకొస్తుందన్నది వేచి చూడాలి.

చరిత్రలో ఈరోజు

మార్చి 20

జననాలు

1915: చిర్రావూరి లక్ష్మీనరసయ్య, తెలంగాణా పోరాటయోధుడు,

1966: అల్కా యాగ్నిక్, భారత గాయకురాలు

మరణాలు

1351: ముహమ్మద్ బిన్ తుగ్లక్, ఢిల్లీ సుల్తాను

1726: సర్ ఐజాక్ న్యూటన్, ప్రముఖ శాస్త్రవేత్త.

1891: బహుజనపల్లి సీతారామాచార్యులు, తెలుగు రచయిత.

2008: శోభన్ బాబు, తెలుగు సినీ నటుడు.

2010: గిరిజాప్రసాద్ కొయిరాలా, నేపాల్ మాజీ ప్రధానమంత్రి.

2017: గడ్డం గంగారెడ్డి రాజకీయ నాయకుడు

తుగ్లక్


ముహమ్మద్ ఫక్రుద్దీన్ జునా ఖాన్గా పిలువబడే ముహమ్మద్ బిన్ తుగ్లక్ ఢిల్లీ సుల్తాను, 1325– 1351ల మధ్య పరిపాలించాడు. గియాసుద్దీన్ తుగ్లక్ జ్యేష్ఠకుమారుడు. తండ్రి మరణాంతం, 1325లో ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించాడు. తుగ్లక్, ఓ మహా పండితుడు, విద్వాంసుడు. ఇతనికి తర్కము, తత్వము, గణితము, ఖగోళ, భౌతిక శాస్త్రంలలో మంచి ప్రవేశముండేది. ఇస్లామీయ లిపీ కళాకృతులు క్షుణ్ణంగా తెలిసినవాడు. వైద్యము, మాండలికాలలో మంచి పరిజ్ఞానం, నైవుణ్యం ఉండేది. తుగ్లక్ ఆశ్చర్యజనక 'సకలకళా వల్లభాన్ని' కలిగివుండేవాడు. మధ్యయుగంలో ప్రగాఢముద్రవేయగలిగిన వ్యక్తిత్వాన్ని కలిగి వున్నాడు. దూరదృాష్టి, ఆలోచనాపరుడు, రాబోయే యుగాలు మరియు తరాల గూర్చి ఆలోచించగలిగే శక్తినీ గలిగినవాడు.

శోభన్‌బాబు



శోభన్ బాబుగా ప్రసిద్ధుడైన ఉప్పు శోభనా చలపతిరావు (జనవరి 14, 1937–మార్చి 20, 2008) విస్తృతంగా ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొన్న తెలుగు సినిమా కథానాయకుడు. అధికంగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో రాణించాడు. తన చలన చిత్ర జీవితంలో ముఖ్యంగా ప్రేమ కథలలో అతను ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించి ఆంధ్రుల అందాల నటుడిగా తెలుగువారి మదిలో నిలిచిపోయారు. వీరాభిమన్యు చిత్రంలో హీరోగా అభిమన్యుడి పాత్రలో తన నటనా చాతు ర్యాన్ని చాటిచెప్పాడు. పొట్టి ప్లీడరు విజయవంతమైంది. బి.ఎన్.రెడ్డి తీసిన బంగారు పంజరం విమర్శకుల మన్ననలను పొందింది. 1969లో విడుదలయిన మనుషులు మారాలి సిల్వర్ జూబిలీ చిత్రం శోభన్‌బాబు నటజీవితంలో మైలురాయి. ఆ చిత్రంతో హీరోగా శోభన్ బాబు స్థిరపడ్డాడని చెప్పవచ్చు.

సర్ ఐజాక్ న్యూటన్



సర్ ఐజాక్ న్యూటన్ (జనవరి 4, 1643–మార్చి 31, 1727) ఒక ఆంగ్లేయ భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఒక సిద్ధాంత కర్త మరియు తత్వవేత్త కూడా. ఈప్రపంచంలో అందరి కంటే గొప్ప శాస్త్రజ్ఞుడని కొనియాడదగినవాడు. అందువలననే ఆధునిక ప్రపంచం న్యూటన్ సైన్సు పితామహుడిగా గౌరవస్తుంది. 1687లో ప్రచురితమైన ఆయన శాస్త్ర గ్రంథం సైన్సు చరిత్రలో అత్యంత ముఖ్యమైన రచన. ఈ గ్రంథంలో గురుత్వాకర్షణ శక్తి గురించి, న్యూటన్ ప్రతిపాదించిన మూడు గమన నియమాల గురించి ప్రస్తావించాడు. తరువాతి మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్‌కూ ఈ గ్రంథమే వునాది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాల మీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించాడు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ మరియు గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపాడు. దీంతో సూర్య కేంద్రక సిద్ధాంతంపై పూర్తిగా అనుమానం తొలిగిపోవడమే కాకుండా ఆధునిక సైన్సు అభివృద్ధి కొత్త వుంతలు తొక్కింది.

ఉగాది వచ్చేసింది



ఉగాదులు
మారినా,యుగాంతమొచ్చినా,
హస్తిన మత్త కోయిలది అదే పాట
సరికొత్త ట్యూన్ లో పాత పాట.
అరిచి గీపెట్టినా
ఆంధ్రులు తెలుగు నాట,
మరిచిపోవల్సిందేనట ప్రత్యేక
హోదా మాట.
మన్మథ ఉగాది లగాయితు
మురిపించు హోదా
నేటికీ మిగిలె..
ఊరించు మరీచిక గా.
తెలుగుతల్లి తల్లడిల్ల,
చూసి చలించదే కొత్త ఢిల్లీ.
విభజన హక్కులెల్ల,హుళక్కి కాగా,
తెలుగోళ్ల వృద్ధి వెనక్కి పోగా.
హేవళంబి ని నెట్టి,
ముందుకొచ్చినట్టి,
ఓ విళంబీ,
నీకు స్వాగతంబు, సుస్వాగతంబు
తెలుగు జాతి స్వావలంబు సాధింప
నీవైనా
వూనుకొమ్ము.ఆశీస్సులిమ్ము.

–డా. డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

ఆధునిక యుగాది


ఓ నూతన వసంతమా
నీకు భూలోక జాడ లేదని
దిగులు చెందుతుంటివా...
ఈ జనులు చేసే కాలుష్యానికి
ప్రాణాలు త్యజించి బలైపోతివా...
కోయిలమ్మ రాగాలు
శోకగీతలైయ్యాయి...
లేత కొమ్మల చిగురులు
తనువు చాలించాయి...
పంటలు కరువు కోరలలో
చిక్కుకున్నాయి...
నవ యుగానికి ఆది అయిన
నిన్ను మరువము సుమా..!!
లోగిళ్ళకు రంగవళ్ళుల స్టికర్లు అద్ది
ఉగాది పచ్చడి అరువు తెచ్చి
ప్లాస్టిక్ తోరణాలు అలంకరించి
బేకరిలో ఫాస్ట్ ఫుడ్ భుజించి
సెల్లుఫోనులో...ఫేస్ బుక్ లో
శుభాకాంక్షలు తెలిపి..!!
టివిలో పంచాంగ శ్రవణం విని
దైవ దర్శనం ఇంటర్నెట్‌లో చేసుకొని
అంగరంగ వైభంగా పండుగ
సంబరాలు అంబరానికి
ఎగిసేలా చేసుకుంటాము..!!
కొత్త సంస్కృతినే భావితరానికిస్తాము
ఇప్పుడైనా కొన ఊపిరితో ఉన్నావు
ఇకపై మా బిడ్డలు నీకు చితి పేర్చి
శాశ్వత సమాధి చేస్తారులే
దిగులు పడకు నీవు
యుగానికి ఆది అయినా
యుగంతానికి చేర్చుతాములే..!!

– అఖిలాశ, బెంగుళూరు

అన్నపూర్ణకు అన్యాయమేనా?

- టిడిపిని చీల్చి అధికారంలోకి రావాలనుకున్న బిజెపి
- అటు జనసేనలో పాటు జగన్‌తోనూ జతకు సై
- రాజకీయ ప్రయోజనాల కోసం ఆంధ్రాకు అన్యాయం
- ముద్రగడతోను చర్చోపచర్చలు చేస్తున్న కమలనాథులు
- మిగిలింది ప్రధాని ఇచ్చిన పిడికెడు మట్టి, కుండడు నీళ్లే

పచ్చల రాజేష్ – 8331823086



కేంద్రంలో అధికారంలోకి వచ్చింది ఆంధ్ర రాష్ట్రానికి మొదలు సహాయ నిరాకరణ. ఆరంభమైంది హోదాకు మంగళం పాడారు. ప్యాకేజీ ప్రకటించారు. ముందు ఏదోకటి కావాలి అన్న ఆత్రుతలో ప్యాకేజీ కి జై కొట్టినా అది ప్రకటనలకే పరిమితం అవ్వడంతో పాటు లేనిపోని కొర్రీలు ఏమి చేయాలో తెలియక పూర్తి డిఫెన్స్‌లో పడిచంద్రబాబు సర్కారు పోయింది దీంతో తమ మంత్రులను రాజీనామా చేయించి ఆత్మ రక్షణలో నుండి బయటపడింది టీడీపీ. ఈ నాలుగేళ్ల కాలంలో కొన్ని అంశాలు పూర్తిగా గెలుపోటములను ప్రభావితం చేసేవిగా ప్రత్యేక హోదా, పోలవరం, అసెంబ్లీసీట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీలతో పాటు ప్రత్యేక రైల్వే జోన్ మారాయి. ఈ అంశాలలో ఏ ఒక్కటి జరిగినా ఆ క్రెడిట్ దక్కించుకొని మరలా అధికారం చేపట్టే అవకాశం తెలుగు దేశంకి ఉంది. ప్రత్యే క హోదాతో వచ్చే పరిశ్రమల రాయితీలు, పన్ను మినహాయింపులు తప్పిస్తే సాధారణ ప్రజానీకంకు ఒరిగే ప్రయోజనం చెప్పకుండా మాయాజాలం చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. పరిశ్రమలు నెలకొల్పితు ఉపాది అవకాశాలుంటాయని పూర్తి స్థాయిలో వివరించటంఒలేదు. ఆంధ్ర ప్రదేశ్ జీవనాడిగా పోలవరంని ఒక దశలో ప్రభుత్వం దీనిని పూర్తి చేసి అదే ప్రచారాస్త్రంగా ఎన్నికలకు టిడిని వెళ్ళాలని భావించింది. అలాగే ప్రత్యేక ప్యాకేజీ ఇది కూడా జీఎస్టీలా ఒక కొరకరాని కొయ్యలా తయారయ్యింది ఇక సీట్ల పెంపు పూర్తిగా రాజకీయమైన అంశం కావటంతో విభజన చట్టంలో ఇది కూడా ఉంది నెరవేర్చండి అంటూ అధికార పార్టీ వారు డిమాండ్ చేస్తుంటే , పార్టీ ఫిరాయింపులనుప్రోత్సహించడానికి సీట్ల పెంపు అడుగుతున్నారని ప్రతిపక్షం ఆరోపణ.

తెలుగు రాష్ట్రాల్లో విభజన తర్వాత అధికార పార్టీలకు ఏర్పడిన రాజకీయ అవకాశం,ప్రత్యర్థులను బలహీనపరిచి అధికారం శాశ్వతం చేసుకోవడం. ఇది సాధ్యం అనుకోవడం మరింత అమాయకత్వం. రాజకీయ పార్టీగా దక్షిణాదిలో అంతగా పలుకుబడి లేని బీజేపీ విభజన తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణాలో అధికారం లోకి రావాలని ఉవ్విలూరుతుంది. దీంతో అధికారంలో ఉన్న వారిని అస్థిరపరచే వ్యూహం అమలు పరుస్తోంది. ఇతర పార్టీలలో అంతర్గత కుమ్ములాటలకు ఆజ్యం పోసి, విపక్ష పార్టీలను చేరదీసి రాజకీయ క్రీనీడ ప్రారంభించింది. ఈ క్రమంలో తెలంగాణలో అనుకున్న తీరుగా వ్యూహం పారక పోవటంతో ఏపీపై దృష్టి పెట్టింది. ఇతర పార్టీల నేతలతో సీట్ల కోసం టిడిపిలో రేగే అసంతృప్తి అనువుగా మార్చుకోనుంది.అలాగే రాజకీయంగా కావుల రిజర్వేషన్, ఎస్సీ ల వర్గీకరణలతో రెండు ప్రధాన సామాజిక వర్గాలను దగ్గర చేసుకోవాలని భావిస్తుంది. ఈ క్రమంలోనే జనసేన అధినేతను పార్టీని బీజేపీతో నడవటంతో పాటు మరోవైపు ముద్రగడతో కూడా చర్చలు చేసినట్టు వార్తలు వస్తున్నాయిజ మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగేట్టేం దుకు ప్రచారం మొదలెట్టింది ప్రతిపక్ష వైసిపి. దీంతో తెలంగాణాతో పాటు ఆంధ్రాలో కూడా టీడీపీ ఉండకూడదన్న ఆలోచనలో ఉందా అనిపిస్తుంది. తాము బలపడాలి అంటే మరో పార్టీ బలహీనపడాలి అనేది బీజేపీకి కూడా తెలిసన రాజకీయం. ఈ రాజకీయ క్రీడలో నష్టపోతుంది రాష్ట్ర ప్రయోజనాలే. ఓటుకి నోటు కోసమని టీడీపీ సాగిలపడుతుంది అంటూ ప్రతిపక్షం , కేసుల మాఫీ కోసం వైసీపీ కేంద్రానికి ఖచ్చితంగా జై కొడుతోంది ఏది ఏమైనా కేంద్రంలో టీడీపీ మంత్రులరాజీనామాతో ఆ పార్టీకి తగినంతసానుకూలత ఏర్పడ్డది. బీజేపీకి ఇక్కడ బలపడే అవకాశం ఎలాగూ లేదు. ఇటీవలే బీజేపీ నాయకులు చెప్పినట్టు వస్తే కొండ పోతే వెంట్రుక వారి విధానం. వారి ఆలోచనలు ఎలా ఉన్నా నష్టపోతుంది మాత్రం ఆంధ్రా ప్రజలే. చివరకు మిగిలింది ప్రధానిచ్చిన నీరు మట్టే. మొండితనం వదిలిపెట్టి మెండుగా మేలు చేస్తే ప్రజలే దండిగా ఆశీర్వదిస్తారని అన్నపూర్ణకి అన్యాయం చేస్తే పూర్తిగా అన్యాయమైపోవటం ఖాయం.

కాలగర్భాన అరవై మంది కవలలు
ఏకరూప కవలలు ఈ ఉగాదులు!
పేరేదైతేనేం తీరుమాత్రం మారదు
దారేదైతేనేం ఊరుమాత్రం చేర్చదు!!
అదే ఆరంభం అదే శుభం ప్రతి ఉగాదిది
అదే ఆశావహం పదేపదే విషాద భరితం
ప్రతి ఏడాదిదిదుర్భిక్షం రాటుదేలినా
అవే ఆరు రుచులు
దౌర్భాగ్యం రాజ్యమేలినా అవే ఆరు ఋతువులు
కొన ఊపిరి ఆశల సంజీవినీలు పంచాంగాలు
ఉరుకుల పరుగుల వికాసానికి
ఉసూరుమనిపించే గ్రహచారాలు
శ్రుతి తప్పిన పికాలు ఎప్పుడూ బకరాలు
వంధ్యత్వం తో ఫలాలు కాదుకదా
చివురులు సైతం నోచని
మావి మోడు జీవితాలు
కవుల కవితల్లో మాత్రమే కాపురముండే
మల్లెల వెన్నెల హాయిదనాలు
పీడా పోయిన హేవళంబి
చొరబడిన విలంబి
కత్తిపోయి డోలువచ్చె
ఢాంఢాంఢాం కదా తంబి
అగణిత అతులిత రూప రహిత
కాలం ఓ ఇంద్రజాలం
కాలెండర్ తిప్పితేనే
మారిపోతుందా అండపిండ బ్రహ్మాండం!!
అటు చూస్తే డిజిటలిండియా
ఇటు చూస్తే గోల్డెన్ తెలంగాణ సందడయా
ఊరించేవే కదా ఊహలు
ఉత్సుకత రేపేవే కదా గుప్తనిధులు

ఆనంద నాంది–ప్రతి ఉగాది

పాజిటివ్ థింకింగ్ ఎప్పటికీ కింగ్
కనుచూపు మేర లో లేదుగా హంగ్
ఉగాది జీవితానికి ఎప్పుడు ఓ మంచి
ఉదాహరణం
చేదు వగరు కారం అలవాటైనవేగా బ్రతుకున
ప్రతి క్షణం
విననట్టు నటించే వాడికి
పట్టనట్టు ప్రవర్తించే వాడికి
శంఖమూదినా వినికిడి అవిటే
తలపుల్లో సైతం తలుపులు వేసుకుంటే
ట్రంపెట్ మ్రోగించినా
ఢంకా భజాయించినా
ఒకటే
అయినా ఇంటిని పెంటలా వదిలేసి
పెంటపై తోటలు పెంచితే
రోగం ముదరదా మరి
ఒంటిని మురికి గుంట చేసి
డీసెంటు సెంటు లెన్ని జల్లితే నేం
కంపు పెంపుకాదా ఓరి వారి
దూరపుకొండల నునువులు
అందాల చిత్తరువులు
దాహం తీర్చని తావులు
ఎండమావులు
ఎదుగుతున్న అభ్యుదయానికి
ఇరుగుపొరుగుల దిష్టికళ్ళు
ఈర్ష్యా అసూయల
కుళ్ళు నిండిన
పక్కలో బళ్ళెంగాళ్ళు
ఎక్కుపెట్టిన ఇంద్ర ధనుస్సు
నీ ఏకలవ్య తుల్య మనస్సు
సాకారం చేస్తే భావి భారత్ రుచస్సు
నిన్న ఎన్నడూ తిరిగిరాని సత్యం
రేవు ఎప్పుడూ చేరుకోని స్వర్గం
నేడు పిడికిట చిక్కిన స్వప్నం
చేజార్చకు ఏమరుపాటుగా గుప్పిటి
ఆణిముత్యం!
నీ అడుగడుగూ కావాలి ఒక ఆనంద నృత్యం!!

– గొల్లపెల్లి రాంకిషన్ (రాఖీ), హైదరాబాద్



త్వరలోనే కోరిన వెంటనే మొబైల్ నెట్‌వర్క్ మార్చుకునే అవకాశం


న్యూఢిల్లీ: మొబైల్ నంబర్ పోర్టబులిటీ (ఎంఎన్ పీ)... ఒక నెట్ వర్క్ పట్ల సంతృప్తిగా లేకపోయినా, మరో నెట్ వర్క్ లో ఆకర్షణీయమైన ఆఫర్లున్నా అదే నంబర్ తో కస్టమర్లు మారిపోయేందుకు వీలు కల్పించే సాధనం. ఇందుకు కస్టమర్ ముందుగా పోర్ట్ అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి మొబైల్ నంబర్ టైప్ చేసి 1900 కు ఎస్ఎంఎస్ చేస్తే ఓ కోడ్ వస్తుంది. ఆ కోడ్ ను ఇవ్వడం ద్వారా మరో నెట్ వర్క్ కు మారిపోవచ్చు. ఇందుకు ఏడు రోజులు గరిష్టంగా తీసుకునే వ్యవధి. కానీ, ఇది చాలా ఎక్కువన్న విమర్శలు, ఫిర్యాదులు టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ దృష్టికి వచ్చాయి. దీంతో ఈ వ్యవధిని తగ్గించే చర్యలు మొదలు పెట్టింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా మొబైల్ నంబర్ పోర్టబులిటీ అన్నది గంటల వ్యవధిలోనే పూర్తయిపోతుంది. మన దగ్గర ఏడు రోజులుగా ఉండడంతో దీన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించాలన్నది ట్రాయ్ యోచన. దీనిపై సంప్రదింపుల పత్రాన్ని ఈ నెల చివరిలోగా విడుదల చేయనున్నట్టు ట్రాయ్ చైర్మన్ ఆర్ఎస్ శర్మ తెలిపారు. అలాగే, ఈ ప్రక్రియను సులభంగా మార్చనున్నట్టు చెప్పారు. సమీక్షలో భాగంగా ఎంఎన్ పీని వేగతరం చేయడంపై టెలికం కంపెనీల అభిప్రాయాలను కూడా ట్రాయ్ పరిగణనలోకి తీసుకోనుంది.



19-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	33,818.22	ఆరంభం	10,215.15
గరిష్ఠం	34,067.24	గరిష్ఠం	10,223.20
కనిష్ఠం	33,731.63	కనిష్ఠం	10,081.15
ముగింపు	**32,923.12**	ముగింపు	**10,094.25**
మార్పు (పా)	-252.88	మార్పు (పా)	-100.90
మార్పు (శా)	-1.51	మార్పు (శా)	-1.00

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,560.97	-103.22	-0.97
S&P BSE SENSEX Next 50	32,576.22	-556.40	-1.68
S&P BSE 100	10,465.66	-114.25	-1.08
S&P BSE Bharat 22 Index	3,462.99	-18.74	-0.54

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VAKRANGEE	260.45	+12.30	+4.96
NLCINDIA	95.05	+3.05	+3.32
GET&D	396.80	+12.30	+3.20
BOMDYEING	267.60	+6.50	+2.49
WABCOINDIA	7474.10	+155.85	+2.13

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
TATASTEELPP	138.60	-15.40	-10.00
FCONSUMER	54.45	-4.65	-7.87
CENTRALBK	77.25	-6.25	-7.49
IDBI	73.15	-5.80	-7.35
INTELLECT	170.85	-13.45	-7.30

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HEG	3374.60	105.55	315650
KOTAKBANK	1051.35	79.98	759251
GRAPHITE	796.90	71.91	903149
IDBI	73.15	62.87	8150545
TATASTEEL	575.05	60.50	1040011

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	65.0375	యూరో	79.7750
యన్	61.5000	పౌండ్	90.5582

మరో కుంభకోణం

రూ. 4 వేల కోట్లు ఎగ్గొట్టిన పీఏఎల్

● బాధితుల్లో యాక్సిస్ సహా 22 బ్యాంకులు ● పారేఖ అల్యూమినిక్స్ పై కేసు నమోదు ● ముగ్గురు డైరెక్టర్ల అరెస్ట్ ● చీటింగ్, నమ్మక ద్రోహం సెక్షన్ల కింద కేసు

న్యూఢిల్లీ: మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. యాక్సిస్ బ్యాంకును రూ. 4 వేల కోట్ల మేరకు మోసం చేశారన్న ఆరోపణలపై పారేఖ్ అల్యూమినిక్స్ లిమిటెడ్ (పీఏఎల్)కు చెందిన ముగ్గురు డైరెక్టర్లను ముంబై పోలీసులు అరెస్ట్ చేశారు. పీఏఎల్ కు చెందిన భవర్ లాల్ భండారీ, ప్రేమాల్ గోరగాంధీ, కమలేష్ కనుంగో అనే ముగ్గురిపై చీటింగ్, ఫోర్జరీ, నమ్మక ద్రోహం వంటి సెక్షన్ల కింద కేసులు పెట్టామని తెలిపారు. యాక్సిస్ బ్యాంకు అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారించామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మొత్తం 20 బ్యాంకుల నుంచి పీఏఎల్ రుణాలు తీసుకుందని, 2011లో యాక్సిస్ బ్యాంకు ఫోర్ట్ శాఖ నుంచి ఎల్సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను తీసుకుందని తెలుస్తోంది. ఇందుకోసం బోర్డు సమావేశాల్లో తప్పుడు మినిట్స్ నమోదు చేశారని అధికారులు తేల్చారు. కాగా, ఇప్పటికే పీఏఎల్ పై ఎస్బీఐ, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్ తదితరాలు ఇచ్చిన ఫిర్యాదులపై సీబీఐ విచారణ జరువుతూ ఉంది. నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ లో సైతం ఓ కేసు నడుస్తోంది. కాగా, యాక్సిస్ సహా మూడు బ్యాంకుల నుంచి రూ. 125 కోట్ల షార్ట్ టర్మ్ రుణాలను తీసుకున్న



పీఏఎల్ తొలుత వాటిని సక్రమంగా చెల్లించి, నమ్మకాన్ని పెంచుకుందని, ఆపై నిధుల స్వాహా ప్రారంభమైందని అధికారులు తెలిపారు. తప్పుడు మార్గాల్లో ఎల్సీలు తీసుకున్నారని, తమకు అవసరమైన రా మెటీరియల్ తో పాటు యంత్ర పరికరాలు కొంటామని చెప్పిన సంస్థ, తీసుకున్న రుణాలను సొంతానికి వాడుకుందని తెలిపారు. కాగా, మొత్తం 22 బ్యాంకుల నుంచి పీఏఎల్ రుణాలను పొందిందని తెలుస్తోంది. మూడు షెల్ కంపెనీలను భాగ్యోదయ్ ఫెర్రో అలాయిస్, భూమికా ఫాయిల్స్, భూషణ్ ఫాయిల్స్ పేరిట రిజిస్టర్ చేయించి, ఆ కంపెనీలకు నిధులను తరలించారని విచారణలో వెల్లడైంది.

హైదరాబాదీలకు కొత్త కష్టం

క్యాబ్‌లు దొరకక అవస్థలు

● దేశవ్యాప్తంగా ఓలా, ఉబెర్ డ్రైవర్ల సమ్మె ● డిమాండ్లను పరిష్కరించాలని నిరసన ● క్యాబ్ లు దొరకక ప్రజల ఇబ్బందులు

హైదరాబాద్: తమ డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఓలా, ఉబెర్ వంటి యాప్ ఆధారిత టాక్సీ డ్రైవర్లు దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో సమ్మెకు దిగడంతో నిత్యమూ క్యాబ్ లను ఆశ్రయించి తమ గమ్యస్థానాలకు చేరే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ లో క్యాబ్ లకు తీవ్ర కొరత ఏర్పడగా, చిన్న చిన్న క్యాబ్ సంస్థలకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. హైదరాబాద్ సహా న్యూఢిల్లీ, ముంబై, పుణె, బెంగళూరు తదితర నగరాల్లో క్యాబ్ డ్రైవర్లు సమ్మెకు దిగారు. తమ చెల్లింపు విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

తాము రూ. 7 లక్షల వరకూ పెట్టుబడి పెట్టి క్యాబ్ లను ఓలా, ఉబెర్ వంటి సంస్థల్లో రిజిస్టర్ చేసుకుంటే, నెలకు లక్షన్నర రూపాయల వరకూ ఆదాయం వస్తుందని మోసపు మాటలు చెప్పారని,



ప్రస్తుతం దానిలో సగం కూడా తమకు రావడం లేదని డ్రైవర్ల సంఘం నేత సంజయ్ నాయక్ ఆరోపించారు. కంపెనీ అధీనంలోని కార్లకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని, డ్రైవర్ యజమానిగా ఉన్న కార్లకు బుకింగ్స్ ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. లోన్ గ్యారెంటీ లెటర్లు ఇవ్వడం లేదని, ముద్రా స్కీమ్ ఉన్నప్పటికీ దాన్ని తాము వినియోగించుకోలేకున్నామని తెలిపిన ఆయన, తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఓలా, ఉబెర్ యాజమాన్యాలు దిగిరాకుంటే, సమ్మెను ఉధ్ధృతం చేస్తామని హెచ్చరించారు.

వివో బ్రాండ్ అంబాసిడర్‌గా అమీర్‌ఖాన్



న్యూఢిల్లీ: చైనాకు చెందిన మొబైల్స్ తయారీదారు వివో తన స్మార్ట్‌ఫోన్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్‌ను నియమించుకుంది. ఈ విషయంపై అమీర్‌ఖాన్ ఇప్పటికే తమ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారని వివో ఇండియా తన ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ ద్వారా తెలియజేసింది. దీంతో వచ్చే వారం విడుదల కానున్న వివో వీ9 స్మార్ట్‌ఫోన్‌తోపాటు భవిష్యత్‌లో విడుదల కానున్న అన్ని వివో ఉత్పత్తులకు అమీర్‌ఖాన్ ప్రచారకర్తగా ఉంటారని, త్వరలో ఓ కొత్త టీవీ యాడ్‌లోనూ అమీర్ నటిస్తారని వివో పేర్కొంది. రెండేళ్ల కాలానికి గాను బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌తో తాము కుదుర్చుకున్న ఒప్పందం గత నెల కిందటే ముగిసిందని, అందుకే ఆయన స్థానంలో అమీర్‌ఖాన్‌ను తమ ఫోన్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్లు వివో ఇండియా సీఎంవో కెన్నీ జెంగ్ తెలిపారు. వివో ఉత్పత్తుల ప్రచారానికి అమీర్‌ఖాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని, ఇది తమ కస్టమర్ బేస్‌ను మరింత పెంచుతుందని కెన్నీ జెంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

డిజిటల్ ప్రింటింగ్ అగ్రగామిగా జెరాక్స్

న్యూఢిల్లీ: ప్రింటింగ్ టెక్నాలజీలో అగ్రగామిగా కొనసాగుతున్న జెరాక్స్ డిజిటల్ ప్రింటింగ్‌లోనూ అగ్రగామిగా ఉండేందుకు ప్రయత్నిస్తోంది. వినియోగదారులకు మరిన్ని సేవలు అందించే దిశగా జెరాక్స్ కృషి చేస్తోంది. ఈ సందర్భంగా జెరాక్స్ ఇండియా చానల్స్ అండ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూటర్ ఆపరేషన్స్ టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజగోపాలన్ మాట్లాడుతూ జెరాక్స్ సంస్థ డిజిటల్ ప్రింటింగ్ విభాగంలో అగ్రగామిగా ఉండేందుకు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటోంది. ప్రస్తుతం వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తోంది. దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా కొనసాగుతోంది. అలాగే వినియోదారుల వ్యాపారశరళికి అనుగుణంగా అనునిత్యం సేవలు అందించేందుకు జెరాక్స్ ప్రయత్నిస్తుందని తెలిపారు.

నాసా స్పేస్ కాంటెస్ట్‌లో శ్రీచైతన్య ప్రతిభ

హైదరాబాద్: అమెరికాలోని నాసా స్పేస్ సొసైటీ, నాసా ఏమ్స్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థులు 2018 సంవత్సరానికి గాను ప్రపంచంలోనే అత్యధికంగా రికార్డులు నెలకొల్పారు. మొత్తం 334 మంది విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అవార్డులు దక్కించుకున్నాయి. దీంతో శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాయి. ఫలితంగా వరుసగా ఐదవ రోజు కూడా శ్రీచైతన్య ఈ ఘనతను సాధించిందని శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన 334 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎస్ రావు అభినందించారు.

ఆన్‌లైన్‌లో ఆధార్ అవాస్తవం

● మేరా ఆధార్, మేరీ పెహచాన్ అని ఇంటర్నెట్లో సెర్చ్ చేస్తే పీడీఎఫ్ రూపంలో పొందొచ్చని వార్తలు ● అందులో నిజం లేదని తేల్చి చెప్పిన ఉడాయ్ ● వ్యక్తిగత సమాచారాన్ని ఆన్లైన్ ద్వారా వెల్లడించాలనుకుంటే జరభద్రం

న్యూఢిల్లీ: అన్నింటికీ ఆధార్ తప్పనిసరి అవుతోన్న నేపథ్యంలో డూప్లికేట్ ఆధార్ కోసం ఇంటర్నెట్ను ఆశ్రయించే వారు పెరిగిపోతున్నారు. అయితే, మేరా ఆధార్, మేరీ పెహచాన్ అని ఇంటర్నెట్లో సెర్చ్ చేస్తే పీడీఎఫ్ రూపంలో ఆధార్ను పొందవచ్చంటూ వార్తలు వస్తున్నాయి. దీనిపై భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) స్పందించి, ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. అలాగే, ఆధార్ నెంబర్, ఇతర వ్యక్తిగత సమాచారం ఆన్లైన్ ద్వారా ఇతరులకు వెల్లడించే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించింది. ఇంతవరకు తమ డేటాబేస్ నుంచి ఒక్కరి ఆధార్ కార్డు వివరాలు కూడా బయటకు వెళ్లలేదని కూడా వివరణ ఇచ్చింది. ఎవరైనా అనధికారికంగా ఆధార్ కార్డుదారుల సమాచారాన్ని ఇంటర్నెట్లో పెడితే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని తెలిపింది.



హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల గ్రామంలో హీరో మోటోకార్ప్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో హీరో సీఎస్ఆర్ హెడ్ విజయ్ సేథి తదితరులు

స్పెల్ బీ ఛాపియన్‌గా శ్రీజ మల్లిపూడి



హైదరాబాద్: ప్రముఖ ఐటీసీకి చెందిన ఇండియాలో నంబర్ వన్ బ్రాండ్ బుక్ క్లాస్‌మేట్, రేడియో మిర్చిలు సంయుక్తంగా స్పెల్ బీ సీజన్ 10 ను నిర్వహించాయి. ఈ పోటీలో విజయవాడలోని నారాయణ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్‌కు చెందిన శ్రీజ మల్లిపూడి విజేతగా నిలిచినట్లు బాలీవుడ్ నటి సోహా అలీఖాన్ ప్రకటించారు. అలాగే ఈ పోటీలో ఫస్ట్ రన్నరప్‌గా బెంగళూరు లోని రేయాన్ ఇంటర్నేషనల్ స్కూలుకు చెందిన ప్రీతం నిలిచారు. దేశవ్యాప్తంగా ఈ పోటీని నిర్వహించగా వేలమంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం వెయ్యి పాఠశాలలకు చెందిన 3 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా నేషనల్ ఫైనల్స్ పోటీ కార్యక్రమాన్ని డిస్కవరీ చానల్, డిస్కవరీ కిడ్స్, డిస్కవరీ తమిళ్ చానళ్లు ప్రసారం చేశాయి.

సంచలనం సృష్టించిన జియోలైఫ్



హైదరాబాద్: చైనాలోని షాంగైలో ఇటీవల నిర్వహించిన అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన సీఏసీ-18లో భారతదేశానికి చెందిన జియోలైఫ్ అగ్రిటెక్ ఇండియా సంచలనం సష్టించింది. సులభంగా నీటిలో కరిగే ఎరువులతో పాటుగా సేంద్రీయ, నానో సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎరువులను ఆ ప్రదర్శనలో జియోలైఫ్ ప్రదర్శించింది. జియోలైఫ్ స్టాల్స్‌కు విచ్చేసిన ప్రతి ఒక్కరూ పర్యావరణానికి పెద్దగా హాని చేయకుండా అత్యధిక దిగుబడులను సాధించడంలో జియో లైఫ్ ఉత్పత్తుల పనితీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా జియోలైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ లహోటీ మాట్లాడుతూ సాధారణంగా చైనా నుంచి రసాయన ఎరువులను దిగుమతి చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే కొరియా, యూరోప్ దేశాలకు ఎన్‌పికె12:12:12, ఇతర సేంద్రీయ ఉత్పత్తులను జియోలైఫ్‌ఎగుమతి చేస్తూ అభివద్ధిపథంలో దూసుకుపోతుంది. నీటిలో సులభంగా కరిగిపోయేసేంద్రీయఎరువులనుఎగుమతి చేస్తోన్న ఏకైక సంస్థగా జియోలైఫ్ అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిందన్నారు.

పియర్‌సన్ డేటా ఇంజినీరింగ్ అనలైటిక్స్

హైదరాబాద్: ప్రపంచపు లెర్నింగ్ కంపెనీ పియర్‌సన్, భారతదేశంలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా నేర్చుకునే సదుపాయాలను కల్పిస్తున్న అగ్రగామి సంస్థ ఎఫ్ఐసిఇ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో ఇంటెలిజెన్స్ అండ్ డేటా ఇంజినీరింగ్ అనలైటిక్స్ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చామని ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులు ప్రపంచంలోని అగ్రగామి సంస్థల నుంచి నాణ్యత కలిగిన విద్యా సమాచారాన్ని అందుకుంటారు. ఐడియా ప్రోగ్రామ్‌ను పియర్‌సన్ ముయు ఎఫ్ఐసిఇలతో పాటు, ఇడిఎక్స్ కోర్సులను కొలంబియా విశ్వవిద్యాలయం, అడిలైడ్ విశ్వవిద్యాలయం మైక్రోసాఫ్ట్‌లు సంయుక్తంగా రూపొందించాయి. ఎఫ్ఐసిఇ ఎడ్యుకేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేశ్ సింగ్ మాట్లాడుతూ పియర్‌సన్ భాగస్వామ్య సంస్థలతో కలిసి భారతీయ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు.

పర్యావరణ హితమే ధ్యేయంగా టయోటా కిర్లోస్కర్



న్యూఢిల్లీ: ప్రముఖ టయోటా కిర్లోస్కర్ మోటార్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ భాగస్వామ్యంతో ఢిల్లీలో పర్యావరణానికి హానికారకం కాని వాహనాల రూపకల్పనపై సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి బాబుల్ సుప్రియో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశం స్థిరమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. అయితే పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యావరణానికి హాని కలగని విధానాలతో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉంది. దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులు ఈ కృషికి సహకారం అందించాలన్నారు.

పుస్తక ప్రచురణకు అమెజాన్ అవకాశం

బెంగళూరు: అమెజాన్ కిండ్లే తొలిసారిగా వర్డ్స్‌వర్తీ పేరిట రచయితలకు తమ పుస్తకాలను ప్రచురించుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని అందుకోవాలనుకునే రచయితలు తమ కంటెంట్‌ను కేడీపీ డాట్ అమెజాన్ డాట్ కామ్‌లో పొందుపరచుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌లో అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉంచనన్నట్లు అమెజాన్ తెలిపింది. కిండ్లే యాప్ ద్వారా ఐ ఫోన్, ఐపాడ్, ఆండ్రాయిడ్ ఫోన్, టాబ్లెట్స్ మొదలైనవాటిలో ఈ బుక్స్‌ను వీక్షించవచ్చని అమెజాన్ తెలిపింది. కిండ్లేలో రచయితలు పుస్తకాలను ప్రచురించడం ద్వారా 70శాతం రాయల్టీని పొందే అవకాశం కల్పిస్తోంది.

గృహోపకరణాలు, ఫర్నిచర్ నెట్‌వర్క్ రెట్టింపు: అమజాన్ డాట్ ఇన్ తాజాగా మరో 6 స్పెషలైజ్డ్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు (ఎఫ్‌సీలు)ను కోయంబత్తూర్, పూనె, లక్నో, గుర్‌గావ్, ముంబై, భోపాల్‌లో ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించింది. వీటితో పాటుగా 25 అదనపు డెలివరీ స్టేషన్లను ప్రత్యేకంగా పెద్ద గృహోకరణాలు, ఫర్నిచర్ అవసరాలను



తీర్చడానికి ఏర్పాటుచేయబోతోంది. ఈ ఆవిష్కరణతో అమజాన్ డాట్ ఇన్‌కు ఇప్పుడు 15 ఎఫ్‌సీల ప్రత్యేకమైన నెట్‌వర్క్ 1.3 మిలియన్ చదరపు అడుగులతో విస్తరించడంతో పాటుగా 5 మిలియన్ క్యూబిక్ ఫీట్ స్టోరేజీ ప్రదేశం, 60 డెలివరీ స్టేషన్లు ప్రత్యేకంగా 400 నగరాల్లోని వినియోగదారుల అవసరాలను తీర్చనున్నాయి. వేసవి సీజన్‌లోవినియోగదారులునుంచి పెద్ద గృహోపకరణాలకు డిమాండ్ పెరుగుతుంది. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్‌కండీషనర్లు, ఎయిర్‌కూలర్లు, వాషింగ్‌మెషీన్లకు డిమాండ్ భారీగా ఉంటుందని అమెజాన్ తెలిపింది.

ముజిక్ 247ను ఆవిష్కరించిన అమెజాన్ ప్రైమ్ మ్యూజిక్: ముంబై: అమెజాన్ ప్రైమ్ మ్యూజిక్ తాజాగా ముజిక్ 247 పేరిట యాడ్ ఫ్రీ స్ట్రీమింగ్ సర్వీస్‌ను ఆవిష్కరించింది. ఈ విభాగంలో తాజాగా విడుదలైన వేలకొలదీ పాటలను సంగీత ప్రియులకు అందించనుంది. ఈ సందర్భంగా అమెజాన్ మ్యూజిక్ డైరెక్టర్ సాహస్ మల్హోత్రా మాట్లాడుతూ తాజాగా మేను ముజిక్ 247 ను ఆవిష్కరించడం ఆనందంగా భావిస్తున్నాం. అలాగే ఈ నూతన విభాగంలో మలయాళం, తమిళ సౌండ్‌ట్రాక్‌లను వినియోగదారులు అమెజ్ ప్రైమ్ మ్యూజిక్ ద్వారా శ్రోతలు వినవచ్చు. దీనికి వినియోగదారులు అదనంగా ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

'పతంజలి'కి మహారాష్ట్ర సీఎం సతీమణి ప్రచారం

● మహిళల నిరసనలు ● సోలాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి ● పతంజలి ఉత్పత్తులను ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని ప్రశంస ● ఉత్పత్తుల విక్రయం ద్వారా వస్తున్న రాబడి దేశానికి ఉపయోగపడుతోందని వెల్లడి ● ఎస్‌హెచ్‌జీఎస్‌లకు ఎందుకు మార్కెట్ కల్పించలేదో చెప్పాలంటూ ఎన్‌సీపీ మహిళా కార్యకర్తల డిమాండ్

న్యూఢిల్లీ: 'పతంజలి' ఆయుర్వేద ఉత్పత్తులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృత ఫడ్నవీస్ ప్రచారం చేయడంతో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) మహిళా విభాగం కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. యోగా గురు రామ్ దేవ్ బాబాకి చెందిన పతంజలి ఆయుర్వేద్ కంపెనీ తయారు చేసిన ఉత్పత్తుల ప్రచారం కోసం సోలాపూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అదే సమయంలో మహిళా స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీఎస్) తయారు చేస్తున్న వస్తువులకు మార్కెట్ కల్పించకుండా పతంజలి ఉత్పత్తులకు ఎందుకు కల్పిస్తున్నారంటూ వేదికకు వెలుపల ఎన్‌సీపీ



కార్యకర్తలు డిమాండ్ చేశారు.

కార్యక్రమానికి అంతరాయమేర్పడకుండా వారిని అరెస్టు చేసి తర్వాత ఎలాంటి కేసులు నమోదు చేయకుండా విడుదల చేశామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత ఫడ్నవీస్ మాట్లాడుతూ....పతంజలి ఉత్పత్తులను ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారని, వాటి అమ్మకాల ద్వారా వస్తున్న రాబడి దేశానికి ఉపయోగపడుతోందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ నటి, లోక్‌సభ ఎంపీ హేమమాలిని కూడా హాజరయ్యారు.

కేసీఆర్, మమతల భేటీపై జాతీయ మీడియా ఆసక్తి

కోల్‌కతా: జాతీయ స్థాయిలో తృతీయ కూటమిని ఏర్పాటు చేసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా మారతామని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్, నేడు కోల్ కతా వెళ్లి పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీతో చర్చలు జరపనున్న వేళ, ఏం జరుగుతుందన్న విషయంపై జాతీయ మీడియా ఆసక్తిని చూపుతోంది. ఈ ఉదయం 11 గంటల తరువాత బేగంపేట విమానాశ్రయం నుంచి స్పెషల్ ఫ్లయిట్ లో కేసీఆర్ కోల్ కతాకు పయనం కానుండగా, మధ్యాహ్నం 2 గంటల తరువాత దాదావు మూడు గంటల పాటు కోల్ కతా సెక్రటేరియేట్ లో కేసీఆర్, మమతల మధ్య భేటీ జరగనుంది.

కేసీఆర్ తో పాటు ఎంపీలు కవిత, జితేందర్ రెడ్డి తదితరులు కోల్ కతాకు వెళ్లనున్నారు. కోల్ కతాకు చేరుకున్న సీఎంఓ అధికారులు, కోల్ కతా ఎయిర్ పోర్టు నుంచి సెక్రటేరియేట్ వరకూ కేసీఆర్ ను తీసుకెళ్లే కాన్వాయ్‌ని సిద్ధం చేసి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దాదా వు అన్ని జాతీయ మీడియా సంస్థలూ ఈ భేటీని ప్రత్యే కంగా కవర్ చేసేందుకు కోల్ కతాలో ఏర్పాట్లు చేసుకున్నాయి. పలు తెలుగు టీవీ చానళ్లు కోల్ కతా సెక్రటేరియేట్ ముందు ఇప్పటికే ఓబీ వ్యాన్ లను సిద్ధం చేసుకుని, రిపోర్టర్లను మోహరించాయి.



కోమటిరెడ్డి, సంపత్‌కు హైకోర్టులో ఊరట

- ఆరు వారాలపాటు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వొద్దు
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశం
- సంఘటన దృశ్యాల సీడీని సీల్డ్ కవర్‌లో అందజేయండీ
- అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశం
- తదుపరి విచారణకు ఈ నెల 26 కు వాయిదా

హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్‌కుమార్ శాసన సభ్యత్వం రద్దు వ్యవహారంపై తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టులో విచారణ పూర్తయింది. ఈ ఉదయం నుంచి విచారించిన ఉన్నత న్యాయస్థానం 6 వారాల వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వొద్దని ఈసీని ఆదేశించింది. నల్గొండ, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికకు ఇప్పుడే నోటిఫికేషన్ ఇవ్వొద్దని స్పష్టంచేసింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనల దృశ్యాలకు సంబంధించిన సీడీని ఈ నెల 22లోగా సీల్డ్ కవర్‌లో సమర్పించాలని అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది. అసెంబ్లీ కార్యదర్శి, శాసనసభ వ్యవహారాల శాఖ తర పున అడ్వకేట్ జనరల్ ప్రకాశ్‌రెడ్డి వాదనలు విన్పించారు. గవర్నర్ ప్రసంగం సభా వ్యవహారాల శాఖ కిందకే వస్తుందని ఏజీ వాదించారు. సభా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించినప్పుడు సభ్యత్వం రద్దుచేసే అధికారం అసెంబ్లీకి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గతంలో సుప్రీం కోర్టు, పలు హైకోర్టులు అసెంబ్లీ అధికారాలను తేల్చి చెప్పాయని ఆయన వాదించారు. సభ్యుల అనుచిత ప్రవర్తన ఆధారంగానే అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి తమ వద్ద ఉన్న దృశ్యాలను సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ఎమ్మెల్యేల శాసనసభ్యత్వం రద్దుపై ఈ రోజు ఉదయం హైకోర్టులో విచారణ జరగగా, ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. శాసన మండలి చైర్మన్ కె. స్వామిగౌడ్ కంటి గాయానికి కారణమంటూ కాంగ్రెస్ శాసన సభ్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌ల శాసన సభ్యత్వాలను రద్దు చేస్తూ తెలంగాణ శాసన సభ సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రతిపక్ష నాయకుడు జానారెడ్డి సహా 11 మంది కాంగ్రెస్ శాసన సభ్యులను ప్రస్తుత సభాకాలం ముగిసేవరకు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.



అవిశ్వాసంపై చర్చించకుండా
పారిపోతున్న ఎన్డీయే



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అవిశ్వాస తీర్మానంపై చర్చించకుండా ఎన్డీయే ప్రభుత్వం పారిపోతుందని టీడీపీ ఎంపీలు ఆరోపించారు. అన్నాడీఎంకే, టీఆర్ఎస్ ఎంపీలతో కేంద్రం మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుందని ఆరోపించారు. అవిశ్వాస తీర్మానంపై చర్చించేవరకు స్పీకర్‌కు నోటీసులు ఇస్తామని టీడీపీ ఎంపీలు స్పష్టం చేశారు. ఏపీ ప్రజల గొంతు నొక్కేలా కేంద్రం వ్యవహరిస్తోందని టీడీపీ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున సోమవారం మరో అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చినట్లు ఎంపీ తోట నరసింహం వెల్లడించారు. చర్చకు స్పీకర్ సుమిత్రా మహాజన్ అనుమతించే సమయంలో అన్నాడీఎంకే, టీఆర్ఎస్ సభ్యులు వారి సమస్యలపై ఆందోళన చేయడంతో ఇవాళ కూడా అవిశ్వాస తీర్మానం నోటీసును రద్దు చేశారని అన్నారు. అవిశ్వాసంపై సభాపతి ప్రకటనకు ముందే హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లేచి నో కాన్ఫిడెన్స్ మోషన్‌పై చర్చ జరిగితే అందుకు తాము సిద్ధమని ఆయన ప్రకటించారు. ఆ తర్వాత స్పీకర్ తమ అవిశ్వాస తీర్మానం చదివారని, అంటే రాజకీయంగా ఒక ప్లాన్ ప్రకారం చేస్తున్న విధానంలా కనబడిందని ఎంపీ వ్యాఖ్యానించారు. నిబంధనల ప్రకారం స్పీకర్ ప్రకటన చేసిన తర్వాత హోంమంత్రి మాట్లాడాలని, కానీ సభాపతి ప్రకటన చేయకముందే రాజ్‌నాథ్ మాట్లాడడంలో రాజకీయం ఏంటో తమకు తెలియదని తోట నరసింహం అన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే వరకూ స్పీకర్‌కు నోటీసులు ఇస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సభను కంట్రోల్‌లో పెట్టలేదా? అవిశ్వాసంపై చర్చ జరగాలని, సభ్యులు సహకరించాలని కోరలేరా? అంటూ ఆయన విమర్శించారు.



రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రుల ఆగ్రహం

న్యూఢిల్లీ: బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని, అలాగే, ప్రస్తుత ప్రభుత్వం అంచనాలకు అనుగుణంగా పని చేయడం లేదని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈ రోజు ఢిల్లీలో రెండో రోజు కొనసాగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రులు మండిపడ్డారు. రాహుల్ గాంధీ సొంత దేశాన్ని ద్వేషించడం ఆశ్చర్యం కలిగిస్తోందని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో భారత్ ర్యాంకు మెరుగు పడిందని ప్రపంచ బ్యాంకు చెబుతుంటే, రాహుల్ గాంధీ ఆ నివేదికను కొట్టిపారేస్తున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ ఓటమి నైరాశ్యం తోనే రాహుల్ ఇలా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో గతంలో ఎమర్జెన్సీ విధించారని, సిక్కులపై హింసను ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అమిత్ షాపై వచ్చిన ఆరోపణలను కోర్టు ఇప్పటికే కొట్టవేసిందని తెలిపారు. రాహుల్ గాంధీ నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్పై విడుదలయ్యారని విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

ప్రతి పేదకు సొంతిల్లు

తాకట్టు పెట్టారని, ఈ నాలుగేళ్లు ఆయన డ్రామాలాడారని అలాంటి వ్యక్తులను క్షమించొద్దంటూ వ్యాఖ్యానించారు. అబద్దాలు చెప్పే వాళ్లను, మోసాలు చేసేవాళ్లను బంగాళాఖాతంలో కలపాలని, అప్పుడే చెడిపోయిన రాజకీయ వ్యవస్థలో మార్పు వస్తుందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు.

తాము అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడు, రైతులు ముఖాల్లో నవ్వులు చూడాలన్న ఉద్దేశంతో నవరత్నాలకు రూపకల్పన చేశామన్నారు. దేశం మొత్తం మీద 40 లక్షల ఇళ్లు కడితే ఉమ్మడి ఏపీ రాష్ట్రాల్లో దాదానె 48 లక్షల ఇళ్లు కట్టించిన ఘనత వైఎస్ఆర్ సొంతం. గ్రామాలలో సొంతిల్లు లేని వాళ్లు లేకుండా చూడాలన్నదే వైఎస్ఆర్ పాలన లక్ష్యమని, నేడు దాన్ని తాను నిజం చేసేందుకు కృషి చేస్తానన్నారు. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు. నాన్న వైఎస్ఆర్ పేదవాడి కోసం ఒక అడుగు ముందుకేస్తే తాను రెండు అడుగులు ముందుకేస్తానన్నారు. ఏపీ 13 జిల్లాలో 24 లక్షల ఇళ్లు వైఎస్ఆర్ కట్టించారు. తాను కనీసం మరోలక్ష ఇళ్లు ఎక్కువ కట్టించి పేదవాడి సొంతింటి కల తీరుస్తానని హామీ ఇచ్చారు. ఆ కట్టించిన ఇళ్లను అక్కాచెల్లెమ్మల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయిస్తాను. అవసరమైతే ఆ ఇళ్లు బ్యాంకుల్లో తాకట్టుపెడితే పావలా వడ్డీకే రుణాలు ఇప్పిస్తానని అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇచ్చారు. అవ్వాతాతలకిచ్చే పెన్షన్ వయసును 65 నుంచి 60 ఏళ్లకు తగ్గిస్తాం. వారికిచ్చే పెన్షన్లను రూ.2 వేలు చేస్తాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 45 ఏళ్లకే రూ.2 వేల పెన్షన్‌ను అందించి వారికి ఆసరాగా ఉంటామన్నారు. చంద్రబాబు పాలనలో కాంట్రాక్టర్ల రేట్లు తప్పా.. అవ్వాతాతల పెన్షన్ మాత్రం పెరడగం లేదని ఎద్దేవా చేశారు. రూ.87, 612 కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలన్నీ మాఫీ కావాలంటే తాను సీఎం కావాలన్నారు బాబు. కానీ టీడీపీ అధికారంలోకొచ్చి నాలుగేళ్ల గడిచింది. ఆ రుణాలు మాఫీ చేయకపోగా, బ్యాంకుల నుంచి నోటీసులు పంపిస్తున్నారు. ఆ రుణమాఫీ కథ ఏమైందీ చంద్రబాబు అని నిలదీశారు. గత పాలకులు, ప్రభుత్వాలు బ్యాంకుల వద్ద నుంచి రైతులకు రుణాలు ఇచ్చేవి. ఆపై ఆ నగదును బ్యాంకులకు ప్రభుత్వాలు చెల్లించేవి. వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాల్సింది పోయి చంద్రబాబు బ్యాంకుల ద్వారా రైతులకు నోటీసులు పంపిస్తున్నారు. సరిహద్దు కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల్లో లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలు గమనిస్తే ఏపీలో 6-7 రూపాయలు ఎక్కువగా వసూలు చేసి రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నారు. కరెంట్ బిల్లులు షాక్ కొడుతున్నాయి. గతంలో ప్రతి ఇంటికీ రూ. 50, రూ.100 అలా వచ్చేవి. కానీ గత నాలుగేళ్ల నుంచి రూ.500, రూ. 1000 బిల్లు రావడం చంద్రబాబు ఘనత. అప్పాపురం ఛానెల్‌కు చంద్రగ్రహణం పట్టింది. దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ఆర్ హయాంలో 65 కోట్ల రుణాలు మంజూరు చేయగా 10 శాతం పనులు పూర్తయ్యాయి. చాలా కాలం నుంచి నీటి డిమాండ్ ఉన్నా చంద్రబాబు పట్టించుకోలేదు. సాగర్ నుంచి పెదనందిపాడుకు బ్రాంచి కెనాలు మనకు వస్తుంది. కాకుమాను, గుంటూరు ఛానల్ కింద 30 వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉన్నా, ఏ విధంగా ప్రభుత్వం చర్య తీసుకోలేదు. ముంపు గ్రామాలను పట్టించుకోలేదు. 98 గ్రామాల్లో 80 శాతం గ్రామాల్లో తాగునీటికి కటకట ఉంది. ప్రకాశం రైతన్నలు అడుగుతున్నా వారికి సాగునీటి గురించి కనీసం ఆలోచించే పరిస్థిలో రాష్ట్ర పాలకులు లేరు.



దళారీలకు నాయకుడు చంద్రబాబు

రాష్ట్రమంతటా రైతులు ఇబ్బందులు పడుతున్నా, చంద్రబాబు చూస్తు కూర్చున్నారే తప్పా ఏ పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు. వరి సాగుకు ఖర్చు 1900 అని ప్రభుత్వమే చెబుతున్నా, మద్దతు ధర మాత్రం రూ. 1600 ఉంది. మిర్చి పంట ఉత్పత్తికి 7-8 వేలు అవుతుంది. మిర్చి అమ్ముకోలేక రైతులు ధర్నాలు చేస్తుంటే వారి బాధలను చూడలేక స్వయంగా తానే వచ్చి ఇక్కడి మిర్చియార్డులో దీక్ష చేయాల్సి వచ్చింది. మొక్కజొన్నకు కనీస మద్దతు ధర కేవలం 1100 ఉందని, కంది పంట ఉత్పత్తి రూ. 5600 అయితే కనీసం మద్దతు ధర 5400 అయితే కనీసం రూ.4000 కు కొనే దిక్కులేదు. దళారీలకు సాక్షాత్తూ సీఎం చంద్రబాబే నాయకుడు కావడం మన దౌర్భాగ్యం. మీతో తీసుకున్న వ్యవసాయ ఉత్పత్తులను ప్యాకింగ్ చేసి ఎన్నోరెట్ల అధికర ధరలకు చంద్రబాబు అమ్ముకోవడం నిజం కాదా అని చంద్రబాబును ప్రశ్నించారు.


మిత్రధర్మాన్ని విస్మరించారు
బీజేపీపై ఎస్‌బీఎస్పీ ఆగ్రహం

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీపై మరో మిత్రపక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది. మిత్ర ధర్మానికి ఆ పార్టీ నీళ్లొదిలిందని ఆరోపించింది. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక విషయంలో తమను మాటమాత్రమైనా సంప్రదించలేదని ఉత్తరప్రదేశ్‌లోని సుహెల్దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్‌బీఎస్పీ) అధినేత ఓంప్రకాశ్ రాజ్‌భార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజా ఆరోపణల నేపథ్యంలో ఈనెల 23న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో ఎస్‌బీఎస్పీ ఎవరికి మద్దతు ఇస్తుందన్న విషయం ఆసక్తికరంగా మారింది. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా 8 స్థానాలు బీజేపీకి ఏకగ్రీవం అయ్యే అవకాశాలున్నాయి. 9వ స్థానాన్ని కూడా గెలుచుకునేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ఇందుకోసం బీజేపీకి 37 ఓట్లు అవసరం కాగా, మిత్రపక్షమైన ఎస్‌బీఎస్పీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలతో కలిపి బీజేపీకి 28 మంది సభ్యుల మద్దతు ఉంది. ఇతర పార్టీల సభ్యులు కూడా తమకు మద్దతు ఇస్తారని, దీంతో తొమ్మిదో సీటు కూడా తమదేనని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ తమను సంప్రదించలేదని ఎస్‌బీఎస్పీ అధినేత ఓంప్రకాశ్ రాజ్‌భార్ గుర్రుగా ఉన్నారు. దీంతో బీజేపీకి మద్దతు ఇవ్వాలా? వద్దా? అనే విషయంలో డోలాయమానంలో ఉన్నారు. ప్రస్తుతానికి అయితే ఈ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు అవినీతిపై విచారించాలి

ఎన్నిపాయింట్లు ఇస్తారని ప్రశ్నించగా చంద్రబాబుకు 2.5 మార్కులు, కేసీఆర్‌కు 6 మార్కులు వేస్తానంటూ బదులిచ్చారు. రాష్ట్ర విభజన కారణంగా ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అనేది పెద్ద విషయం కాదని, పేరు ఏదైనా కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందడమే ముఖ్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. సోమవారం ఓ ఆంగ్ల వార్తా ఛానల్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో తమ డిమాండ్లు నెరవేరే వరకూ బీజేపీతో కలిసే అవకాశం లేదని, తాము తమ సొంత దారిలో వెళ్తున్నామంటూ పేర్కొన్నారు. ఎన్నికల సమయానికి కూటమిలో చేరాలా? లేక సొంతంగా పోటీ చేయాలో నిర్ణయిస్తామన్నారు.

ప్రధాని నరేంద్రమోడీ చాలా దగ్గరిగా తెలుసని పవన్ చెప్పారు. కానీ, తన పరిమితులు తనకున్నాయన్నారు. తన వ్యాఖ్యల వెనక బీజేపీ ఉందని టీడీపీ నేతలు మాట్లాడుతున్నారని, ఆశ్చర్యకరంగా గతంలో తన వెనక చంద్రబాబు ఉన్నాడంటూ వైసీపీ అధినేత జగన్ ఆరోపించారని గుర్తు చేశారు. వాస్తవానికి వారిద్దరూ చెప్పేది తప్పు అని, తన వెనక ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. బీజేపీతో తమకు రాజీ కుదిరే అవకాశం లేదని పవన్ స్పష్టం చేశారు. ఏపీ ప్రజలు బీజేపీ తీరుపై చాలా ఆగ్రహంగా ఉన్నారని, వారు ఆ పార్టీని విశ్వసించడం లేదన్నారు. ప్రత్యేక హోదా డిమాండ్ కేవలం భావోద్వేగాలతో ముడిపడినదే కాదని, అవసరం కూడా అని చెప్పారు. బుందేల్‌ఖండ్‌లోని ప్రాంతాల మాదిరిగా ఏపీలోని ఏడు జిల్లాలు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయి. ఈ జిల్లాల్లో పరిస్థితులు చక్కదిద్దాలంటే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాల్సి ఉంది. రాష్ట్రానికి ప్రత్యేకహోదా అనే ట్యాగ్ ఇస్తారా లేదా అనేది ముఖ్యం కాదు. పేరు లేదా స్టేటస్ ముఖ్యం కాదు. కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందడమే అవసరం. మా డిమాండ్లు నెరవేరనంత వరకూ మేము బీజేపీతో రాజీపడం. ప్రస్తుతం మేము సొంత దారిలో వెళ్తున్నాం. ఎన్నికల సమయంలో కూటమి అవసరమా లేక సొంతంగా పోటీ చేయాలా అనేది నిర్ణయిస్తామని చెప్పారు.



కాంగ్రెస్, బీజేపీ వివిధ రాష్ట్రాల్లోని స్థానిక సమస్యలను అర్థం చేసుకోలేకపోయాయని ఆయన చెప్పారు. ఈ కారణంగానే థర్డ్‌ఫ్రంట్ పురుడు పోసుకునే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ప్రాంతీయ పార్టీలు సైతం జాతీయ సమస్యలపై ఆలోచించాలన్నారు. తాను ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశానని, థర్డ్ ఫ్రంట్ గురించి ఆయనకు చెప్పానని చెప్పారు.

పాతకక్షలేవో ఉన్నట్టు అనిపిస్తోంది...

ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు మధ్య పాతకక్షలేవో ఉన్నట్టు అనిపిస్తోందని, వీరిద్దరి మధ్య విభేదాల వల్ల ప్రజలు బాధపడుతున్నారని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఎన్డీఏ భాగస్వామిని ఏం జరుగుతుందో నాకు తెలియదా? కేంద్రం రంగంలోకి దిగి పోలవరంలో ఏం జరుగుతుందో చూడాలి.

నన్ను బీజేపీ నడిపిస్తుందనేది అవాస్తవం అని ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొట్టిపారేశారు. రాష్ట్రంలో అవినీతిపై పలుమార్లు సీఎం చంద్రబాబుతో చెప్పానని, అవినీతి నిర్మూలనకు సీఎం ఎలాంటి చర్యలు తీసుకోలేదని జనసేనాని దుయ్యబట్టారు. రెండు, మూడేళ్లుగా అవినీతి గురించి వింటున్నానని, తొలుత విపక్షాల ఆరోపణలుగా పెద్దగా పట్టించుకోలేదని, టీడీపీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలే ఈ విషయం చెప్పారని ఆయన వెల్లడించారు. కొందరు వ్యక్తుల కనుసన్నల్లోనే వ్యవహారాలన్నినడుస్తున్నాయని, చంద్రబాబుకు కూడా అవినీతి గురించి తెలుసని మరోసారి ఆరోపించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్రం నిర్మించాలని, కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే రాష్ట్రం నిర్మాణం చేపట్టిందని పవన్ విమర్శించారు.

గుజరాత్‌లో వెనుకబడిన
రంగాలివే : నీతి అయోగ్



న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ పాలన లో పారిశ్రామిక, మౌలిక సదుపాయాలు, ఇంధన విభాగాల్లో అభివృద్ధి సాధించిన గుజరాత్, విద్య, ఆరోగ్య రంగాల్లో మాత్రం వెనుకబడిందని నీతి ఆయోగ్ కీలక నివేదికను అందించింది. గాంధీనగర్‌కు వచ్చిన సీఎం విజయ్ రూపానితో చర్చించిన నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్, మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆరోగ్యం, విద్య రంగాలను మెరుగు పరిచేందుకు కేటాయింపులు పెంచాలని సూచించానని, అందుకు విజయ్ రూపానీ అంగీ కారం తెలిపారని అన్నారు. ఈ రెండు విభాగాల్లో పురోగతి సాధించే దిశగా ప్రత్యేక దృష్టి సారించి, కృషి చేయాలని కలెక్టర్లందరికీ ఆదేశాలు ఇచ్చినట్టు తెలి పారు. రాష్ట్ర తీర ప్రాంతంలో ప్రత్యేక సెజ్ లను ఏర్పాటు చేసేందుకు అవస రమైన సాయం చేసేందుకు నిర్ణయించామని అన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను గుజరాత్ లో సక్రమంగా అమలు చేస్తున్నారని, పథకాల లబ్ధి పేదలకు చేరుతోందని రాజీవ్ కుమార్ వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

త్వరలోనే డీఎస్సీ ప్రకటన

19,314 మంది నుంచి ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. వీటిలో 2,604 మంది ఫిర్యాదులు సహేతంగా ఉన్నట్లు గుర్తించామని, పేపర్-1 పరీక్ష రాసిన అభ్యర్థులకు ఐదు మార్కులు, పేపర్-2లో గణితం, సైన్స్ అభ్యర్థులకు ఎనిమిది మార్కులు, సాంఘిక శాస్త్రం పేపర్‌కు మూడు మార్కులు అదనంగా వారికి కేటాయించామని అన్నారు. మొత్తం 4,14,120 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పేపర్-1లో 57.88 శాతం, పేపర్-2లో గణితం, సైన్స్ 37.26 శాతం, సాంఘిక శాస్త్ర 38.22 శాతం, పేపర్-3లో 42.60 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారని వివరించారు. సగటున 25 శాతం అభ్యర్థులు 90 కంటే ఎక్కువ మార్కులు పొందారని, 84 మంది అభ్యర్థుల ఫలితాలను విత్‌హెల్డ్‌లో ఉంచామన్నారు. పది రోజుల్లో వీటిని పరిశీలించి ఆ ఫలితాలు కూడా ప్రకటిస్తామని మంత్రి పేర్కొన్నారు.షాదీ ముబారక్ పథకాలను అక్టోబర్ 2, 2014 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది.

మీ సేవా ద్వారా ధరఖాస్తులు...

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను ఆర్డీవోలు నిర్వహిస్తున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకుగాను మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం తహసీల్దార్లకు, క్షేత్రస్థాయిలో వీఆర్‌ఓలు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేస్తారు. తదనంతరం ఆర్డీవోలు దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులకు దరఖాస్తుల జాబితా చేరుతుంది. శాసనసభ్యులు జాబితా ఆమోదం తెలిపిన అనంతరం ఎమ్మెల్యేల ద్వారా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ ప్రక్రియ జరుగుతుంది.

దోస్తీ బట్టబయలు


వారు ఢిల్లీలో కూర్చుని దొంగాట ఆడుతున్నారని, వారు మీడియాకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. కేంద్ర పెద్దలను పదే పదే కలవడం, పిఎంవోలో విజయసాయిరెడ్డి తిష్టవేయడం, ఇంతకన్నా రుజువులు ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. వీళ్ళ కేసుల కోసం రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతున్నారంటూ వైసీపీ చంద్రబాబు ధ్వజమెత్తారు. ఒక పార్టీతో అవిశ్వాసం పెట్టించడం, మరో పార్టీతో గొడవ చేయించడం ద్వారా సభ వాయిదా వేసుకుని పోవచ్చని కేంద్రం భావిస్తోందని, ఇది లాలూచీ రాజకీయాలకు పరాకాష్ట అని సీఎం చంద్రబాబు అన్నారు. కేంద్రం, ప్రతిపక్షం చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బైక్ ర్యాలీలు నిర్వహించడం, గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి కర పత్రాలు పంచడం వంటివి చేసి కుట్ర రాజకీయాలను ఎండగట్టాలని నాయకులకు చంద్రబాబు దిశానిర్ధేశం చేశారు. ఏపీకి హోదా ఇస్తానని కాంగ్రెస్ కూడా ప్లీనరీలో చెప్పిందని, అటువంటప్పుడు కేంద్రానికి ఉన్న అభ్యంతరం ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీకి జరిగిన అన్యాయంపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని చంద్రబాబు చెప్పారు. ఏపీ హక్కుల కోసం టీడీపీ ఎంపీలు వీరోచితంగా పోరాడుతున్నారన్నారు. ఇది కీలక సమయమని, అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఈ పరిస్థితుల్లో ఎవరూ అధైర్య పడవద్దని చంద్రబాబు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలకు ధైర్యం చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలపై ఏపీ ప్రజల హక్కులపై రాజీపడే ప్రసక్తేలేదని, విభజన చట్టంలోని 19 అంశాలు, పార్లమెంట్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, పొరుగు రాష్ట్రాలతో సమాన స్థాయి వచ్చేదాక కేంద్రం చేయూత ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

పవన్ చేసిన అతిపెద్ద తప్పు అదే...

పవన్ కళ్యాణ్ చేసిన అతిపెద్ద తప్పు మనల్ని తిట్టడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం చేస్తున్న ప్రతీ చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అలాగే బీజేపీ, పవన్, జగన్ చేసే తప్పులన్నీ గమనిస్తున్నారని తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నామని మనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎంపీలతో బాబు అన్నారు. ఏపీ ప్రయోజనాల కోసమే జాతీయ పార్టీల మద్దతు కోరుతున్నామని తెలిపారు.

అవిశ్వాస తీర్మానానికి పట్టుబట్టండి...

డివిజన్ కోరండని ఎంపీలను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సభను వాయిదా వేసినా ఆందోళన యధావిధిగా కొనసాగించాలని స్పష్టం చేశారు. బీజేపీతో వైసీపీ కుమ్మక్కైందని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. జాతీయ మీడియాలో మన అంశంపై విపరీతంగా చర్చ జరుగుతోందని తెలిపారు. బీజేపీతో విడిపోయాక స్టాక్ మార్కెట్ పడిపోయిందని ఎంపీలతో చంద్రబాబు అన్నారు.





నీటి ఎద్దడిపై సత్వరమే చర్యలు


- త్వరలోనే గ్రామాలకు భగీరథ నీళ్లు
- వీసీ వేముల ప్రశాంత్‌రెడ్డి


హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని ప్రతీ ఆవాసానికి త్వరలోనే బల్క్ గా భగీరథ నీటిని సరాఫరా చేయాలని మిషన్ భగీరథ వైస్ ఛైర్మెన్ వేముల ప్రశాంత్ రెడ్డి అధికారులను కోరారు. ఈ ఎండాకాలం రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రావొద్దని అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మిషన్ భగీరథ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రశాంత్ రెడ్డి, తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు తగిన ప్రణాళికలను రూపొందించా లన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని దాదాపు 7 వేల ఆవాసాలతోపాటు 18 మున్సిపాలిటీ లకు బల్క్ గా భగీరథ నీళ్లు సరాఫరా అవడంపై ప్రశాంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఓహెచ్‌బీఆర్ వారీగా ప్రతీ రోజు వివిధ దశల్లో మిగిలిన ఆవాసాలకు కూడా తాగునీటిని బల్క్ గా సరాఫరా చేయాలని ఆదేశించారు.

ఇంట్రా పనులతో గ్రామాల్లో ఉన్న రహదా రులు ఏమైనా పాడైతే వెంటనే సరిచేయాలన్నారు. ఈ సమీక్షా సమా వేశంలో ఈ.ఎన్.సి సురేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదా రులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు కృపాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, విజయ్ ప్రకాశ్, ఈఈలు విజయ్ కుమార్, రవీందర్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కాంగ్రెస్‌లో కయ్యం

- భట్టి, రేణుకాచౌదరి, పొంగులేటి ఎవరి దారి వారిదే
- ముదుముక్కలాటలో నలిగిపోతున్న కార్యకర్తలు
- వర్గపోరుతో సతమతం - క్యాడర్‌లో అయోమయం
- నియోజకవర్గాల్లో అభ్యర్థులపై స్పష్టత లేదు







ఖమ్మం, సూర్యబ్యూరో : ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో నెలకొన్న కయ్యం రానున్న కాలంలో పార్టీపై ప్రభావం చూపే ఆవకాశం ఉంది. ఒకప్పుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట, జలగం వెంగళరావు, శీలం సిద్దారెడ్డి, జలగం ప్రసాదరావు, సంభాని చంద్రశేఖర్ లాంటి వారు జిల్లా కాంగ్రెస్ విజయాల్లో కీలక పాత్ర పోషించారు. వెంగళరావు ఖమ్మం జిల్లా నుంచి గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. కేంద్రమంత్రిగా పనిచేశారు. శీలం సిద్దారెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. తరువాత కాలంలో జలగం ప్రసాదరావు, సంభాని చంద్రశేఖర్, వనమా వెంకటేశ్వరావులాంటి వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాను రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రులుగాను పనిచేశారు. కాని నేడు పరిస్థిలు అందుకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. నాటి ప్రభావం నేడు లేదు. చివరకు మొదటిసారిగా ఖమ్మం పార్లమెంట్‌ను సైతం పొత్తులో భాగంగా 2014 ఎన్నికల్లో సిపిఐ కి కేటాయించారు. ఈసారి ఖమ్మం నుంచి పార్లమెంట్‌కు పోటిచేసే అభ్యర్థి ఎవరో ఫైనల్ కాలేదు. వెంగళరావు , జలగం కొండలరావు మినహా కాంగ్రెస్ నుంచి ఈ జిల్లాకు చెందిన వారు ఎవరు పార్లమెంట్‌కు పోటిచేసిన దాఖలాలు లేవు. టి. లక్ష్మీకాంతమ్మ, రంగయ్యానాయుడు, నాదెండ్ల బాస్కర్‌రావు, రేణుకాచౌదరి లాంటి వారు బయట నుంచి వచ్చి పోటీచేసిన వారే. దీంతో ఖమ్మంజిల్లా ఓటర్లలో జిల్లాకు చెందిన వారిని ఎంపిక చేయకపోవటంపై గుర్రుగా ఉంటున్నారు. పైగా తెలంగాణలో ఆంధ్రా వాళ్ళ వచ్చి పోటిచేయటం ఏమిటనే అభిప్రాయాలు కూడా వస్తున్నాయి. పైగా కాంగ్రెస్ నుంచి కొత్త అభ్యర్థి పోటి ఖాయం అనే ప్రచారం కూడా జరుగుతుంది. దీంతో ఖమ్మం జిల్లాలో పట్టుకోసం నాయకులు మధ్య పోటి నెలకొన్నది ఈ పంచాయతీ ఢిల్లీని సైతం తాకింది. ఎప్పటి నుంచే ఉన్న ఈ పంచాయతీని రాష్ట్రనాయకులు పలుమార్లు తీర్చేప్రయత్నంచేసినా ఇక్కడ ఉన్న ముగ్గురు కీలక నేతలకు ఢిల్లీతో నేరుగా సంభందాలు ఉండటంతో సఫలం కాలేదు. ఏవరికి వారే తమ ఆధిపత్యం చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తునే ఉన్నారు. దీంతో ఢిల్లీ పెద్దలు జోక్యం చేసుకున్నారు. భట్టి, రేణుకాచౌదరి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బలరాం నాయక్‌లతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహరాల ఇన్‌చార్జీ కుంతియా ప్రత్యేకంగా బేటి అయ్యారు. ఈ బేటి ఏలాంటి ఫలితాలు ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ ముదుముక్కలాటలో కార్యకర్తలు బలైపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో జిల్లా కాంగ్రెస్ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉంది. జిల్లాకు పెద్ద దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికి జిల్లాలో కాంగ్రెస్‌కు మంచి ఓటు బ్యాంకు ఉన్నా దాన్ని ఇతర పక్షాలకు అప్పగిస్తున్నారనే విమర్శలు వెల్లుఎత్తుతున్నాయి. కాంగ్రెస్ నేతలతో అధికార పార్టీలో ఉన్న ప్రముఖులతో సంబంధాలు ఉండటంతో అవి ఎన్నికల్లో సైతం ప్రభావం చూప నున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్‌ను సమన్వయంతో నడిపించే నేతలు లేకపోవటంతో మంచి ఆవకాశాలు కోల్పోయే పరిస్థితులు దాపురించాయి. పిట్టపోరు, పిట్టపోరు, పిల్లి తీర్చిందన్న చందంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పరిస్థితి. ఇందులో ప్రధానంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఉన్నారు. మాజీ మంత్రులు సంభాని చంద్రశేఖర్, వనమావెంకటేశ్వరరావులు ఉన్నా వారు జిల్లా కాంగ్రెస్ వ్యవహరాల్లో అంటి ముట్టనట్టుగా ఉంటున్నారు. భట్టి విక్రమార్క తనదైన శైలిలో జిల్లాలోను, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టీఆర్ యస్ కన్నా కాంగ్రెసే బలమైన పార్టీగా ఉంది. 2014 ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇందులో పాలేరు నుంచి మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి భారీ మోజార్టీతో విజయం సాధించారు. తరువాత ఆయన ఆనారోగ్యంతో మరణించారు. ఖమ్మం నుంచి పువ్వాడ అజయ్‌కుమార్, మధిర నుంచి మల్లు భట్టి విక్రమార్క ఇల్లెంద్ నుంచి కోరం కనకయ్యలు కాంగ్రెస్ నుంచి విజయ సాధించారు. మూడు నియోజకవర్గాలో వైకాపా గెలుపొందింది. ఖమ్మం పార్లమెంట్ వైకాపా ఖాతాలోకి పోయింది. అయితే అనంతరం జరిగిన రాజకీయ పరిణామల్లో పువ్వాడ అజయ్‌కుమార్, కోరం కనకయ్య వైకాపాకు చెందిన ముగ్గురు, ఖమ్మం ఎంపి అధికార టీఆర్‌యస్ తీర్ధం పుచ్చుకున్నారు. అయినప్పటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు ఇప్పటికి ఓటు బ్యాంకు ఉంది. కాని గ్రూపురాజకీయాలు టిక్కెట్లు అమ్ము కోవటం లాంటి పరిణామాలతో కాంగ్రెస్ నాయకత్వం పట్ల ప్రజలు రానున్న ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఉన్న 10 నియోజక వర్గాల్లో బలమైన అభ్యర్ధులు లేకపోవ టం అధికార పార్టీకి కలిసి వచ్చే అంశం గా ఉంది. భద్రాచలంలో అసలు అభ్యర్థే లేదు. అయితే ఈ నియోజక వర్గంలోని రెండు మండలాలు జయశంకర్‌భూపలపల్లి జిల్లాలో కలవగా అక్కడ నుంచి గతంలో ములుగు ఎమ్మెల్యేగా పనిచేసిన సీతక్క పేరు వినిపిస్తుంది. ఇక పినపాకలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఉండగా ఆశ్వారావుపేటలో అభ్యర్ధి వేటలో కాంగ్రెస్ ఉంది. ఇక్కడ లంబాడలు కూడా ఎక్కువ సంఖ్యలో ఉండటంతో వారి అభ్యర్ధిత్వాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో టిడిపి నుంచి పోటిచేసి స్వల్పతేడాతో ఓడిపోయిన మచ్చానాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరి ఆశ్వారావుపేట నుంచి పోటిచేస్తారనే ప్రచారం జరుగుతుంది. కొత్తగూడెంలో మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ మధ్య తీవ్ర పోటి ఉంది. వనమాకు పొంగులేటి అండగా ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. ఎడవల్లికి రేణుకాచౌదరిమాట ఇచ్చారు.

ఇల్లెందులో ఇటీవల కాంగ్రెస్ లో చేరిన తెలుగుదేశంకు చెందిన హరిప్రియ పేరు బలంగా వినిపిస్తుంది ఇక్కడ లంబాడ కన్నా కోయ అభ్యర్ధి ఉంటే బాగుంటుందనే అభిప్రాయం ఉంది. అయితే సిహెచ్ . వెంకటేశ్వర్లు అనే వ్యక్తి టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జుగుతుంది. వైరాలో ఇద్దరు ముగ్గరు లంబాడాలు రంగంలో ఉన్నారు. వారిలో సైదుల నాయక్ పేరు బలంగా వినిపిస్తుంది. సత్తుపల్లిలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్‌తో పాటు ఉస్మానియా యూనివర్శిటికి చెందిన మానవతారాయ్ పేరు ప్రచారంలో ఉంది. ఆయన కూడా అప్పు డప్పుడు వచ్చి వెళ్ళుతున్నారు. మధిర నుంచి భట్టి విక్రమార్క ఉండగా ఖమ్మం నుంచి పోటికి పొంగులేటి సుధాకర్‌రెడ్డి , గాయత్రి రవి లేదా పోట్ల నాగేశ్వరావు, మానుకొండ రాధాకిషోర్ పేర్లు వినపడుతున్నాయి. పాలేరు నుంచి కందాల ఉపేందర్‌రెడ్డి, రాయల నాగేశ్వర రావు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికలు నెత్తిమీదికి వస్తున్నా కాంగ్రెస్‌లో సమన్వయ లోపం, స్పష్టత లేక పోవటంతో నాయకుల తీరు కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుంది.

బడుగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పేదలు, బలహీన, బడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఎంబీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి జోగు రామన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలలో తెలంగాణ రాష్ట్రం..దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింద న్నారు. కళ్యాణలక్ష్మీ పథకం నిరుపేదలకు వరమని, ఇక నుంచి పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం కింద ఆర్థిక సాయాన్ని రూ. 75,116 నుంచి ఒక లక్షా 116 అందించనున్నట్లు మంత్రి తెలిపారు.

కేసీఆర్ ద్వంద వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు



ఇ.పెద్దిరెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః టీఆర్ఎస్ నాలుగేళ్ల పాలనలో సీఎం హోదాలో కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇ. పెద్దిరెడ్డి విమర్శించారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేక తను పక్కదారి పట్టించేందుకే ఆయన థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు పేరిట హడావుడి చేస్తున్నారని అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే థర్డ్ ఫ్రంట్‌ను కేసీఆర్ తెరమీదికి తీసుకొచ్చారని, ఎన్డీయే, యూపీఏ కూటములకు వ్యతిరేకంగా థర్డ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై టీడీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి ఎందుకు మద్దతు చెప్పడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ద్వంద వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పెద్దిరెడ్డి చెప్పారు.

నాలుగేళ్లలో అభివృద్ధి చేసి చూపించాం

వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు, సూర్య ప్రతినిధి : పదేళ్లలో జరగాల్సిన అభివృద్ధిని నాలుగేళ్లలో చేసి చూపించామని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. వెంకటాచలం మండలం కసుమూరు పంచాయతీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించారు. సోమవారం మంత్రి సోమిరెడ్డి సుమారు రూ. 7కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయం, నీటి పారుదల అత్యంత ప్రాధాన్య అంశాలు అని అన్నారు. మనుబోలు మండల రైతుల చిరకాల స్వప్నం నెరవేరబోతోందని, రూ. 10.30 కోట్లతో దేగపూడి-బండేపల్లి కాలువ భూసేకరణకు ఆర్థిక అనుమతులు వచ్చాయన్నారు. సంగం, పెన్నా బ్యారేజీల నిర్మాణాలు కూడా త్వరలోనే పూర్తి కానున్నాయని, గత ప్రభుత్వాలు పునాదుల్లోనే వదిలేసిన బ్యారేజీల పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తున్నామని, కనుపూరు కాలువకు నీళ్లు వచ్చేందుకు సంగం వారధిపై ఇసుక బస్తాలు వేసే అవసరం లేకుండా చేశామన్నారు. ఈ సీజన్‌లో ఈశాన్య రుతుపవనాలు ప్రభావం చూపక, చెరువుల్లోకి చుక్క నీరు చేరకపోయినా రికార్డు స్థాయిలో ఏడు లక్షల ఎకరాల్లో పంట పండించామన్నారు. సమగ్ర నీటి యాజమాన్యం, నిరంతర సమీక్షలు, రైతుల సహకారంతో ఒక్క ఎకరాలో కూడా ఎండిపోకుండా పంట పండించుకున్నామని, పంటల దిగుబడి కూడా బాగుందని,7 లక్షల ఎకరాల్లో 25 లక్షల పుట్లకు పైగా దిగుబడి వచ్చిందన్నారు. జిల్లాలో ఎక్కువగా పండించే నెల్లూరు జిలకర ధరకు సంబంధించి నెలకొన్న సమస్యను కూడా పరిష్కరించామని, ఇకపై ఈ రకానికి సంబంధించి మిల్లర్లు తరుగు తీసుకునేందుకు వీలులేదన్నారు. గిట్టుబాటు ధర విషయంలోనూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 169 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 20వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని, కొనుగోళ్లు మరింత వేగమయ్యేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అకాల వర్షంతో తడిచిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతుబిడ్డను అయిన నాకు చంద్రబాబు రైతులందరికీ సేవ చేసే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని, రైతుల శ్రేయస్సే మా ప్రభుత్వ లక్ష్యమని, వారి విషయంలో ఎక్కడా రాజీ పడమన్నారు. పొదలకూరు మండలాన్ని డెల్టాగా మార్చామని, ఎమ్మెల్యే సొంతూరు తోడేరులో రెండు చెరువుల కింద ఆలస్యంగా పంట పెట్టినా సెంటు కూడా ఎండిపోకుండా నీళ్లు ఇస్తున్నామని, ఇవన్నీ చూసి ఆయన జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. పంటలు బాగా పండటం చూసి ఈర్ష్యతో రగిలిపోతున్నారని, పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతే రాజకీయాలు చేయాలనుకునే ఆయన తీరు బాధాకరమన్నారు. మేము రైతుల ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తాం. ప్రజల కోసం ఆయన చేసిన పని ఒక్కటన్న ఉందా అని ప్రశ్నించారు. తాను కోట్లు సంపాదించానంటున్నాడని, తన దగ్గర అవే ఉంటే గత ఎన్నికల్లో ఆయన సోదిలో కూడా ఉండేవారు కాదని, ఆయన లా నేను 7 కేసులతో కోర్టుల చుట్టూ తిరగడం లేదని, తాను ఎక్కడా ఊళ్లో ఆస్తులు ఆక్రమించలేదని మంత్రి సోమిరెడ్డి స్పష్టం చేశారు.

పేదల జీవితాల్లో వెలుగులు


కల్యాణలక్ష్మి ఆర్థిక సాయం పెంపు

బిసి మహిళా ఐఖ్యవేదిక అధ్యక్షురాలు ఆలంపల్లి లత



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి :కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల్లో భాగంగా అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల బిసి మహిళా ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు ఆలంపల్లి లత నేడొక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని రూ. 75,116/- నుంచి రూ. 1,00,116/- పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన చేయడం పేద ఇంటి మహిళలపట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమకు ఇది నిదర్శన మన్నారు.పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి అడగకుండానే ఉగాది కానుకను అందించారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మనసున్న మా రాజుగా లత అభివర్ణించారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం



బీజేపీ ఎంపీ హరిబాబు

ఢిల్లీ,సూర్యబ్యూరో: జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యాలను స్వాగతిస్తున్నామని బీజేపీ ఎంపీ హరిబాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హోదా బదులుగా ఇచ్చిన ప్యాకేజీ బ్రహ్మాండంగా ఉందని, పవన్ ప్యాకేజీ గురించి వాస్తవాలు తెలుసుకున్నందుకు సంతోషమని ఎంపీ తెలిపారు. పవన్ కల్యాణ్ ఓ జాతీయ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ ఇప్పుడు కలకలం రేపుతుంది. ప్రత్యేక హోదా కోసం ఆమరణ నిరాహారా దీక్షకు కూడా సిద్ధమని ప్రకటించిన పవన్, ప్రత్యేక హోదా పెద్ద విషయం కాదంటూ సంచలన వ్యాఖ్యాలు చేశారు. కేంద్రం నుంచి నిధులు రావడమే ముఖ్యమని ప్రత్యేక హోదాపై అడిగిన ప్రశ్నకు పవన్ సమాధానమిచ్చారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై పోరాడుతామని చెప్పిన పవన్ ఇప్పుడు ఇలా యూటర్న్ తీసుకోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. బీజేపీని అనుసరించే పవన్ ఇలా మాట్లాడి ఉంటారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

నేటి యువతకు భువనచంద్ర ఆదర్శప్రాయుడు

జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా



విజయవాడ, మేజర్‌న్యూస్ : గేట్‌లో అఖిల భారత స్థాయిలో తెలుగు వారి సత్తా చాటిన భువనచంద్ర నేటి యువతకు ఆదర్శప్రాయుడని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక జలవనరుల శాఖ కార్యాలయంలో జాతీయ స్థాయిలో గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూట్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్‌గేట్ 2018 ఫలితాలలో వునుకొల్లు భువనచంద్ర ప్రథమ ర్యాంకును సాధించినందుకు జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అభినందనలు తెలిపారు. వునకొల్లు భువనచంద్ర తల్లి దండ్రులు కృష్ణా జిల్లా బావులపాడు మండలం, తిప్పనగుంట గ్రామానికి చెందిన వారు కావడం తెలుగు వారందరికి గర్వకారణమన్నారు. ఇప్పటికే అనేక జాతీయ స్థాయి పరీక్షలలో తెలుగువారు తమ సత్తాని చాటారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి భువనచంద్ర తల్లిదండ్రులు, బంధువుల సమక్షంలో భువనచంద్రను మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందలు తెలియజేశారు. అల్‌ఇండియా స్థాయి గేట్‌లో మొదటి ర్యాంకు రావడం కృష్ణాజిల్లాకే గర్వకరణమని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మొదటి ర్యాంకర్ భువనచంద్ర మాట్లాడుతూ కష్టపడి చదివితే ఫలితాలు వాటంతటికి అవే వస్తాయని, ఈ ర్యాంకు సాధించడంలో మా తల్లిదండ్రుల సహకారం మరువలేనిదన్నారు. భువనచంద్ర అభినందనల కార్యక్రమంలో భువనచంద్ర తల్లిదండ్రులు వునుకొల్లు సుబ్బారావు, రోజారాణి, జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు, జల వనరుల శాఖ ఇంజనీర్ జాస్తి సుబ్రహ్మణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అనంత జిల్లాలో జనసేన కార్యకర్తలపై దౌర్జన్యం


చర్యలు తీసుకోవాలని జనసేన విజ్ఞప్తి



అనంతపురం, సూర్యబ్యూరో : జిల్లాలో జనసేన కార్యకర్తలపై జరిగిన దౌర్జన్యాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. కదిరి ఎమ్మెల్యే చాంద్ బాషా, పవన్‌పై చేసిన ఆరోపణలకు ప్రతివిమర్శ చేసిన జనసేన కార్యకర్తలపై పోలీస్‌స్టేషన్‌లో అక్రమ కేసు పెట్టించి వారిని ఇన్‌స్పెక్టర్ తిట్టించడమే కాకుండా 40 మంది కార్యకర్తలను సాయంత్రం 5 నుంచి 10 వరకు లాకప్‌లో ఉంచడాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తోందంటూ ఓ ప్రకటనలో జనసేన పేర్కొంది. జనసేన నుంచి టీడీపీలో చేరమని బెదిరించి అందుకు నిరాకరించిన రొద్దం మండలానికి చెందిన సుబ్రమణ్యం అతని సోదరుడిపై మాజీ జడ్పీటీసీ సభ్యుడు తన అనుచరులతో దాడి చేయించడాన్ని జనసేన తీవ్రంగా ఖండిస్తోంది. ఈ రెండు ఘటనలపై అనంత జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణం స్పందించి.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ట్విట్టర్ వేదికగా జనసేన విజ్ఞప్తి చేసింది. ఈ లేఖపై టీడీపీ నేతలు, పోలీసులు ఎలా స్పందిస్తారో చూడాల్సిందే.

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు మధ్య పాతకక్షలేవో ఉన్నట్టు అనిపిస్తోంది

జనసేన అధినేత పవన్ కల్యాణ్



హైదరాబాద్, సూర్య బ్యూరో: ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్ర బాబు మధ్య పాతకక్ష లేవో ఉన్నట్టు అనిపిస్తోందని, వీరిద్దరి మధ్య విభేదాల వల్ల ప్రజలు బాధపడుతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఎన్డీఏ భాగస్వామిని ఏం జరుగుతుందో నాకు తెలియదా కేంద్రం రంగంలోకి దిగి పోలవరంలో ఏం జరుగుతుందో చూడాలి. నన్ను బీజేపీ నడిపిస్తుందనేది అవాస్తవం ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొట్టిపారేశారు. రాష్ట్రంలో అవినీతిపై పలుమార్లు సీఎం చంద్రబాబుతో చెప్పానని, అవినీతి నిర్మూలనకు సీఎం ఎలాంటి చర్యలు తీసుకోలేదని జనసేనాని దుయ్యబట్టారు. రెండు, మూడేళ్లగా అవినీతిగురించి వింటున్నానని, తొలుత విపక్షాల ఆరోపణలుగా పెద్దగా పట్టించుకోలేదని, టీడీపీచెందిన మంత్రులు ఎమ్మెల్యేలే ఈ విషయం చెప్పారని ఆయన వెల్లడించారు. కొందరు వ్యక్తుల కనుసన్నల్లోనే వ్యవహారాన్ని నడుస్తున్నాయని, చంద్రబాబుకు కూడా అవినీతి గురించి తెలుసని ఆరోపించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు కేంద్రం నిర్మించాలని, కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే రాష్ట్రం నిర్మాణం చేపట్టిందని పవన్ విమర్శించారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మెరుగ్గా పారిశుధ్య చర్యలు చేపట్టాలి

టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్



తిరుపతి, మేజర్‌న్యూస్ : రానున్న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత మెరుగ్గా పారిశుధ్య చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో గల సమావేశ మందిరంలో సోమవారం సీనియర్ అధికారులతో ఈవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, ఇందు కోసం అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, తగినంత మంది సిబ్బందిని వినియో గించుకోవాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటినుంచే దీనికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదే విధంగా, కళాబృాఎందాల ప్రదర్శ నలు ప్రత్యేక ఆకర్షణగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. తిరుచానూరు పద్మావతి అమ్మ వారి బ్రహ్మోత్సవాల్లో పలు రాష్ట్రాలకు చెందిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నాయన్నారు. ఇదే తరహాలో మరిన్ని రాష్ట్రాల నుండి కళా బృందాలను శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించాలని, ఇందు కోసం ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో సంప్రదింపులు జరపాలని తిరుపతి జెఈవోను ఆదేశించారు.

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మార్చి 22న టిటిడి, జిల్లా అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహిస్తామని ఈవో తెలిపారు. తిరుమలతోపాటు, తిరుపతిలోని అనుబంధ ఆలయాలు, ఇతర టిటిడి సంస్థలు, బెంగళూరు, చెన్నైలోని సమాచార కేంద్రాల్లో భద్రతా ప్రణాళికను రూపొందించాలని సివిఎస్‌వోను ఈవో కోరారు. కల్యాణకట్ట క్షౌరకులు భక్తుల నుండి డబ్బులు తీసుకున్నట్టు తేలితే విధుల నుంచి తొలగించాలన్నారు. ఏప్రిల్ 30 నాటికల్లా తిరుమలలో సూచిక బోర్డులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. లడ్డూ నాణ్యతను మెరుగు పరిచేందుకు ఏర్పాటు చేసిన కమిటీ త్వరగా నివే దిక సమర్పించాలని ఆదేశించారు. మే నెల నాటికి టిటిడిలో ఎల్ఇడి లైట్ల ఏర్పాటును పూర్తి చేయాలన్నారు. బర్డ్, ఎస్వీబీసీలోనూ ఈ-ఆఫీస్‌ను అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి తిరుమల జెఈవో శ్రీ కె.ఎస్. శ్రీనివాసరాజు, తిరుపతి జెఈవో శ్రీపోల భాస్కర్, సివిఎస్‌వో శ్రీ ఆకె రవికృాఎష్ణ, ఎఫ్ఎ, సిఎవో ఓ. బాలాజి, చీఫ్ ఇంజినీర్ శ్రీచంద్రశేఖర్ రెడ్డి, ఎస్వీబీసీ ఇన్‌చార్జి సిఈవో శ్రీ ఎన్.ముక్తేశ్వం రావు, ఎస్ఇలు శ్రీ రామచంద్ర రెడ్డి, శ్రీ రమేష్‌రెడ్డి, శ్రీ శ్రీరాములు, శ్రీ వేంకటేశ్వర్లు, ట్రాన్స్‌పోర్టు జిఎం శేషారెడ్డి, ఆరోగ్యశాఖాధికారి శర్మిష్ట, డెవ్యూటీ ఈవో(జనరల్) శ్రీమతి గౌతమి ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి అలయంలో 25న హనుమంత వాహనం

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 25వ తేది శ్రీరామనవమి పండుగ నేపథ్యంలో రాత్రి 7.00 నుండి 9.00 గంటల నడుమ శ్రీమలయప్పస్వామి వారు హనుమద్వాహనంపై మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 26వ తేదీన శ్రీరామ పట్టాభిషేకం అత్యంత వైభవంగా టిటిడి నిర్వహించ నుంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ మరియు అర్చనను ఏకాంతంగా నిర్వహిస్తారు.

అకడమిక్ ఆడిట్‌లో ఎస్ఎఎస్ కాలేజీకి 'బి' గ్రేడ్ సర్టిఫికెట్

విజయవాడ, సూర్య బ్యూరో : అకడమిక్ ఆడిట్‌కు సంబంధించి నగరంలోని సయ్యద్ అప్పలస్వామి డిగ్రీ కాలేజీ (ఎస్.ఎ.ఎస్. కాలేజీ)కి 201718 సంవత్సరానికి బి గ్రేడ్ల సర్టిఫికెట్ లభించింది. కాలేజీకి సంబంధించి 120 అంశాలను రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ అధికారులు డాక్టర్ ఎ.గంగాధరావు, డాక్టర్ కె.అంకమ్మరావు కాలేజీని సందర్శించి పరిశీలించారు. ఆయా అంశాల పరిశీలిన అనంతరం బిగ్రేడ్ల సర్టిఫికెట్‌ను కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. త్యాగరాజుకు వారు అందచేసారు. సోమవారం ఈ సందర్భంగా కాలేజీ కరస్పాండెంట్ రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతు కాలేజీ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్ త్యాగరాజు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సమిష్టి కృషితో కాలేజీ ఈ ఏడాది బి గ్రేడ్‌ను సాధించడం అభినందనీయమన్నారు. ఈ స్ఫూర్తి తో భవిష్యత్‌లో విద్యారంగంలో మరిన్ని విజయాలను సాధిస్తామన్నారు. విద్యాబోధన, విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణతా శాతం, బోధనా సిబ్బంది సమర్థత, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, కెరీర్ గైడెన్స్, కళాశాలలో గ్రీనరీ తదితర 120 అంశాల్లో కాలేజీ స్థాయిని పరిశీలించిన అధికారులు ఈ సర్టిఫికెట్‌ను జారీచేయడం జరిగిందన్నారు. తమ కాలేజీ ప్రిన్సిపాల్ త్యాగరాజు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థినీ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయ మని పేర్కొన్నారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలను తమ విద్యార్థులు సాధిస్తున్నారని, చదువుతోపాటుగా ఆటలు, సాంస్కృతిక కార్యక్రమా ల్లోనూ రాణిస్తున్నారన్నారు. తమ కాలేజీలో చక్కటి విద్యను అంద చేస్తు న్నామని, విద్యార్థులు వారి తల్లి దండ్రులు గమనించాలన్నారు.



కియా.. బహుత్ షుక్రియా

- అనంతపురం జిల్లాలో కొరియన్ ఆటోమొబైల్ క్లస్టర్
- కియా మోటార్స్ అనుబంధ సంస్థ హ్యూండై మొబిస్‌తో ఏపీ ఒప్పందం
- ఎర్రమంచిలో 574 ఎకరాలు గుడిపల్లిలో 71 ఎకరాలు
- ఆంధ్రప్రదేశ్‌ను సొంత ఊరిలా భావించండి
- కొరియన్ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : దక్షిణ కొరియా ఆంధ్రప్రదేశ్‌ను రెండో స్వగృహంగా భావించాలని, రాష్ట్రాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తిచేశారు. సోమవారం ఏపీలో కొరియాకు చెందిన 16 ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమల క్లస్టర్ ఏర్పాటుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కియా అాా్ట ఎహసఎస్థలైన హ్యూండై మొబిస్‌తో ప్రాథమిక అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ప్రాథమిక అవగాహన ఒప్పంద పత్రం మీద ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ అరోకియా రాజ్ ముఖ్య మంత్రి చంద్రబాబు, పరిశ్రమల మంత్రి అమరనాథరెడ్డి సమక్షంలో సంతకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ తమ విధానాలతో నిబద్ధతతో కూడిన పెట్టుబడిదారులు వచ్చి రూ.24,600 కోట్లు (3.7 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టారన్నారు. అనంతపురం నుంచి నెల్లూరు వరకు చిత్తూరు మీదుగా ఆటో కారిడార్‌గా తయారవుతుందన్నారు. రూ.4,790 కోట్ల పెట్టుబడులతో కొరియన్ కంపెనీలు 6,583 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అనంతపురం జిల్లా ఎర్రమంచి దగ్గర తాము దక్షిణ కొరియా క్లస్టర్ కు 534 ఎకరాలు, గుడిపల్లిలో 71 ఎకరాలు, , అమ్మవారిపల్లి గ్రామం దగ్గర 131 ఎకరాలు కేటాయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తాను గతనెలలోనే కియా మోటార్స్ ఫ్రేమ్ వర్క్ వ్యవస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నానని, ఇప్పుడు ప్రాజెక్టు ప్రాంగణంలో పురోగతిని చూశాక చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఆటో మొబైల్ అనుబంధ సంస్థలతో కలసి ఏర్పాటు చేస్తున్న ఈ క్లస్టర్ భారత్‌లోనే అతి పెద్ద ఎఫ్.డి.ఐగా అభివర్ణించారు. అనంతపురం జిల్లాకు, తద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు బాటవేస్తున్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కొరియన్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు వస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, ఇది శుభపరిణామమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఆటోమొబైల్ రంగ అభివృద్ధి వాతావరణం ఏర్పడుతుందని, ఎంఎస్ఎంఈ యూనిట్లు పెరుగుతాయని, ఆంధ్రప్రదేశ్‌కు సకారాత్మక బ్రాండ్ ఇమేజి వస్తుందని అన్నారు. తాము మూడేళ్ల క్రితం దేశంలో అత్యుత్తమమైన ఆటోమొబైల్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. అనంతపురం బెంగళూరు విమానాశ్రయానికి దగ్గరగా ఉందని, త్వరలో ఓర్వకల్లులో ఒక విమానాశ్రయం రానుందని, ఇప్పటికే తిరుపతి, పుట్టపర్తిలో విమానాశ్రయాలున్నాయని తెలిపారు. కియా మోటార్స్ సహా ఆంధ్రప్రదేశ్‌లో దిగ్గజ కంపెనీలైన ఇసుజు మోటార్స్, అనుబంధ సంస్థలు, హీరో మోటార్స్, అశోక్ లేల్యాండ్, అపోలో టైర్స్, భారత్ ఫోర్జ్ కంపెనీలు తమ ఉత్పాదక యూనిట్లు ఏర్పాటు చేయనున్నాయని, వీటిలో సుజుకి ఇప్పటికే శ్రీసిటీలో వాహన ఉత్పత్తి పరిశ్రమ ఏర్పాటు చేసిందన్నారు. కియామోటార్స్ కు ఆంధ్రప్రదేశ్ లో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావని, తాము నిబద్ధతతో ఉన్నామని, ముందుగానే అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. ఈ ప్రాంతం ఒక ఆటోమొబైల్ క్లస్టర్‌గా అభివృద్ధి కావాలన్నది తమ అభిమత మని అన్నారు. తాను ఇటీవల బుసాన్‌లో పర్యటించానని చెప్పారు. అనంతపురాన్ని రెండవ స్వగృహంగా భావించాలని ముఖ్యమంత్రి కోరారు. ఓవైపు పారిశ్రామికీకరణను పెద్దఎత్తున చేపడుతూనే మరోవైపు భారీ స్థాయిలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని, హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఇది ఎంతో మనోహరమైన ప్రాంతమని అన్నారు. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక నడవలు ఉన్నాయని, విశాఖ-చెన్నయ్, బెంగళూరు-విశాఖ పారిశ్రామిక నడవలున్నాయని, ఈ రెండింటికీ అనంతపురము జిల్లా దగ్గరగా ఉందని చెప్పారు. మూడున్నర సంవత్సరాల్లో 3.7 బిలియన్ డాలర్ల విలువైన ఆటోమొబైల్ కంపెనీలను తమ రాష్ట్రానికి తీసుకువచ్చామని చంద్రబాబు అన్నారు.

అత్యుత్తమమైన మౌలిక సదుపాయాలను, రవాణా సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. వరుసగా ఆంధ్ర ప్రదేశ్ వ్యాపార అనుకూలత కలిగిన నెంబర్ వన్ రాష్ట్రంగా భారత్ లో నిలిచి రికార్డు సృష్టించిందని తెలిపారు. తమ రాష్ట్రం 974 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరంతో, సహజవనరులతో సుసంపన్న మైనదని చంద్రబాబు కొరియన్ కంపెనీల ప్రతినిధులతో అన్నారు. వరుసగా రెండంకెల వృద్ధి రేటు సాధిస్తూ దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. పదిహేనేళ్ల పాటు 15 శాతం వృద్ధి రేటు నమోదు చేయడం తమ లక్ష్యమన్నారు. దక్షిణ కొరియాకు, ఆంధ్రప్రదేశ్ కు జనాభా రీత్యా, భౌగోళిక రీత్యా సారూప్యత, సాపత్యం ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఏ సమయంలో ఎటువంటి సమస్య వచ్చినా వెనువెంటనే పరిష్కరించడానికి నేను సిద్ధమని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

ఈనెల ముగిసే లోగానే తొలి కారును విడుదల చేయాలని, ఏటా 3 లక్షల వాహనాలను ఉత్పత్తి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హ్యుండా మొబిస్ మధ్య జరిగిన ప్రాథమిక అవగాహనా ఒప్పందంలో 16 కొరియన్ కంపెనీలు భాగస్వాములుగా పాల్గొన్నాయి. అవి హ్యూండై డైమోస్, హ్యూండై స్టీల్, హ్యూండై గ్లోవిస్, సంగ్ వూ, సేహాన్, సియోయాన్ ఎవహా, ఎన్.వి.హెచ్, హ్యూండై మెటీరియల్స్, ఫోరేసియా, ఎస్.ఎల్, వూ యంగ్, హొసేయంగ్, ఇంజి డి.ఎస్.సి. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మా వల్లే చంద్రబాబు సీఎం

బీజేపీ శాసనసభాపక్షనేత విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో బీజేపీ, పవన్‌కల్యాణ్ అండతోనే తెలుగుదేశం అధికారంలోకి వచ్చిందని, లేకపోతే జగన్ సీఎం అయి, చంద్రబాబు ప్రతిపక్షంలో కూర్చునేవాడని బీజేపీ శాసనసభాపక్ష నేత, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు. మిత్రపక్షం కాబట్టే ఇంతకాలం సంయమనంతో వ్యవహరించామని, ఇకపై ప్రజాసమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. విశాఖలో జరిగిన భూ కుంభకోణాలు తన వల్లే బయటకు వచ్చాయని, సిట్ ఏర్పాటుకు ప్రధాన కారణం తానేనన్నారు. ఏపీలో ప్రస్తుతం బీజేపీయే ప్రతిపక్ష పాత్రను పోషిస్తోందని చెప్పారు. టీడీపీ నాయకుల అవినీతి పెరిగిపోయిందని, ఇసుక మాఫియాలు దోచుకుంటున్నాయని ఆరోపించారు. విశాఖ కేంద్రంగా ఈ ఏడాదే రైల్వేజోన్ ఏర్పాటు అవుతుందని స్పష్టం చేశారు.

నాటకాల్లో బాబుని మించిన వారు లేరు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్



న్యూఢిల్లీ : సీఎం చంద్రబాబుపై బీజేపీ విమర్శల దాడి పెంచింది. రాజకీయ నాటకాల్లో చంద్రబాబుని మించిన వారు లేరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన రాంమాధవ్.. రాజకీయ జిమ్మిక్కుల్లో చంద్రబాబు ఆరితేరారని, సొంత మామనే వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఏపీ అభివృద్ధి డిమాండ్లను తాము పట్టించుకున్నామని చెప్పారు. కానీ రాజకీయ ప్రయోజనాలతో టీడీపీ గేమ్స్ ఆడిందని విమర్శించారు. టీడీపీ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి భయపడే ప్రసక్తే లేదని రాంమాధవ్ స్పష్టంచేశారు.పార్లమెంట్‌లో తమకు సరిపడా బలం ఉం దని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసమే టీడీపీ అవిశ్వాస తీర్మానం పెట్టిందని ఆరోపించారు. ఏపీకి ప్రత్యేక హోదాకు మించి చేస్తామన్నా వినలేదని ఆరోపించారు. ఏపీ ప్రజలు 2014లో మోడీ నాయకత్వానికి ఆమోదం తెలిపారని, ఏపీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి టీడీపీ రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు.


కేసీఆర్ థర్డ్ ఫ్రంట్‌లో పవన్?



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : కేసీఆర్ ఏర్పాటు చేయబోతున్న థర్డ్ ఫ్రంట్‌పై జనసేన అధినేత పవన్ స్పందించారు. ఓ జాతీయ చానెల్ ‌ఁ ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ స్పందిస్తూ కొన్నాళ్ల క్రితం కేసీఆర్‌ను కలిసినప్పుడు థర్డ్ ఫ్రంట్ విషయం చర్చకు వచ్చిందన్నారు. దానిపై పూర్తిగా ఇంకా చర్చించలేదని పవన్ వివరించారు. రాష్ట్రాల సమస్యలను జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు సరిగా అర్థం చేసుకోలేకపోతున్నాయని, అందుకే థర్డ్ ఫ్రంట్ తెరమీదకు వచ్చిందన్నారు. ప్రస్తుతానికి పొత్తుల గురించి ఏమీ ఆలోచించ లేదన్న పవన్ ఎన్నికల సమయానికి ఒంటరిగా వెళ్లాలా, లేక ఎవరి తోనైనా కలిసి వెళ్లాలా అనేది నిర్ణయించుకుంటామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కేసీఆర్ పాలనకు పదికి ఆరు మార్కులు. చంద్రబాబు పాలనకు పదికి రెండున్నర మార్కులు వేస్తానని చెప్పి పవన్ సంచలనం సృష్టించారు.

ఉపాధ్యాయ అర్హత పరీక్షా ఫలితాలు 2017

- 2017లో అర్హత ఫలితాలలో 43 శాతం
- మంత్రి గంటా శ్రీనివాసరావు



విజయవాడ, సూర్య బ్యూరో : 2013లో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షా ఫలితాలలో 35 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధిస్తే 2017లో ఉపాధ్యాయ అర్హత ఫలితాలలో 43 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించా రని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఉపాధ్యాయ అర్హత పరీక్షా ఫలితాలు2017ను మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొత్తం టెట్ పరీక్షలకు 4,46,833 మంది అభ్యర్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 4,36,829 మంది (97.76 శాతం) మంది అభ్యర్థులు హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. 190 ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా 4,14,120 టెట్ పరీక్షకు హాజరయ్యారన్నారు. ఏ.పి టెట్2017 పరీక్ష లను 10 రోజులపాటు 21.02.2018 నుంచి 02.03.2018 వరకు నిర్వ హించామన్నారు. పేపర్1కు 1,80,742 మంది ధరఖాస్తు చేసుకోగా 1,73,861 (96.19 శాతం) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. పేపర్2కు 2,04,028 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా 1,81,734 (89.07 శాతం) మంది అభ్యర్థులు హజరయ్యారు. పేపర్3కి 62,063 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా 58,525 (94.29 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. మొత్తం 4,46,833 మంది అభ్యర్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 4,14,120 (92.67 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఏ.పీ టెట్ కీని మార్చి 4వ తేదీన విడుదల చేసి 04.03.2018 నుంచి 09.03.2018 వరకు 6 రోజులు అభ్యంతరాలను స్వీకరించామన్నారు. మొత్తం అభ్యంతరాలు 19,314 (4.66 శాతం) రాగా 2,604 (0.62 శాతం) అభ్యంతరాలు స్వీకరించదగినవిగా గుర్తించడం జరిగిందన్నారు. 1 నుంచి 5 పేపర్ల వరకు పేపర్2 కి 11 మార్కులు (మాథ్స్, సైన్స్‌లకు8, సోషల్‌కు3) మొత్తం 16 మార్కులు కలపటం జరిగిందన్నారు. ఫలితాలకు సంబంధించిన వివరాలను ఎపిటెట్ వెబుసైటులో చూడవచ్చన్నారు. జనరల్ అభ్యర్థులు 60, బీసీలకు 50, ఎస్సీ, ఎస్టీలకు40 క్వాలీఫై మార్కులు గా ఉన్నాయన్నారు. పేపర్1లో 55.88 శాతం క్వాలీఫై కాగా, పేపర్2 లో 37.26 శాతం (మాథ్స్, సైన్స్), పేపర్2లో 38.22 శాతం(సోషల్), పేపర్3లో 42.60 శాతం అభ్యర్థులు క్వాలీఫై అయ్యారన్నారు. మొత్తం మీద 25 శాతం మంది అభ్యర్థులు 90మార్కులకు పైగా తెచ్చుకున్నారన్నారు. 84 మంది అభ్యర్థుల ఫలితాలను వివిధ కారణాలతో విత్‌హెల్డ్‌లో పెట్టామన్నారు. పేపర్1లో హిందీలో 509 మందికి గాను 53 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 98 మార్కులు, కన్నడలో 512కి 72 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 103 మార్కులు, తెలుగులో 1,68,842 మందికిగాను, 99,184 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 141 మార్కులు, ఉర్దూలో 3269 మందికిగాను 1079 మంది క్వాలీఫై కాగా అత్యధి కంగా 127 మార్కులు, ఒరియా 446 మందికిగాను 149 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 116 మార్కులు, తమిళ్‌లో 283 మందికిగాను, 101 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 104 మార్కులు పొందడం జరిగిందన్నారు. పేపర్2 (మేథమెటిక్స్, సైన్స్)లో హిందిలో 623 మందికి గాను 86 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 91 మార్కులు, కన్నడలో 38కి గాను 3 మంది క్యాలీఫై కాగా అత్యధికంగా 71 మార్కులు, ఒరియాలో 183 మందికిగాను 39 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 90 మార్కులు, తమిళ్‌లో 171 మందికి గాను 39 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 99 మార్కులు, తెలుగులో 96,018 మందికి గాను, 36,122 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 132 మార్కులు, ఉర్దూలో 616 మందికిగాను 97 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 120 మార్కులు పొందారన్నారు. పేపర్2 (సోషల్ స్టడీస్)లో హిందీలో 2,141 మందికి గాను 122 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 94 మార్కులు, కన్నడ లో 89 మందికి గాను 16 మంది క్యాలీఫై కాగా అత్యధికంగా 93 మార్కులు, ఒరియాలో 241 మందికి గాను 39 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 101 మార్కులు, సంస్కృతంలో 13 మందికి గాను 5 మంది క్వాలీఫై అయ్యారన్నారు. తమిళ్‌లో 109 మందికి గాను 23 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 97 మార్కులు, తెలుగులో 80,335 మందికిగాను 31,825 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 117 మార్కులు, ఉర్దూలో 1157 మందికిగాను 108 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 108 మార్కులు పొందారని తెలిపారు. పేపర్3 లో ఇంగ్లీష్‌లో 6,612 మందికి గాను, 5,248 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా పొందిన మార్కులు 122 కాగా, హిందీలో 21925 మందికి గాను 4918 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 119 మార్కులు, కన్నడలో 65 మందికి గాను 31 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 80 మార్కులు, ఒరియా 39 మందికిగాను 23మంది క్వాలీఫైకాగా అత్యధికంగా 112 మార్కులు, సంస్కృ తంలో 199 మందికి గాను 110 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 72 మార్కులు, తమిళ్‌లో 32 మందికిగాను 25 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 89 మార్కులు, తెలుగులో 29,022 మందికిగాను 14,252 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 121 మార్కులు, ఉర్దూలో 631 మందికిగాను 324 మంది క్వాలీఫై కాగా అత్యధికంగా 109 మార్కులు పొందారని మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలియజేశారు. టెట్2017 పరీక్షా ఫలితాల విడుదలలో డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ కమీషనర్ ఎ.సంధ్యారాణి, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంచాలకులుగా రంజిత్ భాషా



విజయవాడ, సూర్య బ్యూరో : ఇటీవల ఐ.ఎ.ఎస్‌గా పదోన్నతి పొంది పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంచాలకులుగా రంజిత్ భాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా క్రొత్త సంచాలకులకు గ్రామపంచాయతీ, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్యక్షులు, సెక్రటరీ, ఉపాధ్యక్షులు, కృష్ణాజిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, జిల్లా నాయకులు జి.వి శ్రీనివాసరావు, బసవలింగేశ్వరులు అభినందనలు తెలియజేశారు.

ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పుష్పయాగం



విజయవాడ, సూర్య బ్యూరో : ఇంద్రకీలాద్రిపై జగన్మాత కనకదుర్గమ్మకు సోమవారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక పుష్పార్చన నేత్ర పర్వంగా సాగింది. చామంతి పూలు, కనకాంబరం పూలు, గులాబీలు తదితర రకాల పుష్పాలతో అమ్మ వారికి పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి యమ్. పద్మ పుష్పార్చనలో పాల్గొనగా, ఆలయ చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు ప్రత్యేక పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఉభయ దాతలు, పాలకమండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మంగళ వారం ఉదయం 9 గంటలకు సంపెంగ, గులాబీ తదితర పుష్పాలతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహిస్తున్నామని ఇందులో పాల్గొనే దంపతులు రూ.2,500 చెల్లించి పాల్గొనవచ్చని ఈవో తెలిపారు.

బిజెపి పాలనలో ఫెడరల్ వ్యవస్థకు తూట్లు!



విజయవాడ, సూర్య బ్యూరో : మతోన్మాద బిజెపి పాలనలో దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తూ ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని సి.పి.ఐ. నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. కమ్యూనిస్టు ఉద్యమ దిగ్గజం చలసాని వెంకటరత్నం 46వ వర్ధంతి సందర్భంగా సోమవారం నివాళి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దోనేపూడి శంకర్ చలసాని చ్రిపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యదర్శి మందలపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ వంటి మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తూ దేశంలో అరాచకాలను సృష్టిస్తుందన్నారు. దళితులు, మైనార్టీలతో పాటు కవులు, రచయితలు, పాత్రికేయుల పై కూడా పాశవిక దాడులకు పాల్పడుతుందని చెప్పారు. రౌడీలకు అడ్డాగా మారిన విజయవాడ నగరంలో చలసాని వెంకటరత్నం వంటి ఉద్యమ దిగ్గజాలు ప్రజానీకానికి అండగా నిలబడి ప్రాణాలను సైతం త్యాగం చేశారని, రౌడీమూకలు, అసాంఘిక శక్తులకు ఎదురొడ్డి పోరాడి హత్య గావించబడ్డారని చెప్పారు. ఇటువంటి ప్రజా నాయకులను స్ఫూర్తిగా తీసుకుని మతోన్మాదం, అవినీతి, అక్రమాలపై సమరశీల పోరాటాలను సాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగుల పేరయ్య, ఈమని దాము, కంచర్ల నాగేశ్వరరావు, అన్నామలై సాంబశివరావు, మానం ఏడుకొండలు, మొగిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా చర్యలపై అవగాహనా సదస్సు



విజయవాడ, సూర్య బ్యూరో : రోడ్డు భద్రతా, నివారణా చర్యలపై అవగాహనా సదస్సు నగరంలోని శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో 'వీడు' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా 8, 9 తరగతి విద్యార్థులకు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ ఎన్. సూర్యారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా వన్‌టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ ఆర్. రాజేంద్రప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడు సంస్థ అధినేత, వ్యవస్థాపకులు ఎం.వాసు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలు రోడ్డు భద్రత నిబంధనలు చాలా అవసరమని లైసెన్స్‌లు, హెల్మెట్స్ చాలా అవసరమని, 18 సంవత్సరాల వయస్సు దాటని పిల్లలు మోటార్ సైకిల్స్ నడపరాదని, సైకిల్ తొక్కేటవ్పుడు జాగ్రత్తలు అవసర మని, ట్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌ఛార్జిలు తులసీ, సునీత, సులోచనా, లలిత, శ్రీరామ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జరిగిన అన్యాయంపై చర్చిస్తాం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశం చివరి దశకు చేరుకుందని, ఈ సమయంలో ప్రజలందరూ రాష్ట్రం అభివద్ధి కోసం ముందుకు రావాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోరుతూ నగరంలో సోమవారం ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్రం హోదా ఇవ్వకుంటే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవ్వాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మధు, సీపీఎం రాష్ట కార్యదర్శి రామకష్ణ, హీరో శివాజీ, కొణతాల రామకష్ణ, ఎపిసిసి వైస్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి తదితరులు పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ హోదా చివరి దశకు చేరుకుందన్నారను. దేశం మొత్తం ఏపీకి జరిగిన అన్యాయం మీద చర్చిస్తుందని తెలిపారు. హోదా కోసం పోరాటం చేస్తున్న వాళ్లని అరెస్టులతో ఇబ్బంది పెడుతున్నారని వ్యాఖ్యానించారు. చిత్తశుద్ధి లేని నాయకుడు చంద్ర బాబు అని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక ష్ణ మాట్లాడుతూ హోదా పోరాటం ఢిల్లీకి షాక్ కొట్టే విధంగా ఉండాలన్నారు. రైళ్లు, జాతీయ రహదారుల నిర్బంధం చేయాలని అప్పుడే కేంద్రంలో చలనం వస్తుందన్నారు. ఇదే అంతిమ పోరాటం కావాలని, ఇప్పుడే తేల్చుకోవాలని, మళ్ళీ సమయం రాదు అన్నారు. కాంగ్రెస్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు తులసీరెడ్డి మాట్లాడుతూ 2014 ఫిబ్రవరి 20 రాజ్యసభలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ విభజన ఆంధ్రప్రదేశ్ అభివద్ధికి ఆరు హామీలు ఇచ్చారు. 108 సెక్షన్స్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని హామీలు నెరవేర్చాలి. చావు రేవో పరిస్థితి మనది. మోడీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం గురించి పార్లమెంట్‌లో చర్చిస్తుందా లేకపోతే పారిపోతుందో చూడాలన్నారు. గతంలో సోనియాగాంధీ ఒక తీర్మానం చేసిందని, కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన హామీలను 2019లో అధికారంలోకి రాగానే అమలు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

విజయవాడలో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ కష్ణలంకలో నాగమణి అనే మహిళా కాని స్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసు కుంది. నాగమణి విజయవాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ లో నేరపరిశోధన విభాగం (సీసీఎస్)లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె గత రాత్రి విధు లు నిర్వహించి ఇంటికి వెళ్ళి ఆత్మహత్యకు పాల్ప డినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కష్టలంక పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాగమణి ఆత్మహత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యేక హెూదా కోసం పోస్టుకార్డు ఉద్యమం



తిరుపతి, సూర్య ప్రతినిధి : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులు విన్నూత్న రీతిలో నిరసన తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఆవశ్యకతను వందలాది పోస్ట్ కార్డులపై రాసి ప్రధాని నరేంద్ర మోదీ చిరునామాకు పోస్ట్ చేశారు. చదువు పూర్తయిన తమ భవిష్యత్ అంధకారంగా మిగిలిపోతుందని, రాష్ట్రానికి తక్షణమే హోదా ప్రకటించి తమను ఆదుకోవాలని ఉత్తరాల్లో విద్యార్థినులు ప్రధానిని కోరారు. విద్యార్థులు చేపట్టిన ఈ ఉద్యమానికి తిరుపతి శానసభ్యురాలు సుగుణమ్మ మద్దతు పలికారు. రాష్ట్రానికి విభజన హామీలను నెరవేర్చకుండా కేంద్రం మోసం చేసిందని విమర్శించారు.



విభిన్నంగా సాగిన కాంగ్రెస్ ప్లీనరీ



కాంగ్రెస్ పార్టీ 84వ ప్లీనరీ సమావేశాలు రెండ్రోజుల పాటు జరిగాయి. రాహుల్‌గాంధీ కాంగ్రెస్ అధ్యక్ష స్ధానం అందుకున్న తదుపరి తొలిసారిగా జరిగిన ఈ సమావేశాలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి నేతలు భారీగా హాజరయ్యారు. కేంద్రంలో తిరిగి అధికారం అందుకునే దిశగా తీసుకోవాల్సిన నిర్ణయాలతో పాటు పలు అంశాలపై ఈ సందర్భంగా చర్చలు జరిగాయి. పార్టీ కేడర్‌కు దశ, దిశ నిర్ధేశం చేస్తూ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, పార్టీ సీనియర్ నేతలు మాట్లాడుతూ, దేశాన్ని పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ కారణంగా దేశంలో అల్లకల్లోలం ఏర్పడుతోందని, దేశాన్ని విభజించు, పాలించు తరహాలో అధికారమే లక్ష్యంగా ప్రజలను విడగొడుతోందని, ప్రజలలో వస్తున్న మార్పుకు ఇటీవల కాలంలో జరిగిన పలు ఉప ఎన్నికలలో కాంగ్రెస్‌తో పాటు బిజెపియేతర పక్షాల విజయం, రానున్న కాలంలో పార్టీ విజయానికి దిక్సూచని చెప్పుకొచ్చింది ప్లీనరీ



ఏఐసీసీ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలు ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయనే చెప్పాలి. ఈ తాజా సమావేశాలు 2019 ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణను మార్గనిర్దేశం చేసినట్టే కనిపిస్తోంది. వచ్చే ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణకు పార్టీ సీనియర్ నేతలు తొలిరోజు తుది రూపునిచ్చారు. అలాగే గతానికి భిన్నంగా నేతల కంటే కార్యకర్తలపైనే ఎక్కువ దృష్టి పెట్టా రు. ముఖ్యంగా క్షేత్ర స్ధాయిలో జరుగుతున్న ఇబ్బందులను ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రూపొందించేందుకు వీలుగా కార్యకర్తలు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వటం ఈ ప్లీనరీ ప్రత్యేకతగా చెప్పాలి. ఈ ప్లీనరీలో పలు రాజకీయ తీర్మానాలతో పాటు వ్యవసాయం, ఉద్యోగాలు, పేదరిక నిర్మూలనపై మరొక తీర్మానాన్ని ఆమోదించారు.దేశం అభివృద్ధిపథంలో నడవాలంటే.. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందేనని, దేశంలోని ప్రస్తుత సమస్యల పరిష్కారం దిశగా పలు తీర్మానాలు చేయనున్నామని.. రాహుల్ నాయకత్వంలో ఏపీలో అధికారంలోకొస్తామని.. భరోసా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజలంతా అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్నారని.. దేశాన్ని ముందుకు నడిపించేది చేయి గుర్తేనని ఈ సమావేశాల్లో ప్రారంభోపన్యాసం చేసిన రాహుల్ గాంధీ అన్నారు. ఇటు ఈ సమావేశాల్లోనే 2019 ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివిధ తీర్మానాలను ఆమోదించనున్నారు.

కాంగ్రెస్ దేశానికి గొంతు క కాగా.. బీజేపీది కేవలం ఒక ఆర్గనైజనేషన్ గొంతుక మాత్రమేనని నినదించిన అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈ సందర్భంగా. దేశం కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంతో ఆశిస్తోందని తెలిపారు. కీలక సమస్యల విషయంలో ప్రధాని మౌనం వహించడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన విమర్శలు ఇప్పుడు సర్వత్రా చర్చనీ యాంశమైంది. బిజెపి అధికారంలోకి వస్తే అవినీతిని పారదోలతామని, నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తామని, ప్రజలకు మంచి రోజులు వస్తాయని ప్రధాని మోడీ గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన విషయాన్ని జనంలోకి తీసుకువెళ్లడంతో పాటు నీరవ్ మోదీ, లలిత్ మోదీల ప్రస్తావన తీసుకొచ్చిన రాహుల్.. ఆర్థిక మోసాలకు పాల్ప డిన వారితో ప్రధాని మోదీని పోలుస్తూ, ఆర్థిక నేరాలకు పాల్పడిన 31మందిని దేశం విడిచి పారిపోయాలా చేసింది భారతీయ జనతాపార్టీయేనని ఆరోపనల పరంపర కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రజల్ని మోసం చేశారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు ఎక్కుపెడుతునే.దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతోందంటూ ప్రపంచం మొత్తం కోడై కూస్తున్నా... ప్రధాని మాత్రం అచ్చే దిన్ అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుతం భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద ముప్పు నిరుద్యోగమే. కాని ప్రధానమంత్రి ఈ విషయాన్ని గ్రహించకపోవడం మన దురదృష్టం. ఆయన అచ్చేదిన్‌కు ఎక్కడ దెబ్బతగులుతుందన్న భయంతోనే ప్రధాని ఈ వాస్తవాన్ని తిరస్క రిస్తున్నారని. తయారీ రంగంలో అభివృద్ధి చెందకపోతే భారత్ తీవ్రమైన నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త పాల్ క్రుగ్మాన్ చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ, ఇదే ధోరణి దేశంలో సాగితే భారత్ భవిత అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు.

గుజరాత్ ఎన్నికల సమయంలో నేను దేవాలయాలను సందర్శించడంపై తనపై బిజెపి నేతలు చేసిన విమర్శలపైనా రాహుల్ స్పందిస్తూ, నేను గుళ్లకెళ్తాను, మసీదులకెళ్తా, చర్చిలకు కూడా వెళ్తానంటూ అయితే ప్రధానికి, అధికార బిజెపికి వెనుక ఉన్న ఆరెస్సెస్ దేశంలో హింసను, అప్పృశ్యతను మాత్రమే ప్రోత్సహిస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్న విషయాన్ని ఆ పార్టీ నేతలు మరచిపోతున్నట్లున్నారని రాహుల్ దుయ్యబట్టారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య పోరును కౌరవులు, పాండవుల మధ్య జరిగిన మహాభారత యుద్ధంతో పోల్చారు. బీజేపీ, ఆరెస్సెస్ కౌరవుల్లా అధికారం కోసం పోటీ పడుతున్నాయని, సాక్షాత్తు బీజేపీ జాతీయాధ్యక్షుడు హత్య కేసులో నిందితుడని రాహుల్ మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సోనియా గాంధీ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో మోదీ ఇచ్చిన నినాదాలు 'సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్, న ఖావుంగా...న ఖానేదూం గా'...నాటకమేనని తేలిపోయిందని విమర్శించారు. దేశ ప్రజల ఆకాంక్షలను కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే నెరవేర్చగలదని పేర్కొంటూ, రాజ్యాంగ సంస్థలపై దాడులు, పార్లమెంటును నిర్లక్ష్యం చేయడం, మతపరంగా దేశాన్ని విభజించడం, విపక్షాలను టార్గెట్ చేసే మోది ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని సోనియా స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో విజయాన్ని ఆహ్వానిస్తూ... కాంగ్రెస్ విజయమే దేశ విజయమని సోనియా పేర్కొన్నారు. ఈ పరిస్థితులను మార్చి, మళ్లీ దేశాన్ని ఒక్కటిగా చేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపైనే ఉందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశానికి సరైన దిశా నిర్దేశం చేయగలదని చెప్పారు.



పలు తీర్మానాలకు చోటు :

ఎన్నికల్లో పారదర్శకతపై భరోసా కల్పించేందుకు మళ్లీ పేపర్ బ్యాలెట్ విధానాన్ని అమల్లోకి తేవాలని కాంగ్రెస్ పార్టీ భారత ఎన్నికల సంఘాన్ని కోరుతూ కాంగ్రెస్ ప్లీనరీ ఒక రాజకీయ తీర్మానం చేసింది. ఎలక్ట్రోరల్ వ్యవస్థ సమగ్రతపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు... ఓటింగ్, కౌంటింగ్ విధానాల్లో పారదర్శకత ఉండాలని తిరికి కాగితపు బ్యాలెట్‌ని ప్రవేశ పెట్టడం ద్వారా మాత్రమే అధి సాధ్యమని పేర్కొంది.జమిలి ఎన్నికలు నిర్వహించాలన్న బీజేపీ నిర్ణయాన్ని కూడా ప్లీనరీ తప్పుపట్టింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహిం చాలన్న బీజేపీ నిర్ణయం కూడా తప్పే. ఇది రాజ్యాంగ విరుద్ధమైన విధానం. కార్యాచరణ కూడా అసాధ్యమే.. అని ఈవీఎంల దుర్వినియోగంపై రాజకీయ పార్టీలు, ప్రజల్లో భయాందోళనలు నెలకొన్న తరుణంలో ప్రజల తీర్పునకు భిన్నంగా ఫలితాలు వెలువడుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయి అని, ఈ క్రమంలో జరిగే జమిలి ఎన్నికలు బిజెపి స్వలాభం కోసం చూసుకుం టుందని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే ఆర్థిక, విదేశాంగ, భద్రత, ఉద్యోగాలు, పేదరిక నిర్మూలనతో పాటు వ్యవసాయ విధానాలపై కూడా ప్రత్యేక తీర్మానాలు ఆమోదించింది. ఈ సమావేశంలో అనేక సలహాలు, సూచనలు వచ్చాయని, తీర్మానాల్లో వాటిని పొందుపర్చాలని రాహుల్ గాంధీ ఆదేశించారని పార్టీ తెలిపింది

ఏపి ప్రత్యేక హోదా మాతోనే...

ఆనాడు తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎపి విభజన చట్టంలో ప్రధాని మన్మోహన్ సింగ్ పొందుపరిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే అంశాన్ని ఎన్డియే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తోందని కాంగ్రెస్ ప్లీనరీ ఆరోపించింది. ఎపికి ప్రత్యేక హోదా అంశంపై కాంగ్రెస్ పార్టీ 84 వ ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎపికి ప్రత్యేక హోదా తో పాటు వ్యవసాయం, విద్యుత్ తదితర అంశాలపై చర్చించి ప్లీనరీ సమావేశంలో ఆమోదించామని కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రాగానే ఏపికి ప్రత్యేక హోదా కచ్చితంగా ఇస్తామని చెప్పారు.



సూర్య సినిమా

బన్నీ.. ది బిగ్ బాస్?



త్రివిక్రమ్, రాజమౌళి సినిమాల్లో డిఫరెంట్ గెటప్స్‌తో నటిస్తున్న ఎన్టీఆర్.. బిగ్‌బాస్ సీజన్-2కి వ్యాఖ్యాతగా వ్యవహరించే అవకాశం లేని నేపథ్యంలో ఎన్టీఆర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు స్టార్‌మా గత కొన్ని రోజులుగా సన్నాహాలు చేస్తోందనే విషయం తెలిసిందే. విశ్వసనీయ సమాచారం మేరకు బన్నీ బిగ్‌బాస్ కానున్నారని తెలుస్తోంది. హీరోగా మంచి ఊపు మీదుండి, స్వతహా మంచి మాటకారి అయిన బన్నీ.. బిగ్‌బాస్ యాంకర్‌గానూ బ్రహ్మాండంగా రాణించగలడని స్టార్‌మా చేసిన సర్వేలో వెల్లడయ్యిందని, ఈ విషయమై ఇప్పటికే ఇక నిర్ణయం తీసుకొని, దానిని అనఫిషియల్‌గా లీక్ చేసిన స్టార్‌మా.. వస్తున్న ఫీడ్ బ్యాక్ పట్ల పూర్తి సంతృప్తిగా ఉందని, త్వరలోనే దీనికి సంబంధించిన వార్త అధికారికంగా వెల్లడి కానుందని తెలుస్తోంది!!

ఒకవైపు గర్వం... ఇంకోవైపు అసూయ!



రామ్‌చరణ్-సమంత హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'రంగస్థలం'. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సుకుమార్ దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, సి.వి.ఎం(మోహన్) ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ వైజాగ్ ఆర్.కె.బీచ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, చరణ్, ఉపాసన, సమంత, పూజా హెగ్డే, అనసూయ, ఆది పినిశెట్టి, సుకుమార్, నిర్మాతలు నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, సి.వి.ఎం(మోహన్), రామ్ లక్ష్మణ్, చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. 'సినిమాను నేను చూశాను. ప్రేక్షకులందరినీ నాకు ఖైదీ సినిమా ఎలాగో.. రామ్‌చరణ్‌కి ఇది స్టార్‌స్టేటస్‌ను పెంచే సినిమా అవుతుంది. చరణ్ ఇంత మంచి సినిమా చేసినందుకు ఆర్టిస్ట్‌గా ఈర్ష్య పడుతున్నాను. ఓ తండ్రిగా గర్వపడుతున్నాను. హీరో క్యారెక్టర్‌ను డీ గ్లామరైజ్ చేయించి ..చరణ్ కెరీర్‌లో ఓ తలమానికమైన సినిమాను చేసిన సుకుమార్‌కి నా అభినందనలు. సుకుమారే ఈ సినిమాకు కర్త, కర్మ, క్రియగా సినిమాను ముందుకు నడిపించాడు. దేవిశ్రీప్రసాద్ చాలా మంచి బాణీలను అందించాడు.

రామ్‌చరణ్ మాట్లాడుతూ.. . సమంతతో నటించేటప్పుడు ఓ ఎనర్జీ వస్తుంది. తను మంచికో ఆర్టిస్ట్. అనసూయగారికి థాంక్స్. దేవిశ్రీప్రసాద్ అద్భుతమైన సంగీతాన్ని ఇచ్చాడు. తనతో నేను చేసిన రెండో సినిమా ఇది. నా అమ్మానాన్నలతోపాటు ఫ్యాన్స్ గర్వపడే సినిమాను సుకుమార్ నాకు ఇచ్చారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ థాంక్స్' అన్నారు.

సుకుమార్ మాట్లాడుతూ.. 'చిరంజీవిగారు రాజకీయాల్లోకి వస్తున్నప్పుడు ముఖ్యమంత్రి పదవి కంటే చిరంజీవి అనే పదవి పెద్దది కదా అయనెందుకు రాజకీయాల్లోకి వస్తున్నారని దేవిశ్రీప్రసాద్ అన్నాడు. అలాంటి చిరంజీవిగారు సినిమా చూసి అప్రిసియేట్ చేయడం చాలా గర్వంగా ఉంది' అన్నారు!!

మామా అల్లుళ్ల కలయికలో..!





మల్టీ స్టారర్ మూవీస్ చేయడంలో వెంకటేష్ ముందుంటారన్న విషయం తెలిసిందే. మహేష్ బాబుతో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు', రామ్‌తో 'మసాలా' సినిమాలు చేసిన వెంకటేష్ ఇప్పుడు తన మేనల్లుడు (సోదరి కుమారుడు) చైతన్యతో ఒక సినిమా చేయబోతున్నారు! రవితేజతో తీసిన 'బలుపు' ద్వారా దర్శకుడిగా పరిచయమై, పవన్ కళ్యాణ్‌తో 'సర్దార్ గబ్బర్ సింగ్', ఎన్టీఆర్ త్రిపాత్రాభినయంతో 'జై లవకుశ' చిత్రాలు రూపొందించిన యువ దర్శకుడు బాబీ చెప్పిన కథను సురేష్‌బాబు ఓకే చేశారని.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ-కోన ఫిలిం కార్పొరేషన్‌లతో కలిసి ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ నిర్మించనున్నదని సమాచారం అందుతోంది.

వెంకీ, చైతూల సరసన నటించే హీరోయిన్స్ కోసం ఇప్పటికే అన్వేషణ మొదలయ్యిందని, త్వరలోనే ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందన్నది రామానాయుడు స్టూడియో వర్గాల భోగట్టా!!

ప్రతి ఫ్రేమూ వేణు ఊడుగుల ప్రతిభకు అద్దం పడుతుంది!

-నీదీ నాదీ ఒకే కథనాయకుడు శ్రీవిష్ణు



అప్పట్లో ఒకడుండేవాడు, మెంటల్ మదిలో' చిత్రాలతో విజయాలు సాధించి తాజాగా 'నీదీ నాదీ ఒకే కథ'తో హీరోగా హ్యాట్రిక్ కొట్టేందుకు వస్తున్నాడు శ్రీవిష్ణు. వేణు ఊడుగుల దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రం ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర కథానాయకుడు శ్రీవిష్ణు మీడియాతో ముచ్చటించారు!

గ్రామీణ నేపథ్యంలో.. మిడిల్ క్లాస్ అబ్బాయిగా నటించిన చిత్రం 'నీదీ నాదీ ఒకే కథ'. ఇందులో నేను చేసిన క్యారక్టర్‌తో కుర్రాళ్లంతా కనెక్ట్ అయితే.. నా ఫాథర్ రోల్‌తో పెద్దవాళ్లంతా కనెక్ట్ అవుతారు. ప్రముఖ దర్శకులు దేవీప్రసాద్‌గారు ఈ క్యారక్టర్ చేశారు. మొదట్లో.. ఆయన ఎలా చేస్తారో అనుకున్నాం. కానీ మేమనుకున్నదానికంటే ఆయన చాలా బాగా చేశారు. పూర్తి న్యాయం చేశారు.

ఇక ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్న వేణు ఊడుగుల ప్రతి ఫ్రేమ్ చాలా చక్కగా మలిచాడు. ఈ సినిమా రిలీజ్ అయ్యాక అతనేంటన్నది అందరికీ తెలుస్తుంది. సన్నివేశాలన్నీ చాలా సహజసిద్ధంగా ఉంటాయి. చిన్న చిత్రాల్లో ఇదొక చిన్న ట్రెండ్ సెట్టర్ అవుతుందనే నమ్మకముంది. హీరోయిన్‌గా చేసిన శాంటా టైటస్ చాలా బాగా చేసింది. సురేష్ బొబ్బిలి ట్యూన్ చేసిన పాటలకు మంచి స్పందన వస్తోంది.

కచ్చితంగా హీరోగానే చేయాలనే నియమమేమీ నేను పెట్టుకోలేదు. నాకు నచ్చితే ఎంత చిన్న క్యారక్టర్ అయినా చేస్తాను. 'ఉన్నది ఒక్కటే జిందగీ'లో నేను చేసిన క్యారక్టర్‌ని నేను చాలా లవ్ చేశాను. ఇప్పుడు 'వీరభోగవసంత రాయలు'లో నారా రోహిత్, సుధీర్, శ్రీయలతో కలిసి నేను కూడా ఒక క్యారక్టర్ చేస్తున్నాను. ఇది కాకుండా నేను చేస్తున్న మరో సినిమా 'తిప్పరా మీసం'.

ఈ జెనరేషన్ హీరోల్లో దుల్కర్ సల్మాన్ (మల్లూవుడ్), రాజకుమార్‌రావు (బాలీవుడ్) ఇష్టం. కథ, కథనాల పరంగా పెద్దగా ప్రయోగాలు చేయకుండా సాంకేతికంగా ప్రయోగాలు చేస్తూ సినిమాలు చేయాలన్నది నా కోరిక!!

అందాల పోట్లగిత్త.. అనసూయత్త



బుల్లి తెర అనుష్కగా.. యూత్‌లో విపరీతమైన ఫాలోయింగ్ కలిగిన అనసూయ 'రంగస్థలం'లో అత్త పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో అనసూయ పోషిస్తున్న పాత్ర పేరు రంగమ్మ. హీరో రామ్ చరణ్ మాత్రం ముద్దుగా 'రంగమ్మత్త' అని పిలుచుకుంటుంటాడు.

ఈ చిత్రంలో తన లుక్‌ని ఇప్పటివరకు తన ఫ్యాన్స్ తో పంచుకోకుండా ఉండేందుకు ఎంతో కష్టపడిన అనసూయ.. వైజాగ్‌లో 'రంగస్థలం' ప్రీ రిలీజ్ ఫంక్షన్ జరిగి 24 గంటలు కూడా కాకముందే ట్విట్టర్ ద్వారా రివీల్ చేసేసి.. తన ఫ్యాన్స్‌ని పరమానందభరితుల్ని చేసింది.

సెల్ఫీ కోసం తన వెంట పడిన కుర్రాడి సెల్ ఫోన్ నేలకేసి కొట్టి వివాదంలో ఇరుక్కున్నప్పటినుంచి ట్విట్టర్‌కి దూరంగా ఉంటున్న అనసూయ.. 'రంగస్థలం'లో తన లుక్ పోస్ట్ చేయడం ద్వారా మళ్ళీ సోషల్ మీడియాలో రీ-ఎంట్రీ ఇచ్చింది!!

ఎస్.కె.ఎన్ టాక్సీవాలా లుక్ త్వరలో



పెళ్లి చూపులు, అర్జున్‌రెడ్డి' చిత్రాలతో స్టార్‌డమ్ తెచ్చుకున్న విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం టాక్సీవాలా. టాలీవుడ్ అగ్రనిర్మాణసంస్థలు జిఏ-2 మరియు యువి పిక్చర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఎస్ కె ఎన్ నిర్మాత. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అర్జున్‌రెడ్డితో విజయ్ దేవరకొండకి యూత్‌లో ఏర్పడిన క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని, ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోకుండా టాక్సీవాలా చిత్రం రూపుదిద్దుకుంటోందని, విజయ్ కెరీర్లో మరో మైలురాయిగా నిలిచిపోయే చిత్రంగా టాక్సీవాలా ఉండబోతోందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని, మే 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడదులవుతున్న ఈ చిత్రం మెదటి లుక్‌ని మార్చి 23న విడుదల చేస్తున్నామని నిర్మాత ఎస్.కె.యన్ చెబుతున్నారు. అనేక సూపర్‌హిట్ చిత్రాలకు పి.ఆర్.వోగా, కొన్ని చిత్రాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, సహ నిర్మాతగా వ్యవహరించి, పూర్వాశ్రమంలో ఫిలిం జర్నలిస్ట్ అయిన ఎస్.కె.ఎన్ 'టాక్సీవాలా'తో నిర్మాతగా మారుతుండడం విశేషం!!

కరీనా కాదన్నాకే.. కంగనాకు!



దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తనయుడు ప్రకాష్ కోవెలమూడి దర్శకుడిగా తన మూడవ ప్రయత్నం బాలీవుడ్‌లో చేస్తుండడం తెలిసిందే. 'మెంటల్ క్యా హై' పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రంలో కంగనా రనౌత్ నటించనుంది. అయితే కంగనా కంటే ముందు కరీనా కపూర్‌ని ఈ పాత్ర కోసం సంప్రదించారని, కారణాంతరాల వల్ల కరీనా కాదన్నాకే ఈ పాత్ర కంగనాకు దక్కిందని తెలుస్తోంది!



కమాన్ కత్రినా అంటున్న ధావన్





ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు డేవిడ్ ధావన్ తన కుమారుడు వరుణ్ ధావన్ కెరీర్‌కి తిరుగులేని పునాది వేయడం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్‌లో ప్రామిసింగ్ హీరోగా పేరు తెచ్చుకొన్న వరుణ్ ధావన్ తాజాగా కత్రినాకైఫ్‌తో జత కట్టబోతున్నాడు.

వరుణ్ ధావన్ నటిస్తున్న 'అక్టోబర్' త్వరలో విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ట్రయిలర్‌కు చాలా మంచి స్పందన వస్తోంది. కాగా క్రేజీ హీరోయిన్ అనుష్క శర్మతో ధావన్ నటిస్తున్న 'సూయి ధాగా' ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.

ఒక చిత్రం విడుదలకు సిద్ధమై, మరో చిత్రం షూటింగ్‌లో ఉండగానే తన కుమారుడికి మరో ఇంట్రెస్టింగ్ ప్రోజెక్ట్ చేశాడు డేవిడ్ ధావన్. డాన్స్ థ్రిల్లర్‌గా.. రెమో డిసౌజా దర్శకత్వంలో ప్రఖ్యాత నిర్మాణ సంస్థ టి.సిరీస్ నిర్మించనున్న చిత్రంలో వరుణ్ ధావన్ నటించనున్నాడు. ఇదే పెద్ద విశేషమైతే, ఈ చిత్రంలో కత్రినా కైఫ్ నటించనుండడం మరో విశేషం.

నేటి తరం హీరోల్లో వరుణ్ ధావన్‌కి మంచి డాన్సర్‌గా పేరుంది. ఇక కత్రినాకైఫ్ డాన్సింగ్ స్కిల్స్ గురించి తెలిసిందే. 'జబ్ తక్ హై జాన్, ధూమ్-3' వంటి చిత్రాల్లో కత్రినా చేసిన డాన్సులకు ఫిదా అవ్వనివాళ్లు లేరు. అందుకే వరుణ్-కత్రినా కాంబినేషన్‌లో డాన్స్ ఓరియంటెడ్ సినిమా అనగానే క్రేజ్ ఒక రేంజ్‌లో ఏర్పడుతోందని తెలుస్తోంది!!

సెకండ్ ఇన్నింగ్స్ శుభారంభమిచ్చేనా?



90వ దశకంలో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి అందరు అగ్ర కథానాయకులతో జత కొట్టి, ప్రేక్షకుల హృదయాలను హోల్‌సేల్‌గా కొల్లగొట్టిన రంభ.. తెలుగులోనే కాదు, తమిళ, మలయాళ, కన్నడ సినిమాలతోపాటు భోజపురి సినిమాలు సైతం చేసి హీరోయిన్‌గా ఒక వెలుగు వెలిగింది.

స్వతహా మంచి డాన్సర్ అయిన రంభ.. పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ సినిమాల్లో ఐటెం సాంగ్స్ చేయడం కూడా తెలిసిందే. ఆరేడేళ్ల క్రితం పెళ్లి చేసుకొని కెనడాకు వెళ్ళిపోయిన రంభ వైవాహిక జీవితం అంత బాగున్నట్లు లేదు.

కారణాలు ఏమైనా.. నిన్నటి మేటి కథానాయిక రంభ మళ్ళీ టాలీవుడ్‌లో రీఎంట్రీ ఇస్తోంది. సప్తగిరి హీరోగా నటిస్తున్న సినిమాలో ఓ ప్రధాన పాత్ర పోషిస్తున్న రంభ.. యువ హీరోలకు తల్లి, అత్త పాత్రలు చేసేందుకు ఆసక్తి చూపుతోందని సమాచారం.

మరి సెకండ్ ఇన్నింగ్ రంభకు శుభారంభమిస్తుందా లేదా అన్నది చూడాలి!!



టార్చిలైట్ వెలుతురులోనే మహిళకు సర్జరీ

పాట్నా: బీహార్‌లో ఓ దిగ్భ్రాంతికరమైన సంఘటన చోటుచేసుకుంది. రాష్ట్రంలోని ఓ హాస్పిటల్‌లో ఓ మహిళకు సర్జరీ చేయాల్సిన సమయంలో విద్యుత్ లేకపోవడంతో వైద్యులు టార్చిలైట్ వెలుతురులోనే ఆపరేషన్ చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. సహార్సాలోని సదర్ ఆసుపత్రిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాల్లోకెళితే...ఏదైనా సమస్య వచ్చి కరెంటు పోతే సదర్ ఆసుపత్రిలో జనరేటర్ సదుపాయం లేదు. అందువల్ల వైద్యులు టార్చిలైటు వెలుతురులోనే సర్జరీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటనకు సంబంధించి ఏఎన్ఐ వార్తా సంస్థ విడుదల చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఇందులో సర్జరీ చేస్తున్న వ్యక్తి సాధారణంగా వైద్యులు ధరించే తెలుపు రంగు దుస్తులకు బదులుగా ఖాకీ చొక్కా వేసుకుని ఉండటాన్ని గుర్తించవచ్చు. అంతేకాక రోగికి కుట్లు వేస్తున్నప్పుడు అక్కడే పలువురు గుమిగూడి ఉన్నారు. గతంలో ఖగారియాలోని ఓ ఆసుపత్రిలో మొబైల్ ఫోన్ టార్చిలైటు వెలుతురులో ఓ రోగికి ఆపరేషన్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చిన కొద్దిరోజులకే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా, గత డిసెంబరులో యూపీలోని ఉన్నావో జిల్లాలో సుమారు 32 మందికి ఈ తరహాలోనే కంటి ఆపరేషన్ చేసినట్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై ఆసుపత్రి అధికారులు ఇంతవరకు ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం గమనార్హం. బీహార్, యూపీ రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు ఇటీవల కాలంలో వెలుగుచూస్తుండటంతో ఆయా రాష్ట్రాల్లో వైద్య సేవల పరిస్థితిని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు.

అన్ని రంగాల్లో విఫలమైన మోడీ ప్రభుత్వం

- విపక్షాలు కలిస్తే 'మోదీ ముక్త్ భారత్'
- అక్షయ్ కుమార్ భారతీయుడు కాదు
- శ్రీదేవి దేశానికి ఏం సేవ చేసింది?
- మహారాష్ట్ర నవనిర్మాణ సేన పార్టీ అధినేత రాజ్ ఠాక్రే
- 'మోదీ ముక్త్ భారత్' పిలుపుతో ముంబైలో ఉద్రిక్తత



ముంబై: 2019 ఎన్నికల్లో నరేంద్ర మోదీ నుంచి భారతావనికి విముక్తి కలిగించేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే వ్యాఖ్యానించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని ఆరోపించిన ఆయన, 2019 నాటికి 'మోదీ ముక్త్ భారత్' తన లక్ష్యమని అన్నారు. ముంబైలోని శివాజీ పార్క్ లో పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన ఆయన, నరేంద్ర మోదీ తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. ఎన్డీయేకు వ్యతిరేకంగా అన్ని విపక్ష పార్టీలూ ఒకే దారిలో నడవాలని పిలుపునిచ్చారు. 1947లో ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఆపై 1977లో అత్యవసర పరిస్థితుల తరువాత జరిగిన ఎన్నికల్లో ఇంకోసారి స్వాతంత్ర్యం వచ్చిందని, ఇక 2019లో మోదీ నుంచి ప్రజలకు ముక్తిని కలిగించడం ద్వారా మూడోసారి స్వాతంత్ర్యం వస్తుందని రాజ్ థాకరే అన్నారు. పెద్ద నోట్ల రద్దుపై విచారణ జరిపిస్తే, స్వతంత్ర భారతావనిలో అతిపెద్ద కుంభకోణం అవుతుందని అన్నారు. మహారాష్ట్రలో భూగర్భ జలాలు చాలా వేగంగా అడుగంటి పోతున్నాయని ఇస్రో ఇచ్చిన నివేదికను ప్రస్తావించిన ఆయన, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ కేంద్ర సర్కారుకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన అవిశ్వాస తీర్మానం విషయంలో శివసేన ఎంపీ అరవింద్ సావంత్ ఆశ్చర్యపరిచే ప్రకటన చేశారు. ఇన్నాళ్లూ మోదీ సర్కారును తెగ విమర్శిస్తున్న శివసేన గతంలోనే ఎన్డీయే నుంచి బయటకు రావడం, బీజేపీతో మిత్రత్వానికి ముగింపు పలకడం తెలిసిందే. కేంద్ర సర్కారుకు వ్యతిరేకంగా లభించిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ ఆ పార్టీ విమర్శలు చేస్తూ వస్తోంది. అయితే, ఈ రోజు ఆ పార్టీ ఎంపీ అరవింద్ సావంత్ ఇందుకు భిన్నమైన ప్రకటన చేశారు. టీడీపీ ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానంపై ఏఎన్ఐ వార్తా సంస్థ స్పందన కోరగా, మేం ప్రభుత్వానికి మద్దతు పలకడం లేదు. అలాగని విపక్షానికీ మద్దతు ఇవ్వడం లేదు. మేం దూరంగా ఉంటాం అంటూ ఆయన ప్రకటన చేశారు. టీడీపీ అవిశ్వాసంపై బీజేడీ, టీఆర్ఎస్ సహా కొన్ని పార్టీలు ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, శివసేన నిర్ణయం వెనుక ఏమున్నదీ రానున్న రోజుల్లో తేలిపోనుంది. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ భారతీయుడు కాదని మహారాష్ట్ర నవనిర్మాణ సేన పార్టీ అధినేత రాజ్ ఠాక్రే సంచలన ఆరోపణలు చేశారు. ముంబైలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, అక్షయ్ కుమార్ పాస్ పోర్ట్ లో కెనడియన్ గా ఉందని అన్నారు. వికీపీడియా కూడా ఆయన భారత్ లో పుట్టిన కెనడియన్ గానే చూపిస్తోందని తెలిపారు. ఒకప్పటి నటుడు మనోజ్ కుమార్ అడుగుజాడల్లో అక్షయ్ కుమార్ నడిచే ప్రయత్నం చేస్తున్నాడని రాజ్ ఠాక్రే విమర్శించారు. మోదీ ముక్త భారత్ కోసం కలిసికట్టుగా నడవాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సినీ నటి శ్రీదేవి దేశానికి ఏం సేవ చేసిందని ఆమె భౌతికాయంపై తివర్ణ పతాకం ఉంచారని ఆయన ప్రశ్నించారు. అధికార లాంఛనాలతో ఆమెకు ఎందుకు అంత్యక్రియలు నిర్వహించారని ఆయన నిలదీశారు. బీజేపీయేతర ముఖ్యమంత్రి ఇలా వ్యవహరించి ఉంటే మీడియా గగ్గోలు పెట్టి ఉండేదని, మోదీ పట్ల ఉన్న భయంతోనే మీడియా మౌనం వహించిందని ఆయన విమర్శించారు. భారత దేశానికి ప్రధాని మోదీ నుంచి విముక్తి (మోదీ ముక్త్ భారత్) కల్పించాలంటూ మహారాష్ట్ర నవ నిర్మాణ సేన అధినేత రాజ్ థాకరే ఇచ్చిన పిలుపు ముంబైని షేక్ చేస్తోంది. ఆయన ఇచ్చిన పిలుపుతో పార్టీ కార్యకర్తలు గుజరాతీలపై దాడులకు పాల్పడుతున్నారు. ముంబై-అహ్మదాబాద్ హైవేపై ఉన్న దాబాలపై ఎంఎన్ఎస్ కార్యకర్తలు దాడి చేశారు. ముంబై శివార్లలోని వసాయ్ లో గుజరాతీల దుకాణాలను టార్గెట్ చేశారు. షాపుల సైన్ బోర్డును ధ్వంసం చేశారు. గుజరాతీల ఆస్తులపై ఎంఎన్ఎస్ కార్యకర్తలు దాడులు చేయడం ఇదే తొలిసారి కాదు. గత ఏడాది జులైలో కూడా ముంబై, దాదర్ లలో దాడులు చేశారు. ప్రస్తుతం నెలకొన్న పరిణామాలతో ముంబైలోని గుజరాతీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

రామజన్మభూమిలో మసీదు లేనేలేదు

ద్వారకా పీఠం శంకరాచార్య వివాదాస్పద వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: అయోధ్యలోని వివాదాస్పద రామజన్మభూమిలో మసీదు అనేది లేనేలేదని ద్వారకా పీఠం శంకరాచార్య స్వామి స్వరూపానంద సరస్వతి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1992లో మితవాదులు అక్కడ ధ్వంసం చేసింది ఓ దేవాలయాన్ని అని ఆయన స్పష్టం చేశారు. అయోధ్యలోని రామజన్మభూమిలో అసలు మసీదు లేనే లేదు అని రామమందిరం-బాబ్రి మసీదు వివాదంపై ఆయన విలేకరులతో అన్నారు. కరసేవకులు ధ్వంసం చేసింది ఓ దేవాలయాన్నే గానీ మసీదును కాదని ఆయన చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయగానే వివాదాస్పద రామజన్మభూమి ప్రాంతంలో కొత్తగా భారీ రామమందిరాన్ని నిర్మిస్తామని ఆయన చెప్పారు. ఈ వివాదంపై సుప్రీంకోర్టులో ప్రస్తుతం వాదోపవాదనలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు అవినీతిపై కూడా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశానికి నిజమైన సవాలు అవినీతేనని ఆయన మండిపడ్డారు. గ్రామ పంచాయతీ సభ్యుల స్థాయి మొదలుకుని రాజకీయ నేతలు ఎన్నికల కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తుండటాన్ని ఆయన తప్పుబట్టారు. చివరికి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నా కూడా పోలీసులకు లంచం ఇవ్వాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చైనా అధ్యక్షుడిగా తిరిగి జిన్‌పింగ్



బీజింగ్: చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ రెండోసారి తిరిగి ఎన్నికయ్యారు. ఆ దేశ రాజ్యాంగంలో అధ్యక్షుడు రెండు పర్యాయాలు మాత్రమే పదవిలో ఉండే నిబంధనను ఎత్తేస్తూ ఇటీవల చైనా పార్లమెంటు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో రెండో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నికైన జిన్ పింగ్ అయిదేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత కూడా అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవకాశం వచ్చింది. చైనా పూర్తి సైన్యానికి హైకమాండ్‌గా వ్యవహరించే అత్యంత శక్తివంతమైన సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధినేతగా కూడా జిన్‌పింగ్ ఎంపికయ్యారు. వాంగ్ చైనా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కొత్త ప్రభుత్వంలో ప్రధాని లీ కెకియాంగ్ మినహా ఉన్నత స్థాయి అధికారులను, మంత్రిమండలిని, అక్కడి సెంట్రల్ బ్యాంకు గవర్నర్‌ను మార్చేయనున్నారు. చైనాలోని అధికార కమ్యూనిస్ట్ నేషనల్ పార్టీ అధ్యక్షుడి, ఉపాధ్యక్షుడి పదవీకాల పరిమితిని ఎత్తేస్తూ ప్రతిపాదించిన చట్ట సవరణను మార్చి 11న నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌కు చెందిన 2900మంది డిప్యూటీలంతా కలిసి ఆమోదించారు. రెండు పర్యాయాల కాల పరిమితి ప్రకారం జిన్‌పింగ్ 2023నాటికి కమ్యూనిస్ట్ నేషనల్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సి ఉండేది. కానీ ఇప్పుడా అవసరం లేకుండా చేశారు. ఆయన 2013లో అధ్యక్షుడు అయ్యారు. ఇప్పుడు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వాంగ్ అంటే చైనాలో అధికారులు భయపడిపోతున్నారు. జిన్‌పింగ్ ప్రవేశపెట్టిన అవినీతి వ్యతిరేక కార్యక్రమం వాంగ్ ఆధ్వర్యంలో జరుగుతోంది. వాంగ్ ఇప్పటికే వంద మంది మంత్రులు సహా 1.5మిలియన్ల మంది అధికారులకు శిక్షలు వేశారు.

కాంగ్రెస్ ఎంపీ సతీమణి 'లైంగిక' వేధింపుల వ్యాఖ్యలు!



న్యూఢిల్లీ: కేరళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం మణి కోడలు నిషా జోస్ చేసిన'లైంగిక' వేధింపుల వ్యాఖ్యలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. 'ఈ జీవితపు మరో కోణం రాజకీయ నేత భార్యగా నా జీవితానుభవాలు' అనే శీర్షికతో రాసిన పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించింది. అందులో ఓ రైలు ప్రయాణంలో తనకు ఎదురైన లైంగిక వేధింపుల ఘటన గురించి ఆమె ప్రస్తావించడం ఇప్పుడు కేరళ రాజకీయాల్లో అలజడులకు కారణమయింది. పార్లమెంటు సభ్యుడు జోస్ మణి సతీమణి అయిన నిషా జోస్ సూటిగా పేరు చెప్పకుండా కేరళకు చెందిన మరో రాజకీయ నాయకుడు 2012లో తనతో పాటు రైలులో ప్రయాణిస్తున్నప్పుడు 'లక్ష్మణ రేఖ'ను దాటాడని ఆమె ఆరోపించింది. ఆ వ్యక్తి తన కాలుని పదేపదే తాకాడని ఆమె పేర్కొంది. ఇదే విషయాన్ని రైలులోని టీసీకి ఫిర్యాదు చేశానని, అయితే ఆయన తనకు సాయం చేయడానికి నిరాకరించారని ఆమె వాపోయింది. ఇద్దరూ రాజకీయంగా మిత్రులైనందు వల్ల ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని టీసీ తనకు ఉచిత సలహా ఇచ్చినట్లు నిషా చెప్పుకొచ్చారు. అయితే పుస్తకంలో ఆమె పొందుపరిచిన ఈ చేదు అనుభవాలను కేరళ ఎంఎల్ఏ పీసీ జార్జ్ కుమారుడు షోనీ జార్జ్ కొట్టిపారేశారు. అంతేకాక నిషా తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి పేరును బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు నిందితుడి పేరును నిషా బయటపెట్టకపోవడంతో ప్రజలు తన వైపు వేలు చూవుతున్నందు వల్ల ఇదే విషయమై తాను పోలీసులకు ఫిర్యాదు చేశానని జార్జ్ తెలిపారు. ఆయన ఇలా డిమాండ్ చేయడానికి కారణం, ఆ రైలు ప్రయాణం ఘటన చోటుచేసుకున్న సమయంలో నిషా, జార్జ్ ఇద్దరూ కేరళ కాంగ్రెస్ విభాగంలో పనిచేస్తున్నారు. మరోవైపు జార్జ్ కుటుంబసభ్యులు నిషాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆమె తన పుస్తకానికి ప్రచారం కల్పించుకోవడానికే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని వారు మండిపడుతున్నారు.

ఉన్న ఆయుధాలతోనే యుద్ధానికి రెడీ: ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్



న్యూఢిల్లీ: భారత రక్షణ రంగం వద్ద చాలినన్ని నిధులు లేవని, అత్యధిక శాతం ఆయుధాలు పాతబడినవేనని వచ్చిన వార్తలపై ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ స్పందించారు. తమ వద్ద ఏవైతే ఆయుధాలు ఉన్నాయో వాటితోనే యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆర్మీకి నూతన ఆయుధాలు సమకూర్చుకోవడం అన్న విషయం నిరంతరమూ జరిగేదేనని వెల్లడించారు. కాగా, ఇటీవల పార్లమెంటరీ సబ్ కమిటీ ముందుకు ఓ నివేదిక రాగా, రక్షణ రంగానికి నిధులు సరిపోవడం లేదన్న విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అధునాతన ఆయుధాల కొనుగోలులో భారత్ వెనుకబడి ఉందని, నవీన ఆయుధాల కొరత అధికమని కూడా ఈ నివేదిక వెల్లడించింది. యుద్ధం జరిగితే పట్టుమని నెలరోజుల పాటు పోరాడేందుకు అవసరమైన మందుగుండు లేదని కూడా పేర్కొంది. ఈ నివేదికపై స్పందించిన రావత్, రాత్రికి రాత సమస్య పరిష్కారం అవుతుందని తాను భావించడం లేదని అన్నారు. ఎన్నో ఏళ్లుగా నిధుల కొరత ఉందని, అయితే, భారత సైన్యం తమ వద్ద ఉన్న ఆయుధాలతోనే పోరాడే శిక్షణ తీసుకుందని తెలిపారు. రక్షణ రంగానికి కేటాయిస్తున్న నిధులన్నీ సైన్యం నిర్వహణకు మాత్రమే సరిపోతున్నాయని వచ్చిన వార్తలను కూడా రావత్ ఖండించారు. రక్షణ రంగానికి ఇస్తున్న నిధుల్లో 35 శాతం మొత్తాన్ని సరిహద్దుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. పొరుగు దేశాల నుంచి వచ్చే ముప్పును నివారించడంలో భారత సైన్యం సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

మోడీ ఇక ఆందోళన చెందాల్సిందే: ట్విట్టర్ల అభిప్రాయం

న్యూఢిల్లీ: రాజకీయంగా ఏం జరగబోతోంది, ఎన్నికల్లో ఏ పార్టీకి విజయావకాశాలు ఉంటాయనే విషయంలో ముందుగానే ఊహించి కచ్చితంగా చెప్పడంలో లోక్ జనశక్తి (ఎల్జేపీ) అధినేత, కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ అందెవేసిన చేయిగా నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సమ్మిళిత సమాజాన్ని నిర్మించడం ఎలాగన్నది కాంగ్రెస్ నుంచి బీజేపీ నేర్చుకోవాలని పాశ్వాన్ ప్రకటించడంతో ట్విట్టర్లో ఎంతో మంది దీనిపై స్పందించారు. అత్యంత కచ్చితమైన వాతావరణ అంచనా వేయగల వ్యక్తిగా ఆయన్ను అభివర్ణిస్తూ ట్వీట్లు పెట్టేస్తున్నారు. వీరు ఈ విధంగా అనడం వెనుక వాస్తవాలు లేకపోలేదు. గతంలోనూ పాశ్వాన్ ఎవరు విజేత కాగలరన్న విషయంలో ముందస్తు అంచనాలు వేసుకుని కేంద్రంలో అధికారాన్ని పంచుకున్న సందర్భాలున్నాయి. అటువంటి నేత కేంద్రంలో భాగస్వామ్య పక్షంగా ఉంటూనే ఇలా వ్యాఖ్యానించడం వెనుక తగినంత అర్థం ఉంటుందంటున్నారు. పాశ్వాన్ భారత దేశంలో అత్యంత కచ్చితత్వంతో కూడిన నిపుణుడు. అంచనాలు వేయడంలో మంచి ట్రాక్ రికార్డు ఉంది, పాశ్వాన్ అత్యంత అధునాతన వాతావరణ అంచనాలు వేసే భారత దేశ శాటిలైట్, మోదీ నిజంగా ఆందోళన చెందాల్సిందే. ఎందుకంటే రామ్ విలాస్ పాశ్వాన్ కంటే ఏ పోల్ ఏజెన్సీ కూడా ఎన్నికల ఫలితాలను అంత కచ్చితంగా అంచనా వేయలేదు అంటూ ట్విట్టర్లో పలువురు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

టీడీపీ, వైసీపీ వేర్వేరుగా అవిశ్వాసం నోటీసులు

- సభ ఆర్డర్‌లో లేదంటూ వాయిదా వేసిన స్పీకర్
- నేడు మరోమారు నోటీసులు ఇచ్చిన రెండు పార్టీలూ
- టీడీపీ అవిశ్వాసానికి మద్దతుపై నిర్ణయం తీసుకుంటాం: బీజేడీ
- టీడీపీ అవిశ్వాస తీర్మానానికి జై కొట్టిన స్టాలిన్
- రాజకీయ నాటకాల్లో చంద్రబాబును మించినవారు లేరు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటూ అధికార ఎన్డీయేపై తెలుగుదేశంతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు వేర్వేరుగా అవిశ్వాసం నోటీసులు ఇచ్చాయి. కేంద్రానికి వ్యతిరేకంగా శుక్రవారం నాడు ఇచ్చిన అవిశ్వాసం నోటీసులు, చర్చకు రాకుండానే మురిగిపోయిన నేపథ్యంలో నేడు మరోమారు ప్రయత్నించాలని ఇరు పార్టీలూ నిర్ణయించాయి. అన్నాడీఎంకేతో పాటు తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలు వెల్ లో నిలబడి నినాదాలు చేస్తుండటంతో, చర్చకు అవసరమైన 50 మంది ఎంపీల లెక్క తేలలేదని చెబుతూ స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను సోమవారానికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఇక నేడు ఇప్పటికే రెండు పార్టీలూ నోటీసులు ఇవ్వగా, వీటిని మధ్యాహ్నం సభముందుంచే అవకాశాలున్నాయని తెలుస్తోంది. నేడు కూడా సభ్యులు నినాదాలు చేయడం ఆపకుంటే శుక్రవారం నాటి పరిస్థితులే పునరావృతం అవుతాయని అంచనా. ఇక సొంతంగా మెజారిటీ ఉన్న నరేంద్ర మోదీ సర్కారుకు అవిశ్వాసంతో పెద్దగా ప్రమాదం లేకున్నా, మొన్నటివరకు మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అవిశ్వాసాన్ని ప్రతిపాదించడం కాస్తంత ఇబ్బందికర పరిణామం. ఇక అవిశ్వాసంపై చర్చ జరిగితే మోదీ వైఫల్యాలను విపక్షాలు ఎత్తిచూపుతాయి. ఒకవేళ, సభలో ఆమోదించుకోవాల్సిన బిల్లులు ఏమీ లేవని కేంద్రం భావించిన పక్షంలో సభను నిరవధికంగా వాయిదా వేసే అవకాశాలూ కనిపిస్తున్నాయి. కేంద్రంలోని మోదీ సర్కారుపై టీడీపీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలకాలా, లేదా అన్న విషయమై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని ఒడిశాలోని అధికార పార్టీ బిజూ జనతాదళ్(బీజేడీ) స్పష్టం చేసింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ పీకే దేవ్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ తమ రాష్ట్రంలో పర్యటిస్తున్నారని, రాష్ట్రపతి పర్యటన ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఈ విషయమై ఓ నిర్ణయం తీసుకుంటారని దేవ్ వెల్లడించారు. బిజూ జనతాదళ్ కు లోక్ సభలో 20 మంది ఎంపీల బలగం ఉంది. రాజ్యసభలోనూ ఈ పార్టీకి ఎనిమిది మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం లోక్ సభలో 539 మంది సభ్యులు ఉండగా, బీజేపీకి మెజారిటీ మార్కు 270 కంటే కాస్తంత ఎక్కువే 274 మంది సభ్యులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా వంచన చేసిన మోదీ సర్కారుకు వ్యతిరేకంగా పోరాడుతున్న టీడీపీకి నైతిక బలం పెరుగుతోంది. ఒక్కో పార్టీ టీడీపీకి మద్దతు పలుకుతున్నాయి. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మద్దతు ప్రకటించగా, తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలు కూడా మద్దతు ఇస్తామని పేర్కొన్నాయి. తమిళనాడులోని విపక్ష డీఎంకే కూడా మద్దతు పలికింది. ఆ పార్టీ ముఖ్య నేత ఎంకే స్టాలిన్ ఇందుకు సంబంధించి టీడీపీకి పూర్తి మద్దతుగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్న ఉద్దేశంతోనే టీడీపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతోందని స్టాలిన్ పేర్కొన్నారు. టీడీపీ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని అన్నాడీఎంకే సర్కారును కోరుతున్నట్టు చెప్పారు. ఈ మేరకు ఆయన ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాజకీయ నాటకాలు ఆడుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ అన్నారు. ఏపీ ప్రజల కోసం చేయాల్సినవన్నీ చేస్తామని చెప్పారు. నిన్నటి వరకు టీడీపీతో కలసి ఉన్న పవన్ కల్యాణ్, ఎందుకు దూరమయ్యారో ఓ సారి ఆలోచించుకోవాలని చెప్పారు. సొంత మామనే మోసం చేసిన ఘనత చంద్రబాబుదని... రాజకీయ గిమ్మిక్కుల్లో ఆయన ఆరితేరారని తెలిపారు. రాజకీయ నాటకాల్లో చంద్రబాబును మించినవారు మరెవరూ లేరని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన డిమాండ్లను తాము పట్టించుకున్నామని... కానీ, రాజకీయ ప్రయోజనాల కోసం టీడీపీ ఆటలు ఆడుతోందని విమర్శించారు. భారత రాజకీయాల్లో ఫ్రంట్ లు ఏర్పడటం సాధారణ విషయమేనని... రానున్న రోజుల్లో ఏ ఫ్రంట్ వస్తుందో చూద్దామని అన్నారు.

లాలూ ప్రసాద్ యాదవ్‌కు మరో షాక్

లాలూను దోషిగా తేల్చిన కోర్టు



లక్నో: దాణా కుంభకోణంలో ఇప్పటికే జైలు శిక్షను అనుభవిస్తున్న ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కు మరో షాక్ తగిలింది. ఈ స్కాంకు సంబంధించిన నాలుగో కేసులో కూడా లాలూను దోషిగా నిర్ధారిస్తూ రాంచీలోని సీబీఐ కోర్టు తీర్పును వెలువరించింది. ఇదే కేసులో మరో 30 మంది ప్రమేయం కూడా ఉన్నట్టు తేల్చింది. 1995 డిసెంబర్ నుంచి 1996 జనవరి మధ్య దుంబా ట్రెజరీ నుంచి రూ. 3.13 కోట్లను అక్రమంగా విత్ డ్రా చేసినట్టు రుజువైందని కోర్టు తెలిపింది. మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాకు ఊరట లభించింది. ఆయనతో పాటు మరో 14 మందిని నిర్దోషులుగా విడిచిపెట్టింది. మరోవైపు, రాంచీలోని బిర్సా ముండా జైల్లో ఉన్న లాలూప్రసాద్ శనివారంనాడు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను రాంచీలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించి, వైద్యం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఈరోజు కోర్టుకు హాజరుకాలేకపోయారు.

కేజ్రీవాల్‌కు ఒమర్ అబ్దుల్లా సూటి ప్రశ్న



న్యూఢిల్లీ: ఇప్పుడు క్షమాపణలు చెబుతున్నారు సరే...తరువాత మీ పరిస్థితి ఏంటి? అని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సూటిగా ప్రశ్నించారు. గతంలో తాను చేసిన అవినీతి ఆరోపణలపై కేజ్రీవాల్ వరుసగా క్షమాపణలు చెబుతుండడంపై ట్విట్టర్ ద్వారా స్పందించిన ఆయన... క్షమాపణ చెప్పడం వల్ల న్యాయపరమైన చిక్కులు తీరుతాయి. కానీ, రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఇకపై ఎప్పుడైనా ఆయన ఎవరిపైనైనా విమర్శలు చేసినప్పుడు ప్రజలు వాటిని పట్టించుకుంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే కపిల్ సిబాల్, నితిన్ గడ్కరీలకు క్షమాపణలు చెప్పిన ఆయన, అరుణ్ జైట్లీకి కూడా క్షమాపణలు చెప్పేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది.

పొగాకు, సుపారీ తినడం వల్ల నా పళ్లు తీసేశారు: శరద్ పవార్



న్యూఢిల్లీ: 40 ఏళ్ల క్రితం తనను ఎవరైనా హెచ్చరించి ఉంటే బాగుండేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. నోటి కేన్సర్ ను రూపుమాపేందుకు ఏర్పాటైన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పొగాకు, సుపారీకి అలవాటు పడి చాలా తప్పు చేశానని అన్నారు. కేన్సర్ నుంచి బయటపడేందుకు శస్త్ర చికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఆపరేషన్ తనను చాలా బాధించిందని ఆయన చెప్పారు. సర్జరీ సమయంలో తన పళ్లు తీసేశారని అన్నారు. దానివల్లే తాను ఇప్పటికీ నోరు తెరవలేకపోతున్నానని ఆయన చెప్పారు. మాట్లాడేందుకు, ఆహారం తీసుకునేందుకు చాలా ఇబ్బందిగా ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇప్పటికీ యువత దురలవాట్లకు లోనవుతోందని, అలాంటి వారిలో అవగాహన తెచ్చేందుకు సహాయపడతానని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి మేనల్లుడినంటూ విజిటింగ్ కార్డులతో వ్యక్తి హల్ చల్!

న్యూఢిల్లీ: సాధారణంగా ఒక వ్యక్తి హోదాను సూచించేందుకు విజిటింగ్ కార్డులను వినియోగిస్తారు. కానీ ఉత్తరప్రదేశ్ కు చెందిన ఒక వ్యక్తి మాత్రం బంధాన్ని తెలిపేందుకు విజిటింగ్ కార్డును ప్రింట్ చేయించుకుని పంచడం విశేషం. నేను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మేనల్లుడిని అంటూ విజిటింగ్ కార్డులు కొట్టి మరీ ఒక వ్యక్తి ప్రచారం చేసుకుంటున్న ఘటన ఉత్తరప్రదేశ్ లో చోటుచేసుకుంది. దాని వివరాల్లోకి వెళ్తే... యూపీలోని కాన్పూర్ కి చెందిన పంకజ్ కోవింద్ అనే వ్యక్తి తన విజిటింగ్ కార్డులో తాను రామ్ నాథ్ కోవింద్ మేనల్లుడినని పేర్కొన్నాడు. ఈ విజిటింగ్ కార్డును ఒక జర్నలిస్టు తన సోషల్ మీడియాలో పోస్టు చేయగా, అది రాష్ట్రపతి భవన్ కు చేరింది. దీంతో దీనిపై రాష్ట్రపతి ప్రెస్ సెక్రటరీ అశోక్ మాలిక్ స్పందిస్తూ, ఆయన రాష్ట్రపతి మేనల్లుడు కాదని స్పష్టం చేశారు. అసలు ఆయన ఎవరో కూడా రాష్ట్రపతికి తెలియదని ప్రకటించారు. రాష్ట్రపతి భవన్ అధికారులు అతనిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. దీనిపై నువ్వు నిజంగా రాష్ట్రపతి మేనల్లుడివేనా? అంటూ ఫోన్ చేసిన వారందరికీ తాను రాష్ట్రపతి బంధువునని ఇందులో అబద్ధం చెప్పాల్సిన అవసరం ఏముందని పంకజ్ పేర్కొంటున్నాడు.

రష్యా అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ ఘనవిజయం ఖాయం

ఎగ్జిట్ పోల్స్ వెల్లడి... అధ్యక్ష బాధ్యతలు లాంఛనమే



న్యూఢిల్లీ: రష్యాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో వ్లాదిమిర్ పుతిన్ ఘన విజయం సాధించినట్టు తెలుస్తోంది. గడచిన 20 సంవత్సరాలుగా అధ్యక్ష పీఠంపై ఉన్న ఆయన్నే ప్రజలు ఎన్నుకున్నారని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఆయన వరుసగా నాలుగోసారి అధ్యక్ష పీఠాన్ని అధిరోహించనున్నారని, అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడం నామమాత్రమేనని ఎగ్జిట్ పోల్స్ జరిపిన పలు సంస్థలు వెల్లడించాయి. ఆయనకు 73.9 శాతం వరకూ ఓట్లు పోల్ అయ్యాయని, దేశవ్యాప్తంగా 10.70 కోట్ల మంది ఓటర్లుండగా, మెజారిటీ ప్రజలు మళ్లీ ఆయన్నే కోరుకున్నారని తెలిపాయి. కాగా, ఈ పుతిన్ తో పాటు ఏడుగురు పోటీ పడగా, న్యాయ పరమైన కారణాలతో ప్రధాన ప్రత్యర్థి అలెక్సీ నావెల్నీ ముందే తప్పుకున్న సంగతి తెలిసిందే.

మాధురీ దీక్షిత్‌కి జాన్వీ కపూర్ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ: 'ధఢక్' చిత్రం ద్వారా తెరంగేట్రం చేస్తున్న అతిలోకసుందరి శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీ కపూర్ బాలీవుడ్ అందం మాధురీ దీక్షిత్‌కి కృతజ్ఞతలు చెప్పుకుంది. ఇందుకు ముఖ్యమైన కారణముంది. శ్రీదేవి బతికి ఉండుంటే ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ తలపెట్టిన 'షిద్దత్' సినిమాలో ఆమె నటించి ఉండేది. కానీ ఆమె హఠాత్తుగా మరణించడంతో ఆ పాత్ర ఇప్పుడు మాధురీ దీక్షిత్‌ని వరించింది. అభిషేక్ వర్మన్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో నటించేందుకు తొలుత తన అమ్మకే ఆఫర్ వచ్చిందని జాన్వీ తెలిపింది. ఈ చిత్రం తన తల్లి హృదయానికి చాలా దగ్గరగా ఉందని ఆమె తెలిపింది. ఇందులో మాధురీజీ భాగమవుతున్నందుకు తన తండ్రి బోనీ కపూర్, చెల్లెలు ఖుషీతో పాటు తాను కూడా ఆమెకు కృతజ్ఞతలు చెబుతున్నానంది. ఈ వివరాలతో పాటు ఓ డాన్స్ రియాల్టీ షో సందర్భంగా మాధురీ, శ్రీదేవి ఇద్దరూ కలిసి ఉన్న ఫొటోను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ చిత్రాన్ని ఫాక్స్ స్టార్ స్టూడియోస్, సాజిద్ నడియడ్‌వాలాతో కలిసి కరణ్ జోహార్ నిర్మించనున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో ఇది సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ సినిమాలో సంజయ్ దత్, ఆలియా భట్, వరుణ్ ధావన్, ఆదిత్యా రాయ్ కపూర్ తదితరులు నటించనున్నారు.



నాగినీ స్టెప్పువేసి ఆకట్టుకున్న గవాస్కర్

న్యూఢిల్లీ: గవాస్కర్ గారూ! మీకు డీసెన్సీ ఏది? అని బంగ్లాదేశ్ అభిమానులు టీమిండియా దిగ్గజ మాజీ ఆటగాడిని ప్రశ్నిస్తున్నారు. నిదాహస్ ముక్కోణపు టీ20 సిరీస్ ఫైనల్ లో దినేష్ కార్తీక్ మెరుపులతో బంగ్లాదేశ్ పై టీమిండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. రెండు లీగ్ లలో విజయంతో బంగ్లాపై టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఈ దశలో కెప్టెన్ షకిబల్ హసన్ రాకతో ఆత్మవిశ్వాసం పెంచుకున్న బంగ్లాదేశ్ చివరి బంతి వరకు పోరాట పటిమను చూపింది. మోస్తరు స్కోరుతో టీమిండియాను ఓడించినంతపని చేసింది. ఈ దశలో చివరి బంతికి సిక్స్ కొట్టిన దినేష్ కార్తీక్ జట్టును విజయతీరాలకు చేర్చడంతో కామెంట్రీ బాక్స్ లో ఉన్న గవాస్కర్ నాగినీ స్టెప్పులేశాడు. దీనిని బంగ్లా అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఆయనపై విమర్శలు చేస్తున్నారు.



భారత్ గెలవడంతో..

లంకేయుల సంబరాలు

- శ్రీలంక-బంగ్లాదేశ్ మ్యాచ్‌లో ఘర్షణ పడిన ఆటగాళ్లు
- ఫైనల్‌లో భారత్‌కు మద్దతు ప్రకటించిన లంక అభిమానులు

న్యూఢిల్లీ: శ్రీలంకలో జరిగిన ముక్కోణపు టోర్నీ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ విజయం సాధించి టైటిల్ అందుకుంది. ఈ గెలుపుతో భారత్ అభిమానులు సంబరాల్లో మునిగిపోగా, భారత్ కంటే శ్రీలంక అభిమానులే ఎక్కువగా సంబరాలు చేసుకున్నారు. భారత్ గెలుపును తమ గెలుపుగా భావించి వేడుక చేసుకున్నారు. ఈ సంబరాల వెనక బలమైన కారణం కూడా ఉంది. శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య జరిగిన చివరి లీగ్ మ్యాచ్ వివాదాస్పదమైంది. ఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. చివరి ఓవర్లో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య తీవ్రస్థాయిలో వివాదం జరిగింది. బంగ్లాదేశ్ ఆటగాళ్లు మితిమీరి ప్రవర్తించారు. మైదానంలో ఒకరిపై ఒకరు దూసుకెళ్లారు. చివరికి అంపైర్ల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. వివాదానికి కారణమైన బంగ్లాదేశ్ ఆటగాళ్లపై ఐసీసీ జరిమానా విధించింది. మరోవైపు, ఫైనల్‌కు చేరామన్న పట్టలేని ఆనందంతో బంగ్లాదేశ్ ఆటగాళ్లు స్టేడియంలోని డ్రెస్సింగ్ రూమ్ సమీపంలో ఉన్న ప్రెస్ రూమ్ అద్దాలు పగలగొట్టి పైశాచిక ఆనందం పొందారు. ఈ ఘటనపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు క్షమాపణలు వేడుకుంది. బంగ్లాదేశ్ ఆటగాళ్లు మితిమీరి ప్రవర్తించడాన్ని జీర్ణించుకోలేకపోయిన శ్రీలంక అభిమానులు ఫైనల్ పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించారు. భారత్ గెలిచిన వెంటనే లంక అభిమానులు దాదాపు పండుగ చేసుకున్నంత పనిచేశారు. ఓ శ్రీలంక అభిమాని.. భారత అభిమాని సుధీర్ కుమార్ చౌదరిని ఎత్తుకుని మైదానంలో పరుగులు తీశాడు.

టీ-20 క్రికెట్‌లో

రోహిత్ శర్మ రికార్డు



న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ టీ-20 క్రికెట్‌లో భారత్ తరవున 7వేలకు పైగా పరుగులు చేసిన మూడో బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు సురేశ్ రైనా, విరాట్ కోహ్లి మాత్రమే ఈ పొట్టి ఫార్మాట్‌లో ఏడువేల పరుగుల మైలురాయిని దాటారు. శ్రీలంకలో నిన్నటితో ముగిసిన నిదాహస్ టీ-20 ముక్కోణపు టోర్నీ సందర్భంగా రోహిత్ ఈ ఘనత సాధించాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఓపెనర్‌గా దిగిన రోహిత్ 42 బంతుల్లో 56 పరుగులు చేశాడు. తద్వారా అతను టీ-20 క్రికెట్‌లో ఏడు వేల పరుగులు చేసిన ఆటగాళ్ల క్లబ్‌లో చేరిపోయాడు. రోహిత్ శర్మ ఇప్పటివరకు 270 టీ-20 మ్యాచ్‌లు ఆడి 7030 పరుగులు చేశాడు.

ధోనీ నీడలో ఎదగలేకపోయిన దినేష్ కార్తీక్!

- బెంచ్‌కే పరిమితమవుతూ వచ్చిన దినేష్
- 14 ఏళ్ల క్రితమే జట్టులోకి వచ్చినా ఆడింది తక్కువే
- నిన్నటి మ్యాచ్‌లో సూపర్బ్ ఇన్నింగ్స్
- దినేష్ కార్తీక్‌కి క్షమాపణలు చెప్పిన అమితాబ్ బచ్చన్
- చివరి రెండు ఓవర్లలో ఆటను పూర్తిగా మార్చేసిన దినేష్ కార్తీక్
- ట్విట్టర్ మాధ్యమంగా హర్షం వ్యక్తం చేసిన ప్రముఖులు
- దినేశ్ విన్నింగ్ సిక్సర్‌ని ప్రత్యక్షంగా చూడలేకపోవడానికి టీమిండియా సారథి



న్యూఢిల్లీ: దినేష్ కార్తీక్... సౌమ్యా సర్కార్ వేసిన ఆఖరి బంతిని బౌండరీ దాటించి, ఇండియా చేతికి మరో ట్రోఫీని అందించిన క్రికెటర్. అంతేకాదు, 12 బంతుల్లో 34 పరుగులు చేయాల్సిన సంక్లిష్ట స్థితిలో 8 బంతుల్లోనే 29 పరుగులు సాధించిన వీరుడు. ఇప్పుడు కార్తీక్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. సచిన్, గంగూలీ వంటి వారెందరో కార్తీక్ ఆటతీరును ప్రశంసలతో ముంచెత్తారు. కోహ్లి, ధోనీ, భుమ్రా, భువనేశ్వర్ వంటి వారు లేకుండా కూడా భారత్ ఓ ట్రోఫీని గెలిచిందంటే, అది బెంచ్ పై ఉన్న కుర్రాళ్ల సత్తా చాటుతున్నట్టే. ఇక దినేష్ కార్తీక్ 2004లో అంతర్జాతీయ క్రికెట్ లోకి రంగ ప్రవేశం చేయగా, ఈ 14 సంవత్సరాల్లో కేవలం 23 టెస్టులు మాత్రమే ఆడాడు. 79 వన్డేలు, 18 టీ-20లు ఆడాడు. అంటే ఏడాదిలో రెండు టెస్టులు, రెండు టీ-20లు ఆడే అవకాశం కూడా దినేష్ కు దక్కలేదు. ఏడాదిలో సగటున ఓ ఐదారు వన్డే మ్యాచ్ లలోనే దినేష్ ఆడాడు. స్పెషలిస్టు వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ హోదా ఉన్న దినేష్ కార్తీక్, దాదాపు ప్రతి టోర్నమెంట్ కూ ఎంపికవుతాడు. కానీ తుది 11 మందిలో మాత్రం ఉండడు. కేవలం బెంచ్ కి మాత్రమే పరిమితం అవుతాడు. మహేంద్ర సింగ్ ధోనీ వికెట్ కీపర్ గా పాతుకుపోయి ఉంటే, ఇక దినేష్ వంటి వారికి అవకాశం ఎందుకు లభిస్తుంది? ధోనీలాంటి మర్రిచెట్టు నీడలో దినేష్ కు అవకాశాలు రాలేదన్నది అంగీకరించాల్సిన వాస్తవమే. ఈ 14 సంవత్సరాల్లో ధోనీ గాయపడ్డప్పుడో లేదా విశ్రాంతి తీసుకున్నప్పుడో మాత్రమే దినేష్ కు మ్యాచ్ ఆడే అవకాశం లభించిందనడంలో సందేహం లేదు. జట్టులో స్థానం పొందుతూ అత్యధిక మ్యాచ్ లలో బెంచ్ కి మాత్రమే పరిమితమైన ఆటగాడు కూడా దినేష్ కార్తీకే. సీనియర్ల గైర్హాజరుతో లంకలో సిరీస్ ఆడే అవకాశాన్ని అందిపుచ్చుకున్న దినేష్, వికెట్ల వెనుక మాత్రమే కాకుండా, వికెట్ల ముందు కూడా తన సత్తా చాటి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అన్నట్టు... ఓ టీ-20 మ్యాచ్ లో ఆఖరి బంతికి సిక్స్ కొట్టి జట్టును గెలిపించిన తొలి భారత ఆటగాడు కూడా దినేషే. కాగా ఆదివారం రాత్రి బంగ్లాదేశ్ తో నిదహాస్ ట్రోఫీ ఫైనల్ ఆడుతున్న వేళ, దినేష్ కార్తీక్ కన్నా ముందు విజయ్ శంకర్ ను బ్యాటింగ్ కు పంపాలని తీసుకున్న నిర్ణయం వెనకున్న కారణాన్ని మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ వెల్లడించాడు. ఈ మ్యాచ్ లో విజయ్ శంకర్ ఎక్కువగా బాల్స్ తినడంతో చివర్లో తీవ్ర ఒత్తిడి పెరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో భారత్ ఓడిపోయుంటే, విజయ్ శంకర్ పైనా, విజయ్‌ని ముందు పంపిన రోహిత్ పైనా విమర్శలు వెల్లువెత్తి ఉండేవి. బాల్ కు రెండు పరుగులు చేయాల్సిన స్థితిలో వచ్చిన శంకర్, 19 బంతులాడి 17 పరుగులు మాత్రమే చేశాడు. ఆపై దినేష్ కార్తీక్ వచ్చి 8 బంతుల్లో 29 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఇచ్చి, టీమిండియాను విజయ తీరాలకు చేర్చాడు. ఇక విజయ్ శంకర్ ను ముందు పంపడంపై స్పందించిన రోహిత్ శర్మ, గతంలో ఎన్నో మ్యాచ్ ల్లో 7వ స్థానంలో రోహిత్ బ్యాటింగ్ చేశాడని, ముంబై ఇండియన్స్ టీమ్ లోనూ కార్తీక్ 7వ స్థానంలో ఆడేవాడని గుర్తు చేసిన రోహిత్, అతనికి అలవాటైన స్థానంలో పంపాలని అనుకున్నందునే శంకర్ ను ముందు పంపినట్టు చెప్పాడు. దినేష్ కార్తీక్ సత్తా తనకు తెలుసునని, చివరి రెండు ఓవర్లలో అధిక పరుగులు సాధించగలడన్న నమ్మకం కూడా తనకుందని వెల్లడించాడు. డెత్ ఓవర్లలో వేగంగా పరుగులు సాధించే సత్తా దినేష్ కుందని తాను గర్వంగా చెప్పగలనని అన్నాడు. కాగా నిదహాస్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ అభిమానుల మధ్య తీవ్ర ఉత్కంఠ రేపిన సంగతి తెలిసిందే. చివరి బంతివరకు విజయం దోబూచులాడగా, క్రికెట్ అభిమానులకు మాత్రం పసందైన క్రీడా విందు లభించింది. చివరి బంతికి దినేష్ కార్తీక్ కొట్టిన సిక్స్‌తో విజయం సాధించగానే టీమిండియా అభిమానుల సంబరాలు మిన్నంటాయి. రోహిత్ కెప్టెన్సీలో సిరీస్ విజయం సాధించడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీమిండియా అభిమాని అయిన దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ భారత విజయానికి ముగ్ధుడై ట్విట్టర్ లో రెండు ఓవర్లలో 24 పరుగులు సాధించాలి, నరాలు తెగే ఉత్కంఠ..ఐదు పరుగులు.. ఒక్క బంతి.. అద్భుతంగా ఆడావ్ దినేష్ కార్తీక్ ఇంక్రిడబుల్, శుభాకాంక్షలు అంటూ తొలి ట్వీట్ చేశారు. అందులో అంకెలు తప్పుగా ఉండడాన్ని గమనించి, మరో ట్వీట్ లో తొలి ట్వీట్ లో 24కి బదులుగా 34 అని చదవండి.. 'దినేశ్ కార్తీక్.. సారీ' అని పేర్కొన్నారు. దినేష్ కార్తీక్ ప్రదర్శన పట్ల అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన ఇన్నింగ్స్ ఆడాడని కితాబునిస్తున్నారు. కాగా భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య శ్రీలంకలోని ప్రేమదాస స్టేడియంలో నిన్న జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఆఖరి బంతికి టీమిండియా వికెట్ కీపర్/బ్యాట్స్‌మన్ దినేశ్ కార్తీక్ కొట్టిన విన్నింగ్ సిక్సర్‌ని తానెందుకు ప్రత్యక్షంగా చూడలేకపోయాడో టీమిండియా సారథి రోహిత్ శర్మ వివరించాడు. మా జట్టు గెలవడానికి చివరి ఓవర్లో ఆఖరి రెండు బంతులకు ఐదు పరుగులు చేయాలి. ఐదో బంతికి శంకర్ ఔటయ్యాడు. అప్పటికి మా జట్టు స్కోరు 162 పరుగులు. ఇక మిగిలింది ఒక్క బంతే. స్ట్రైకింగ్‌లో కార్తీక్ ఉన్నాడు. అతను ఎలాగైనా ఫోర్ కొడతాడు. మ్యాచ్ డ్రాగా ముగుస్తుంది. అలాంటప్పుడు సూపర్ ఓవర్ ద్వారానే ఫలితాన్ని నిర్ణయిస్తారు. ఇదంతా అంచనా వేసుకుని నేను డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి ప్యాడ్ కట్టుకుంటున్నాను. ఆ సమయంలోనే కార్తీక్ సిక్స్ కొట్టి జట్టుకు మరపురాని విజయాన్ని అందించాడు అని మ్యాచ్ అనంతరం రోహిత్ మీడియాతో అన్నాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో బంగ్లాపై గెలిచి నిదాహస్ టీ-20 కప్‌ను కైవసం చేసుకుంది.



మీకు చేతులెత్తి మొక్కుతున్నా.. నా బాధ వినండి

- మమతా బెనర్జీకి షమీ భార్య అభ్యర్థన
- తన బాధ వినాలంటూ సీఎంకు మొర
- మద్దతు అవసరం లేదన్న షమీ భార్య
- తన పోరాటంలో న్యాయం ఉందని వ్యాఖ్య
- యూటర్న్ తీసుకున్న హసీన్ జహాన్
- మ్యాచ్ ఫిక్సింగ్ అనలేదని వ్యాఖ్య




న్యూఢిల్లీ:టీమిండియా పేసర్ మహమ్మద్ షమీపై తీవ్ర ఆరోపణలు చేసిన హసీన్ జహాన్ తాజాగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని తన మొర ఆలకించాల్సిందిగా వేడుకున్నారు. తాను చెప్పే బాధను వినాలని, అందుకోసం తనకు కొంత సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. హసీన్ ఆరోపణలపై కేసు నమోదు చేసిన కోల్‌కతా పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించగా, తాజాగా బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం కూడా దర్యాప్తు చేపట్టింది. ఆదివారం హసీన్ జహాన్ విలేకరులతో మాట్లాడుతూ.. తాను చాలా చిత్రహింసలు అనుభవించానని, తన బాధను పంచుకునేందుకు తనకు సమయం ఇవ్వాలని సీఎంను కోరారు. సీఎం మమతా బెనర్జీ గారికి ఈరోజు నేను రెండు చేతులు జోడించి వేడుకుంటున్నా. మేడమ్, నా పోరాటంలో న్యాయం ఉంది. నా తప్పు లేకుండానే చిత్రహింసలు అనుభవించా. నేను మీ మద్దతు అడగడం లేదు. న్యాయం కోసం నేను చేస్తున్న పోరాటంపై దృష్టి సారించాలని మాత్రమే కోరుతున్నా. మిమ్మల్ని కలవడానికి సమయం ఇవ్వండి. నేను చెప్పేది వినండి. ఆ తర్వాత ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మీ ఇష్టం. నేను చేస్తున్న అభ్యర్థన ఇదొక్కటే అని హీసన్ పేర్కొన్నారు. టీమిండియా పేసర్ మహ్మద్ షమీ ఫిక్సింగ్ కు పాల్పడ్డాడని తాను వ్యాఖ్యానించలేదని ఆయన భార్య హసిన్ జహాన్ తెలిపింది. బీసీసీఐ అవినీతి నిరోధక శాఖ అధికారుల ముందు విచారణకు హాజరైన ఆమె.. తన భర్త ఫిక్సింగ్ కు పాల్పడ్డాడని తాను ఆరోపించానంటూ వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని అన్నారు. ఇంగ్లండ్ కు చెందిన మమ్మద్ బాయ్ అనే వ్యక్తి సాయంతో పాకిస్తాన్ కు చెందిన అలిషబా అనే మహిళ నుంచి తన భర్త డబ్బులు తీసుకున్నాడని మాత్రమే తాను చెప్పానని ఆమె అన్నారు. తనకు క్రికెట్ గురించి సరైన అవగాహన లేనప్పుడు మ్యాచ్ ఫిక్సింగ్ అని ఎలా అంటానని ఆమె తెలిపింది. హసీన్ జహాన్ ఫోన్ ఆడియో టేపుల్లో భర్తతో నగదు గురించి గొడవపడుతున్నట్టు బీసీసీఐ అవినీతి నిరోధక శాఖ గుర్తించింది. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి నివేదిక బీసీసీఐకి అధికారులు అందించనున్నారు. ఆ తరువాతే షమీ కెరీర్ పై సస్పెన్స్ వీడిపోతుందని తెలుస్తోంది.

మోడీకి కర్నాటక కలవరం



- బీజేపీ అప్రతిహత విజయానికి కన్నడ ఓటర్లు చెక్?
- ఎన్నికల సర్వేలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు
- రాజస్థాన్, మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికలపై ప్రభావం
- తెలుగు రాష్ట్రాల ప్రభావంతో బీజేపీ కుదేలు
- గతంలో అధికారం కోసం ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన బీజేపీ
- అధికార బిజెపికి ఉత్తరప్రదేశ్‌లో చేదు అనుభవం
- ఈశాన్య రాష్ట్రాల్లో మిత్రపక్షాల సాయంతోనే అధికారం



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ 2014 ఘన విజయం దక్కించుకున్న తరువాత అప్రతిహతంగా విజయ దుంధుబి మోగిస్తున్నారు. దాదావుగా కాంగ్రెస్‌కు నామరూపాలు లేకుండా చేసేప్రయత్నం చేస్తున్నారు. అయితే కర్ణాటక రూపంలో త్వరలో బీజేపీకి పెద్ద ఛాలెంజ్ ఎదురవబోతోంది. ఈ ఏడాదిలో కర్నాటకలో ఎన్నికలు జరగనున్నాయి. కర్నాటక ఎన్నికల సర్వేల ప్రకారం ప్రస్తుతం ఇక్కడి రాజకీయం కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. ఫలితంగా వచ్చే ఎన్నికలలో కర్నాటకలో కమలం పార్టీకి గడ్డుకాలం ఎదురవబోతోందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో కర్నాటకలో ఎన్నికలను ఆరు నెలల పాటు వాయిదా వేసే ప్రయత్నంలో బీజేపీ ఉన్నట్లు తెలుస్తుంది. వచ్చే నవంబర్‌లో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో శాసనసభ ఎన్నికలు జరగవలసి ఉంది. కాగా దక్షిణాదిన బీజేపీకి పట్టు లేదు. కర్నాటకలో గతంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. త్వరలో జరగబోయే కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అధికారం చేజిక్కించుకొని దక్షిణాదిన ప్రభంజనం ప్రారంభించాలని ఉవ్విళ్లూరుతోంది. తెలుగు రాష్ట్రాల పక్కనే ఉండటంతో కన్నడనాట తెలుగువారు ఎక్కువ. ఏపీకి హోదా, విభజన హామీలు అమలు కాలేదనే ప్రచారం నేపథ్యంలో వారంతా బీజేపీకి బదులు కాంగ్రెస్‌ను లేదా ఇతరులను ఎంచుకునే అవకాశాలు లేకపోలేదు. కర్నాటకలోని బళ్లారి, కోలార్, కలబుర్గీ, బీదర్ తదితర ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో తెలుగు ఓటర్లు ఉన్నారు.

తెలుగు రాష్టాల్లో జరిగే పరిణామాలు కర్నాటకలోని తెలుగు ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు. కాగా బీజేపీ జాతీయ నాయకులంతా ఇప్పుడు ఆపరేషన్ కర్నాటకపైనే ఫోకస్ పెట్టారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు కర్నాటకలో బీజేపీ గెలుపుపై వ్యూహ ప్రతివ్యూహాల్లో నిమగ్నమయ్యారు. దక్షిణాదిలో బీజేపీకి కొద్దో గొప్పో సానుకూల వాతావరణం వున్న రాష్ట్రం కర్నాటక. ఇక్కడ గతంలో బీజేపీ అధికారంలో వుంది. ప్రస్తుతం కాంగ్రెస్ ఇక్కడ అధికార పార్టీగా వుంది. ఇంకోసారి కర్నాటకలో అధికారం కాంగ్రెస్‌దేనన్న ధీమా ఆ పార్టీలో కనిపిస్తున్నా, ఇక్కడా కాంగ్రెస్‌కి షాక్ ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది. కర్నాటకలో గతంలో బీజేపీ అధికారంలో వున్నప్పుడు విచ్చలవిడిగా అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. అధికారం కోసం ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం సహా చాలా కుంభకోణాలు జరిగాయి, కాగా ఇప్పుడు నరేంద్రమోడీ మేనియా కొంతవరకూవుంది. అది బీజేపీకి కలిసొచ్చే అంశమని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌లో కర్నాటకకు అధిక ప్రాధాన్యతనివ్వడం కూడా, కర్నాటక ఎన్నికలను లక్ష్యంగా చేసుకున్నదేనని అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ విషయానికొస్తే, సినీ నటి రమ్య, కర్నాటకలో చాలా యాక్టివ్‌గా వున్నారు. గతంలో ఆమె కర్నాటక నుంచి ఎంపీగా తక్కువ కాలమే అయినా లోక్‌సభకు ఎంపికై అందర్నీ ఆశ్చర్యపరిచారు. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి సంబంధించి రాహుల్ దూతగా రమ్య కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా ప్రచార వేదికలపై రమ్య వేస్తోన్న ముద్ర చాలా ప్రత్యేకమైనది. వరుస వైఫల్యాల నేపథ్యంలో కాంగ్రెస్ కాస్తయినా తన ఉనికిని చాటుకోవాలంటే, కర్నాటకలో అధికారం నిలబెట్టుకోవడం తప్పనిసరి. ఇదిలా వుండగా తిరుగులేని విజయాలు సాధిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, అధికార బిజెపికి ఉత్తరప్రదేశ్ చేదు రుచి చూపించింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో అధికార బిజెపికి గట్టి షాక్ తగిలింది. బిజెపిని తోసిరాజని సమాజ్‌వాదీ పార్టీ ఘన విజయం సాధించింది. ఇది ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యానాథ్ కన్నా ప్రధాని మోడీకే ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. ప్రధాని మోడీకి ఇది మింగుడుపడని వ్యవహారమే. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సొంత నియోజకవర్గంలో ఘోర ఓటమి ఎదురుకావడం కమలనాథులకు మింగుడుపడటం లేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఐదు సార్లు గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ స్థానానికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఖాళీ అయిన గోరఖ్‌పూర్ లోక్‌సభ స్థానంలో సమాజ్‌వాది పార్టీ గెలిచింది. భారతీయ జనతాపార్టీ ఈ ఉప ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహించింది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలలో సున్నాగా మిగిలిపోయిన బిజెపి ఇప్పుడు కర్నాటక అసెంబ్లీ ఎన్నికలలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితం సాధించకపోతే ఆ తర్వాత జరిగే వివిధ రాష్ట్రాలు, లోక్‌సభ ఎన్నికలపై కూడా ప్రభావం పడవచ్చు. ఢిల్లీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. బిహార్లోనూ ఓటమి పాలైంది. తర్వాత నితీశ్‌కు ఏదో మంత్రం వేసి తన వైపునకు తిప్పుకుంది. అయితే అక్కడ నితీశ్ ఆర్జేడీ నుంచి బయటకు వచ్చాక జరిగిన ఉప ఎన్నికల్లోనూ ఆర్జేడీయే గెలిచి ఆధిపత్యం చూపించింది. దీంతో అక్కడ కూడా బీజేపీకి ఎదురు దెబ్బే ఎదురైంది. ఇక గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా బీజేపీ గెలిచింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో అధికారంలోకి వచ్చింది. మరోవైపు ఇప్పుడు జాతీయస్థాయిలో మహాకూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. 2019 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రతిపక్ష పార్టీలు బీజేపీని ఎదుర్కొనేందుకు ఒక కూటమిగా జట్టు కట్టాలని భావిస్తున్నాయి. మోడీని పీఎం పీఠం నుంచి గద్దె దింపడమే వీరి టార్గెట్. తాజా ఉప ఎన్నికల ఫలితాల వెంటనే ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. త్వరలో ఆయన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీతో భేటీ



కాబోతున్నారు. ఇక జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా మహాకూటమి ఏర్పాటు సాధ్యమంటున్నారు. ఇక కమ్యూనిస్టులు కూడా మోడీని గద్దె దింపేందుకు ఎవరితో అయినా కలిసేందుకు సిద్ధమవుతున్నారు. సీపీఐ నేత రాజా తాజాగా సోనియా గాంధీ ఇచ్చిన విందుకు కూడా హాజరయ్యారు. అయితే యూపీలో కీలకమైన ఎస్పీ మాత్రం పొత్తు ఏర్పాటుపై వేచి చూసే ధోరణిలో ఉంది. ఇక బిహార్‌లో లాలూ కూడా ఈ గ్రాండ్ అలయెన్స్‌లో జాయిన్ అయ్యే సూచనలు ఉన్నాయి. ఇక వీరికి తోడు దక్షిణాదిలో బీజేపీ నుంచి బయటకు వచ్చేందుకు రెడీ అవుతోన్న టీడీపీ అధినేత చంద్రబాబు, తమిళనాడులో అన్నాడీఎంకే, కర్నాటకలో దేవగౌడ లాంటి పార్టీలు కూడా కలిస్తే మోడీకి యాంటీగా ఏర్పడే మహాకూటమి బలోపేతం అవుతుందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·